అక్షర కలం తెలుగు దిన పత్రికలో
పదవి విరమణ, కోర్టు నోటీసులు,
జన్మదిన, వ్యాపార అభివృద్ధి కొరకు
మరియు అన్ని రకాల ప్రకటనలు
ప్రచురించబడును.
సంప్రదించండి
93962 18955
aksharakalam@gmail.com
అక్షర కలం
తెలుగు దినపత్రిక

epaper. aksharakalam. com

# అక్షర కలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

అక్షర కలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం'తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా, జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ :
93962 18955

సంపుటి : 17 సంచిక : 259 | 31-10-2025 శుక్రవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00

## మంత్రివర్గ విస్తరణను వెంటనే ఆపాలి

- జూబ్లీహిల్స్ ఓటర్లను ప్రభావితం చేసే చర్య
- అజారుద్దీన్‌కు పదవి కేవలం మైనార్టీలను దువ్వడమే
- ఎన్నికల అధికారికి బిజెపి నేతల ఫిర్యాదు



2 లో..

## అజారుద్దీన్‌పై ఎందుకీ అక్కసు

- బిజెపి తీరుపై మండిపడ్డ కాంగ్రెస్
- దేశానికి కీర్తి తెచ్చిన ఘనత అజ్జారుద్దన్న భట్టి
- బిజెపి విమర్శలను కొట్టి పారేసిన పిసిసి చీఫ్



2 లో..

## రైతులకు వేదన

# మిగిల్చిన తుఫాన్





- అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి
- నష్టాలను అంచనా వేసి వివరాలను తెలియచేయాలి
- విద్యుత్ అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలి
- వివరాలు ఎప్పటికప్పుడు మంత్రులకు చేరవేయాలి
- కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో సిఎం రేవంత్ రెడ్డి
- నేడు వరంగల్, హుస్నాబాద్‌లలో సిఎం పర్యటన

ఇది వరి కోతల కాలం.. కానీ అనుకోని ఉపద్రవం రైతులకు ఆవేదన మిగులు స్తోందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలనిచెప్పారు. అధికారుల అందరి సెలవులు రద్దు చేసి క్షేత్రస్థాయిలో పర్యటిచేలా చూడాలని కలెక్టర్లకు ఆదేశించారు. ఈదురు గాలులతో విద్యుత్ అంతరా యం కలగకుండా విద్యుత్ శాఖ అప్రమత్తంగా ఉండాలన్నారు.

వార్త 2లో



2 లో..

## జూబ్లీహిల్స్ కోసమే అజార్‌కు మంత్రి పదవి

ఎక్స్ వేదికగా కెటిఆర్ ఘాటు విమర్శలు

## నేడు తెలంగాణ

# కేబినేట్ విస్తరణ

### అజారుద్దీన్ కోసం ప్రత్యేకం

### రాజ్‌భవన్ దర్బార్ హాలులో ఏర్పాట్లు

తెలంగాణ మంత్రివర్గ విస్తరణకు ముహూర్తం ఖరారైంది. శుక్రవారం మధ్యాహ్నం 12:15 గంటలకు కొత్త మంత్రిగా అజారుద్దీన్ ప్రమాణస్వీకారం చేయనున్నారు. రాజ్‌భవన్‌లో కేబినెట్ మంత్రిగా కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ క్రికెటర్ అజారుద్దీన్ ఒక్కరే ప్రమాణ స్వీకారం చేస్తారు.



2 లో..

## నష్టపోయిన రైతులను

# ఆదుకుంటాం

### పంట నష్టపోయిన ప్రాంతాల్లో మంత్రి పొన్నం పర్యటన



**సిద్దిపేట, అక్షరకలం ప్రతినిధి**

సిద్దిపేట జిల్లా కోహెడలో వరద ప్రభావిత ప్రాంతాల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ గురువారం పర్యటించారు. పోఒడ్డిపల్లి గ్రామంలో భారీ వర్షం కారణంగా జరిగిన పంట నష్టాన్ని పరిశీలించారు. వరదలతో దెబ్బతిన్న వరి పంటలను పరిశీలించారు. పంట నష్టంతో ఆవేదన చెందుతున్న రైతులతో మాట్లాడారు. అనంతరం మంత్రి పొన్నం మీడియాతో మాట్లాడుతూ.. హుస్నాబాద్ నియోజకవర్గం మూడు జిల్లాల పరిధిలో ఉందని.. పూర్తిగా జలమయం అయిందని తెలిపారు. రైతాంగం పూర్తిగా నష్టపోయిందన్నారు. వేలాది ఎకరాల్లో ధాన్యం దెబ్బతిన్నదని.. కొట్టుకుపోయిందని అన్నారు. వర్షాలకు రోడ్లు మొత్తం దెబ్బతిన్నాయని చెప్పారు. ఇప్పుడే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారని.. హుస్నాబాద్‌లో పర్యటించాలని ముఖ్యమంత్రిని విజ్ఞప్తి చేశామన్నారు. రైతులను ఆదుకుంటామని ప్రభుత్వం హామీ ఇస్తుందని తెలిపారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ రాజకీయాలకు అతీతంగా రైతాంగాన్ని ఆదుకోవాలని.. ఇక్కడ పర్యటించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం సహకారం తీసుకొని బాధ్యతగా రైతులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. వరదలు వచ్చినప్పుడు అధికారులు ప్రజల మధ్యే ఉండి నష్టపోయిన పంటలను అంచనా వేయాలని, భారీ వరదలకు జరిగిన నష్టాన్ని మొత్తం రికార్డ్ చేయా లని అధికారులను ఆదేశించామని పొన్నం పేర్కొన్నారు.

## 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం

# కొనుగోలు లక్ష్యం

- కల్లాల్లో, ఐకెపి కేంద్రాల్లో ధాన్యాన్ని గోదాములకు తరలించాలి
- అవసరమైతే ఫంక్షన్ హాళ్లలో ధాన్యం నిల్వ చేయండి
- తడిసిన ధాన్యం కూడా కొనుగోలు చేయండి
- కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో సిఎం రేవంత్ ఆదేశాలు

2




## పిల్లల ప్రాణాలతో చెలగాటమొద్దు: సజ్జన్నార్

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**



ఒక చేతిలో గొడుగు, మరో చేతిలో హ్యాండిల్ పట్టుకొని ఓ ద్విచక్రవాహనదారుడు ప్రమాదకర రీతిలో పిల్లలను స్కూలుకు తీసుకెళ్లిన ఘటనపై హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ స్పందించారు. గుడిమల్కాపూర్‌లో ఓ వ్యక్తి చిన్నారులను బైక్‌పై ప్రమా దకరంగా తీసుకెళుతుండటంపై 'ప్రమాదమని తెలిసీ ప్రాణాలతో చెలగాటం ఆడడటంపై ఆయన 'ఎక్స్'లో షేర్ చేశారు. ఇలా బైక్‌పై వెళ్తుండగా ప్రమాదవశాత్తు పట్టు తప్పితే బాధ్యలెవరని ప్రశ్నించారు. వర్షంలోనూ పిల్లల చదువుపై ఉన్న శ్రద్ధ.. ట్రాఫిక్ రూల్స్ నేర్పి ంచడంలో ఎందుకు ఉండడం లేదన్నారు. ఇలా ప్రమాదకర ప్రయాణం చేస్తూ చిన్నారుల ప్రాణాలతో చలగాటమాడొద్దని సూచించారు.



2 లో..

## ఫీజు బకాయిలు అడిగితే విజిలెన్స్ దాడులా?

రేవంత్ సర్కార్ తీరుపై మండిపడ్డ బండి

## హన్మకొండలో వరదబాధితుల ఆందోళన

### మేయర్, కమిషనర్ల వాహనాలు అడ్డగింత

**హనుమకొండ, అక్షరకలం ప్రతినిధి**

హన్మకొండసమ్మయ్యనగర్ వద్ద ఉద్రిక్తత నెలకొంది. కమిషనర్ చాహత్ , మేయర్ సుధారాణి వాహనాలను వరద బాధితులు అడ్డుకున్నారు. రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. తులసి బార్ దగ్గర గేట్లు ఓపెన్ చేయాలని డిమాండ్ చేశారు. గోపాల్‌పూర్ చెరువు మత్తడి వద్ద గేట్లు మూసివేయడంతోనే గండిపడి వరద తీవ్రత పెరిగిందని సమ్మయ్య నగర్ వాసులు ఆందోళన చేపట్టారు. అధికారులు ముందస్తు చర్యలు చేపడితే ఈ పరిస్థితులు ఉండేవి కాదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాగా, హనుమకొండలో వరద ఉద్రిక్తత ఏర్పడింది. మొంథా తుఫాన్ కారణంగా పలు కాలనీలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. భారీ వర్షాలకు రోడ్లు జలమయం అయ్యాయి. జనజీవనం స్తంభించింది. లోతట్టు ప్రాంతాల్లోని ప్రజల ఇళ్ళలోకి వరద నీరు చేరడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

# మంత్రివర్గ విస్తరణను వెంటనే ఆపాలి

**జూబ్లీహిల్స్ ఓటర్లను ప్రభావితం చేసే చర్య**

**అజారుద్దీన్‌కు పదవి కేవలం మైనార్టీలను దువ్వడమే**

**ఎన్నికల అధికారికి బిజెపి నేతల ఫిర్యాదు**

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

జూబ్లీహిల్స్ ఓటర్లను ప్రభావితం చేసేలా చేస్తున్న మంత్రివర్గ విస్తరణను ఆపాలని బిజెపి ఎన్నికల సంఘాన్ని కోరింది. ఇది కేవలం ఓ వర్గం వారిని మచ్చిక చేసుకునే చర్య తప్ప మరోటి కాదని పేర్కొంది. ఓ వర్గం ఓట్ల కోసమే ఇప్పుడు మంత్రివర్గ విస్తరణ చేపట్టారని విమర్శించారు. అజారుద్దీన్ గతంలో జూబ్లీహిల్స్‌లో పోటీ చేశారని భాజపా నేతలు అభ్యంతరం వ్యక్తం చేశారు. మంత్రివర్గ విస్తరణను ఆపాలని సీఈవోను కోరారు. తెలంగాణ భాజపా నేతలు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సుదర్శన్‌రెడ్డిని కలిశారు. మంత్రివర్గ విస్తరణకు అనుమతి ఇవ్వొద్దని ఫిర్యాదు చేశారు. ప్రభుత్వం ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తోందని అందులో పేర్కొన్నారు. మంత్రివర్గంలోకి అజారుద్దీన్‌ను తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల నిర్ణయించారు. ఈ నెల 31న విస్తరణకు అవకాశం ఉందని, అజారుద్దీన్‌కు ఏఐసీసీ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిందని సంబంధిత వర్గాల ద్వారా తెలిసింది. కొందరు మంత్రుల శాఖల్లో మార్పులు జరగవచ్చని కూడా తెలుస్తోంది. ఈక్రమంలో సీఈవోను భాజపా నేతలు కలిసి ఫిర్యాదు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వేళ అజారుద్దీన్ కు మంత్రి పదవి ఇవ్వడంపై బీజేపీ నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే పాయల్ శంకర్, మర్రి శశిధర్ రెడ్డితో పలువురు బీజేపీ ప్రతినిధులు ఎన్నికల అధికారులను కలిసి ఫిర్యాదు చేశారు. జూబ్లీహిల్స్ ఎన్నికల వేళ అజారుద్దీన్ కు మంత్రి పదవి ఇవ్వడం ఎన్నికల కోడ్ ఉల్లంఘన కిందకే వస్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కోడ్ ఉల్లంఘించారని ఆరోపించారు. ఇలా మంత్రి పదవి ఇవ్వడం వల్ల ఒక వర్గం ఓట్లు ప్రభావితం అవుతాయ న్నారు ఎమ్మెల్యే పాయల్ శంకర్. 'మంత్రివర్గ విస్తరణపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశాం, చర్యలు తీసుకోవాలని కోరాం. ఒక వర్గానికి మంత్రి పదవి ఇచ్చి రాజకీయంగా లబ్ది పొందాలని చూస్తున్నారని అంటూ పాయల్ శంకర్ అన్నారు. ఒకవేళ అజారుద్దీన్ కు మంత్రి పదవి ఇవ్వాలి అనుకుంటే ఎన్నిక తర్వాత ఇవ్వాలి. కానీ ఉన్నఫళంగా మంత్రివర్గ విస్తరణ చేయడం, అజారుద్దీన్ కు మంత్రి పదవి ఇవ్వడం వెనక ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు. ఈ అంశాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్టు తెలిపారు. మర్రి శషిధర్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల లబ్ది కోసం ఒక వర్గం ఓట్లు కోసం అజారుద్దీన్ కు మంత్రి పదవి ఇస్తున్నారు. ఆ వర్గంపై ప్రేమ ఉంటే గతంలో ఎందుకు ఇవ్వలేదు. మంత్రి పదవి ఆశ చూపి ఆ వర్గాన్ని మోసం చేయాలని కాంగ్రెస్ భావిస్తోంది. కోడ్ ఉల్లంఘన జరిగితే చర్యలు తీసుకోవాలంటూ కోరాం. సినీ కార్మికులను ప్రభావితం చేసేలా ప్రకటనలు చేయడంకోడ్ ఉల్లంఘనే అవుతుందన్నారు.

# అజారుద్దీన్‌పై ఎందుకీ అక్కసు

**బిజెపి తీరుపై మండిపడ్డ కాంగ్రెస్**

**దేశానికి కీర్తి తెచ్చిన ఘనత అజ్జూదన్న భట్టి**

**బిజెపి విమర్శలను కొట్టి పారేసిన పిసిసి చీఫ్**

**హైదరాబాద్తై, అక్షరకలం ప్రతినిధి**

మంత్రివర్గ విస్తరణకు అనుమతి ఇవ్వొద్దని విజ్ఞప్తి చేస్తూ తెలంగాణ భాజపా నేతలు చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ (సీఈవో)ను ఆశ్రయిం చడాన్ని కాంగ్రెస్ నేతలు ఖండించారు. ఇందులో అజారుద్దీన్‌కు కేబినెట్‌లో స్థానం కల్పించవద్దనే కుట్ర కనిపిస్తోందని ఉపముఖ్యమ ంత్రి భట్టి విక్రమార్క ఆరోపించారు. అజారుద్దీన్ హైదరాబాద్ బిడ్డ అని, మన కీర్తిపతాకలను రెపరెపలాడించిన వ్యక్తి అని పేర్కొన్నారు. అజారుద్దీన్‌ను కేబినెట్‌లోకి తీసుకోవద్దని లేఖలు రాస్తున్నారు. దేశానికి పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చిన క్రీడాకారుడని అన్నారు. దేశ ఔన్నత్యాన్ని ప్రపంచపటంలో నిలబెట్టారు. ఆయన్ను కేబినెట్‌లోకి తీసుకుంటే ఎవరైనా స్వాగతించాలి. కానీ.. మంత్రివర్గంలోకి తీసుకోవద్దని లేఖ రాయడం దురదృష్టకరం అంటూ విమర్శించారు. భారత రాష్ట్ర సమితిని గెలిపించడంలో భాగంగానే భాజపా నేతలు లేఖ రాశారు. పార్లమెంటు ఎన్నికల్లో భాజపాకు భారాస సహకరించింది. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో భాజపా ఎలాగూ గెలవదు కాబట్టి బలహీన వ్యక్తిని నిలబెట్టింది. అజారుద్దీన్‌ను కేబినెట్‌లోకి తీసుకోకుండా గవర్నర్‌పైనా ఒత్తిడి తెస్తున్నట్లు తెలుస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మీడియాతో అన్నారు. ఇంతకన్నా దారుణం ఏముంటుందన్నారు. మైనార్టీలకు బిజెపి వ్యతిరేకమని వేరుగా చెప్పాల్సిన అవసరం లేదన్నారు.నాడు భారత క్రికెట్ జట్టుకు అజారుద్దీన్ సేవలందించారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ గుర్తుచేశారు. అజారుద్దీన్‌కు ఎమ్మెల్సీ ఇచ్చి కేబినెట్‌లోకి తీసుకోవాలని కాంగ్రెస్ నిర్ణయించింది. మైనార్టీకి అవకాశమిస్తే అడ్డుతగిలేలా విషం వెళ్లగక్కుతున్నారు. ఈసీ వద్ద ఆపాలని భాజపా నేతలు ప్రయత్నిస్తున్నారు. గొప్ప క్రీడాకారుడికి మంత్రివర్గంలో అవకాశం వస్తుంటే అనైతికంగా అడ్డుకునేందుకు యత్నిస్తున్నారు. మైనార్టీ ఎమ్మెల్యేలు లేకపోవడంతో కేబినెట్‌లో అవకాశం ఆలస్యమైంది. అజారుద్దీన్‌ను మంత్రివర్గంలోకి తీసుకోవడం ద్వారా మైనార్టీలకు సంక్షేమానికి పాటుపడుతున్నాం. భాజపా ద్వంద్వ వైఖరిని ప్రజలు తెలుసుకోవాలి. ఎన్నికల వేళ అజారుద్దీన్‌ను కేబినెట్‌లోకి ఎలా తీసుకుంటారని ప్రశ్నిస్తున్నారు. రాజస్థాన్‌లో ఉపఎన్నిక వేళ భాజపా అభ్యర్థిని మంత్రిగా చేశారు. భాజపాకు రాజస్థాన్‌లో ఒక నీతి.. తెలంగాణలో మరో నీతి ఉంటుందా అని పిసిసి చీఫ్ ప్రశ్నించారు. అజారుద్దిన్‌ను కేబినెట్‌లోకి తీసుకుంటే బిజెపికి వచ్చిన నొప్పి ఏంటని మంత్రి పొన్నం అన్నారు. బిజెపి, బిఆర్‌ఎస్‌లవి ద్వంద్వ నీతి అని ఎద్దేవాచేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వేళ అజారుద్దీన్ కు మంత్రి పదవి ఇవ్వడంపై బీజేపీ నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే పాయల్ శంకర్, మర్రి శశిధర్ రెడ్డితో పలువురు బీజేపీ ప్రతినిధులు ఎన్నికల అధికారులను కలిసి ఫిర్యాదు చేశారు. జూబ్లీహిల్స్ ఎన్నికల వేళ అజారుద్దీన్ కు మంత్రి పదవి ఇవ్వడం ఎన్నికల కోడ్ ఉల్లంఘన కిందకే వస్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కోడ్ ఉల్లంఘించారని ఆరోపించారు. ఇలా మంత్రి పదవి ఇవ్వడం వల్ల ఒక వర్గం ఓట్లు ప్రభావితం అవుతాయన్నారు ఎమ్మెల్యే పాయల్ శంకర్. 'మంత్రివర్గ విస్తరణపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశాం, చర్యలు తీసుకోవాలని కోరాం. ఒక వర్గానికి మంత్రి పదవి ఇచ్చి రాజకీయంగా లబ్ది పొందాలని చూస్తున్నారు అంటూ ఫైర్ అయ్యారు పాయల్ శంకర్.

# నేడు తెలంగాణ కేబినేట్ విస్తరణ

**అజారుద్దీన్ కోసం ప్రత్యేకం**

**రాజ్‌భవన్ దర్బార్ హాలులో ఏర్పాట్లు**

**హైదరాబాద్తై, అక్షరకలం ప్రతినిధి**

తెలంగాణ మంత్రివర్గ విస్తరణకు ముహూర్తం ఖరారైంది. శుక్రవారం మధ్యాహ్నం 12:15 గంటలకు కొత్త మంత్రిగా అజారుద్దీన్ ప్రమాణస్వీకారం చేయనున్నారు. రాజ్‌భవన్‌లో కేబినెట్ మంత్రిగా కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ క్రికెటర్ అజారుద్దీన్ ఒక్కరే ప్రమాణ స్వీకారం చేస్తారు. ఈ క్రమంలో ప్రభుత్వం ప్రమాణ స్వీకారానికి ఏర్పాట్లను ముమ్మరం చేసింది. ప్రమాణస్వీకారోత్సవం జరిగే రాజ్‌భవన్ దర్బార్ హాల్‌ను ప్రోటోకాల్ అధికారులు పరిశీలించారు. మంత్రి ప్రమాణ స్వీకారానికి సీటింగ్ తదితర ఏర్పాట్లను అధికారులు పరిశీలించారు. 22 నెలల క్రితం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు 11 మంది మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. ఆ తరువాత మరో ముగ్గురికి మంత్రులుగా అవకాశం ఇవ్వడంతో కేబినెట్‌లో మంత్రుల సంఖ్య 15కు చేరింది. ఇక మిగిలిన మూడు మంత్రి పదువులపై కాంగ్రెస్ అధిష్టానం కసరత్తు చేసింది. ఈ మూడు మంత్రి పదవుల్లో మైనారిటీ వర్గానికి చెందిన వ్యక్తికి అవకాశం ఇవ్వాలని హైకమాండ్ భావించింది. ఈ క్రమంలో మాజీ క్రికెటర్ అజారుద్దీన్ పేరును అధిష్టానం ఖరారు చేసింది. అజారుద్దీన్‌కు హోం, మైనారిటీ శాఖ ఇచ్చే



అవకాశం ఉన్నట్లు సమాచారం. ఇక మంత్రివర్గంలో మరో రెండు ఖాళీలకు అధిష్టానం ఎప్పుడు గ్రీన్ సిగ్నల్ ఇస్తుందో చూడాలి మరి. కాగా.. మైనారిటీని మంత్రివర్గంలోకి తీసుకోవాలని ఎప్పటి నుంచో ఆలోచన ఉందని.. అందులో భాగంగానే అజారుద్దీన్ కేబినెట్‌లోకి తీసుకుంటున్నట్లు టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ చెప్పిన విషయం తెలిసిందే. అయితే తనకు హామీ ఇచ్చి పక్కన పెట్టారని రాజగోపాల్ రెడ్డి పదేపదే విమర్శలు చేస్తున్నా ఆయనకు మాత్రం అవకాశం దక్కకపోవడం గమనార్హం. ---------

# రైతులకు వేదన మిగిల్చిన తుఫాన్

**అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి**

**నష్టాలను అంచనా వేసి వివరాలను తెలియచేయాలి**

**విద్యుత్ అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలి**

**వివరాలు ఎప్పటికప్పుడు మంత్రులకు చేరవేయాలి**

**కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో సిఎం రేవంత్ రెడ్డి**

**నేడు వరంగల్, హుస్నాబాద్‌లలో సిఎం పర్యటన**

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**



ఇది వరి కోతల కాలం..కానీ అనుకోని ఉపద్రవం రైతులకు ఆవేదన మిగులుస్తోందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. అధికారుల అందరి సెలవులు రద్దు చేసి క్షేత్రస్థాయిలో పర్యటించేలా చూడాలని కలెక్టర్లకు ఆదేశించారు. ఈదురు గాలులతో విద్యుత్ అంతరాయం కలగకుండా విద్యుత్ శాఖ అప్రమత్తంగా ఉండాలన్నారు. మొంథా తుపాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లు, అధికారులతో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వివిధ జిల్లాల్లో కురిసిన వర్షాలు, జరిగిన నష్టాన్ని జిల్లా కలెక్టర్లు సీఎంకు వివరించారు. దెబ్బతిన్న పంటలు, రహదారులకు సంబంధించిన ప్రాథమిక వివరాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.కేంద్ర ప్రభుత్వం నుంచి పొందే వరదసాయం అంశాలపై అధికారులతో సీఎం చర్చించారు. శుక్రవారం వరంగల్, హుస్నాబాద్ ప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహిస్తానని సీఎం రేవంత్ తెలిపారు. వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో ఇవాళ్టి వరంగల్ పర్యటనను వాయిదా వేసుకున్నట్లు చెప్పారు. తుపాను ప్రభావిత జిల్లాల ఇన్‌ఛార్జ్ మంత్రులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలన్నారు. బాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని.. దానికి అవసరమైన అన్ని ప్రణాళికలను సిద్ధం చేస్తున్నామని సీఎం తెలిపారు. మొంథా తుఫాన్ ప్రభావంతో రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. 16 జిల్లాలపై తుఫాను ప్రభావం ఉంటుందని తెలిపారు. దీనిపై ముందస్తు చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. రోడ్లపై బ్రిడ్జిలు, లోలెవల్ కాజ్‌వేల వద్ద వరద నీరు నిలిచినా, రోడ్లు దెబ్బతిన్నా.. ట్రాఫిక్‌ను డైవర్ట్ చేయాలని అధికారులకు సీఎం రేవంత్ సూచించారు. అవసరమైతే తప్ప ప్రజలు రోడ్లపైకి రాకుండా అవగాహన కల్పించాలని తెలిపారు. అవసరమైనచోట అత్యవసర వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. వరంగల్‌లో తుఫాన్ ప్రభావం ఎక్కువగా ఉన్న నేపథ్యంలో అవసరమైన చోట హైడ్రా సేవలను వినియోగించుకోవాలని చెప్పారు. 24 గంటలు ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షించాలని అధికారులను ఆదేశించారు. అధికారులతో సమన్వయం చేసుకుని ఉమ్మడి జిల్లాల మంత్రులు, కలెక్టర్లను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. అలాగే.. కలెక్టర్లు ఎప్పటికప్పుడు సమాచారాన్ని సంబంధింత జిల్లా ఇంచార్జ్ మంత్రికి తెలియజేయాలని పేర్కొన్నారు. కాలువలు, వాగులు పొంగిపొర్లుతున్న నేపథ్యంలో స్థానిక ప్రజలను అప్రమత్తం చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలన్నారు. ప్రాజెక్టుల ఇన్ ఎ÷-లో, అవుట్ ఎ÷-లో ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని వివరించారు. ప్రాణనష్టం, పశు నష్టం, పంట నష్టం జరగకుండా అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. ఏ ఒక్కరి ప్రాణాలకు నష్టం జరగడానికి వీల్లేదని తేల్చి చెప్పారు. వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో ఇవాళ్టి వరంగల్ ఆకస్మిక పర్యటన వాయిదా వేసుకున్నట్లు రేవంత్ వెల్లడించారు. శుక్రవారం వరంగల్, హుస్నాబాద్ ప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహించనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అధికారులు బాధితులను ఆదుకునే ప్రయత్నం చేయాలని పేర్కొన్నారు. ప్రజలను ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఇందుకు అవసరమైన అన్ని ప్రణాళికలను సిద్ధం చేసినట్లు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం

**కల్లాల్లో, ఐకేపీ కేంద్రాల్లో ధాన్యాన్ని గోదాములకు తరలించాలి**

**అవసరమైతే ఫంక్షన్ హాళ్లలో**

**ధాన్యం నిల్వ చేయండి**

**తడిసిన ధాన్యం కూడా కొనుగోలు చేయండి**

**కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో సిఎం రేవంత్ ఆదేశాలు**

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

రాష్ట్రంలో ఈసారి 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అందుకు తగినట్లుగా పౌరసరఫరాల విభాగం కట్టుదిట్టంగా చర్యలు చేపట్టాలని చెప్పారు. వర్షంతో చాలా చోట్ల ధాన్యం తడిసిపోయిందని, ఐకేపీ కేంద్రాల్లో ధాన్యం కొట్టుకుపోవటం రైతులు నష్టపోవటం ఆందోళన కలిగించిందని అన్నారు. కల్లాల్లో, ఐకేపీ కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని వెంటనే దగ్గర్లోని గోదాములు, మిల్లులకు తరలించేందుకు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. మిల్లుల, గోదాములు అందుబాటులో లేని చోట దగ్గరలో ఉన్న ఫంక్షన్ హాళ్లలో నిల్వ చేయాలని కలెక్టర్లను ఆదేశించారు.తుఫాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లు, మంత్రులు, ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఐకేపీ కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని సూచించారు. ప్రతి కొనుగోలు కేంద్రానికో ఇన్ఛార్జ్ అధికారిని నియమించాలని, ఇప్పుడున్న ఇన్ఛార్జీలు నిర్లక్ష్యంగా ఉంటే వెంటనే వేరే వాళ్లను నియమించాలని కలెక్టర్లకు సూచించారు. ప్రతీ ఐకేపీ సెంటర్ నుంచి ఏరోజుకారోజు సాయంత్రం రిపోర్టు తెప్పించుకోవాలని, రిపోర్ట్ ఇవ్వకుండా నిర్లక్ష్యం వహించే అధికారులపై తక్షణం చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను అప్రమత్తం చేశారు. అధికారులు, ఉద్యోగుల సెలవులు రద్దు చేసి అందరూ క్షేత్రస్థాయిలో పర్యటించేలా, ప్రజలకు అందుబాటులో ఉండేలా చూడాలని కలెక్టర్లను ఆదేశించారు. వర్షాలకు ధాన్యం తడవకుండా తగినన్ని టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలి. విధానపరమైన నిర్ణయాలు అవసరమైతే వెంటనే సివిల్ సప్లయిస్ కమిషనర్, సీఎస్ దృష్టికి తీసుకురావాలని చెప్పారు. వరద తగ్గిన తర్వాత వ్యవసాయ, రెవిన్యూ విభాగం అధికారులు సంయుక్తంగా సర్వేలు చేసి నష్టపు అంచనాలు తయారు చేయాలని నివేదించారు. ఎంతటి విపత్తు వచ్చినా ప్రజలను ఆదుకునేందుకు జిల్లాల్లో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని, అందుకు అవసరమైన అన్ని ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని సీఎం సూచించారు. ఇప్పటికే రాష్ట్రంలో 16 జిల్లాలపై తుఫాను ప్రభావం ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరించిందని సీఎం అధికారులను అప్రమత్తం చేశారు. వర్షాలతో పాటు ఈదురు గాలులతో విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని, వెంటనే విద్యుత్తు పునరుద్ధరించేలా విద్యుత్ శాఖ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వర్షాలతో ఖమ్మం జిల్లాలో ఒక డీసీఎం వ్యాన్, డ్రైవర్ వాగులో కొట్టుకుపోవటం దురదృష్టకరమని సీఎం అన్నారు. అన్ని రోడ్లు, రహదారులపై ఉన్న బ్రిడ్జిలు, లో లెవల్ కాజ్ వేలు, కల్వర్టుల వద్ద అప్రమత్తంగా ఉంటే ఇలాంటి ఘటనలను నివారించవచ్చని సీఎం అన్నారు. రోడ్లు, రహదారులపైకి వరద నీళ్లు వచ్చే ప్రాంతాల్లో ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. వాహనాలు అటువైపు వెళ్లకుండా పోలీసులు నిషేధాజ్ఞలు అమలు చేయాలన్నారు. స్థానిక సీఐ, రెవిన్యూ అధికారులు వాహనాలు అటువైపు వెళ్లకుండా రెండు వైపులా బారికేడ్లు పెట్టాలన్నారు. దెబ్బతిన్న రోడ్ల వద్ద ట్రాఫిక్ ను డైవర్ట్ చేయాలని, కుంభ వృష్టి కురిసే సమయంలో ప్రజలు అవసరమైతే తప్ప రోడ్లపైకి రాకుండా అవగాహన కల్పించాలని అన్నారు. వైద్యారోగ్య శాఖ అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో ప్రధానంగా వరి, పత్తి పంటకు నష్టం వాటిల్లిందని మంత్రులు, కలెక్టర్లు ముఖ్యమంత్రికి వివరించారు. ఉమ్మడి వరంగల్, నల్గొండ జిల్లాతో పాటు, హుస్నాబాద్ నియోజకవర్గంలో వరద నష్టం ఎక్కువగా ఉందని అంచనాకు వచ్చారు. అన్ని చోట్ల వరి కోతలు మొదలయ్యాయని, అనుకోని ఉపద్రవం ఏది వచ్చినా రైతులకు ఆవేదన మిగులుస్తుందని సీఎం అన్నారు. తుఫాన్ ప్రభావంతో వర్షాలు కురుస్తున్న జిల్లాల్లో యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఎక్కడ కూడా ప్రాణనష్టం జరగకుండా చూడాలని, పశువులకు ఆపద రాకుండా తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వరద ముప్పు ఉన్న ప్రాంతాలు, ముంపు గ్రామాలు, కాలనీల్లో ఉంటున్న వారిని వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, అవసరమైన చోట పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి తగిన సహాయం అందించాలని ఆదేశించారు.

## జూబ్లీహిల్స్ కోసమే అజార్‌కు మంత్రి పదవి

**ఎక్స్ వేదికగా కెటిఆర్ ఘాటు విమర్శలు**

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసమే మాజీ క్రికెటర్ అజారుద్దీన్‌ను మంత్రివర్గంలోకి తీసుకుంటున్నారని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ప్రభుత్వంలోకి వచ్చిన రెండేళ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీ ఎట్టకేలకు క్షేత్రస్థాయి వాస్తవాలను గ్రహిస్తున్నట్లు కనిపిస్తున్నదని చెప్పారు. అందుకే పూర్తిగా దిగజారిన పార్టీ పరువును కాపాడుకోవడానికి అడ్డగోలు ప్రయత్నాలు చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ఆపద మొక్కులు మొక్కుతున్నదని ధ్వజమెత్తారు. జూబ్లీహిల్స్ ఎన్నికల కోసం సినీ కార్మికులకు అడ్డగోలు వాగ్దానాలు చేయడం, మాజీ క్రికెటర్ అజారుద్దీన్‌ను కేబినెట్‌లోకి తీసుకోవడం, మంత్రులు గతంలో ఎన్నడూ లేని విధంగా హైదరాబాద్ వీధుల్లో హడావుడిగా తిరగడం వంటివి ఆ పార్టీ తీవ్ర ఒత్తిడిలో ఉందనడానికి నిదర్శనమని చెప్పారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ డిపాజిట్ కోల్పోతేనే అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీలను అమలు చేస్తుందన్నారు.

## ఫీజు బకాయిలు అడిగితే విజిలెన్స్ దాడులా?

**రేవంత్ సర్కార్ తీరుపై మండిపడ్డ బండి**

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు అడిగితే కాలేజీలపై విజిలెన్స్ దాడులు చేయించడం దుర్మార్గమని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. తాజాగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఫీజు బకాయిల కోసం కాలేజీ యాజమాన్యాలు, విద్యార్థులు, సిబ్బంది ధైర్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. 6 గ్యారంటీలు ఇస్తామని ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏం చేయాలి? మాట తప్పిన కాంగ్రెస్ నేతలపై విజిలెన్స్ దాడులు చేస్తారా? ఫీజు బకాయిలు చెల్లించకపోవడంతో 15 లక్షల మంది విద్యార్థులు అల్లాడుతున్నా సోయి లేదా? అని ప్రశ్నించారు. సర్టిఫికెట్లు రాక, ఉద్యోగాల్లో చేరలేక, ఉన్నత చదువులకు వెళ్లలేక విద్యార్థులు ఆందోళన పడుతున్నరన్నారు. నాలుగేళ్లుగా ఫీజు బకాయిలు చెల్లించకపోతే విద్యా సంస్థలు నడిచేదెలా? అధ్యాపకులకు జీతభత్యాలు, అ÷-దదె, మెయింటెనెన్స్ ఛార్జీలు చెల్లించేదెలా? అని నిలదీశారు. ఫీజు రీయంబర్స్ మెంట్ పథకానికి తూట్లు పొడుస్తున్నారని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి పోయే రోజులు దగ్గరపడ్డాయన్నారు. ఫీజు బకాయిల కోసం ఎందాకైనా పోరాడాన్నారు. కాలేజీలు, విద్యార్థుల పోరాటానికి బీజేపీ సంపూర్ణ మద్దతిస్తుందన్నారు.

## హరీష్ రావుకు కవిత దంపతుల పరామర్శ

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

మాజీ మంత్రి హరీష్‌రావు ఇంటికి కల్వకుంట్ల కవిత వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. భర్తతో కలసి వెళ్లి హరీష్ రావును పరామర్శించారు. రెండు రోజుల క్రితం హరీష్‌రావు తండ్రి సత్యనారాయణరావు మృతి చెందిన విషయం తెలిసిందే. ఆ సందర్భంలో కవిత అంత్యక్రియలకు హాజరుకాలేదు. దీనితో హరీష్‌రావుతో ఉన్న విభేదాల కారణంగానే రాలేదని అనేక ఊహాగానాలు చెలరేగాయి. అయితే మూడు రోజుల తర్వాత, గురువారం ఉదయం కవిత హరీష్‌రావు నివాసానికి వెళ్లి కుటుంబసభ్యులను కలుసుకున్నారు. సత్యనారాయణరావు మృతి పట్ల విచారం వ్యక్తం చేస్తూ సంతాపం తెలిపారు. కాసేపు కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పినట్లు తెలుస్తోంది.

## మొథా తుఫాన్‌తో రోడ్లకు దెబ్బ

**334 లోకేషన్స్‌లో 230 కి.మీ ధ్వంసం**

**మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వెల్లడి**

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

:మొంథా తుఫాను ప్రభావంతో తో ఆర్ అండ్‌బీ రోడ్లు 334 లోకేషన్స్‌లో 230 కి.మీ దెబ్బతిన్నాయని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. రోడ్లు భవనాలు శాఖ పూర్తి అప్రమత్తంగా ఉందని వెల్లడించారు. తాజాగా తుఫాన్ ఎఫెక్ట్‌పై అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన మంత్రి మాట్లాడారు. నిన్న అన్ని శాఖల అధికారులను అప్రమత్తం చేసినట్లు తెలిపారు. ప్రాణనష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టామన్నారు.. దెబ్బతిన్న, కోతకు గురైన రోడ్లు, బ్రిడ్జిలు, కాజ్‌వేల తాత్కాలిక పునరుద్ధరణకు సుమారు రూ. 7కోట్లు, శాశ్వత పునరుద్ధరణకు రూ. 225 కోట్ల వరకు ఖర్చు అవుతుందని అధికారులు అంచనాలు రూపొందించినట్లు స్పష్టం చేశారు. తుఫాన్ వల్ల అకాల వర్షాలతో ఉమ్మడి నల్గొండ వ్యాప్తంగా రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. వరి, పత్తి పంటలు పెద్ద ఎత్తున దెబ్బతిన్నాయని తెలిపారు. వరి ధాన్యం సుమారు 2లక్షల మెట్రిక్ టన్నులు ఐకేపీ సెంటర్లో ఉంది. మన ప్రజా ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వం.. తడిసిన ధాన్యాన్ని కూడా కొని వెంటనే మిల్లులకు తరలించేలా ముఖ్యమంత్రి, సివిల్ సప్లై మినిస్టర్ చొరవ చూపాలి.

# మొంథా తుఫాన్‌తో భారీగా నష్టం

## చెరువులుగా మారిన ఊరూవాడలు

### భారీగా పంట నష్టం వాటిల్లినట్లు అంచనా

సిద్దిపేట,

మొంథా తుఫాన్ కారణంగా భారీ వర్షాలు కురిస్తున్నాయి. హుజురాబాద్, శంకరపట్నం, సైదాపూర్ మండలాల్లో వందలాది ఎకరాల్లో వరి పంట నీట మునిగిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేశవపట్నం వాగు ఉప్పొంగడంతో ఐకేపీ కేంద్రం గోడ కూలి నిల్వ ఉంచిన వరి ధాన్యం కొట్టుకుపోయినట్లు రైతులు తెలిపారు. వాగు ఉప్పొంగడంతో.. సైదాపూర్‌కు రాకపోకలు నిలిచిపోయాయి. హుజురాబాద్‌లో కూడా చిలుకవాగు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో.. జూపాక రోడ్డు తెగి పోయింది. భారీ వర్షం కారణంగా రోడ్డుపై ఆరబెట్టిన వడ్లు కూడా కొట్టుకుపోయినట్లు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మొంథా తుఫాన్ కారణంగా.. తెలంగాణలోని పలు జిల్లాల్లో కురిసిన భారీ వర్షం బీభత్సం సృష్టించిన విషయం తెలిసిందే. హనుమకొండ, వరంగల్, మహబూబాబాద్, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురిశాయి. వర్షాల కారణంగా భారీగా పంట నష్టం వాటిల్లింది. కుండపోత వర్షాలకు వరంగల్ – ఖమ్మం ప్రధాన రహదారిపై భారీగా వరదనీరు చేరింది. దీంతో ఆ రూట్‌ని పోలీసులు తాత్కాలికంగా మూసివేశారు. తుఫాన్ ప్రభావంతో వరంగల్, హనుమకొండ తడిసి ముద్దయింది. అలాగే.. సిద్దిపేట జిల్లా చేర్యాల, కొమురవెల్లి, మద్దూర్, దూల్మిట్ట మండలల్లో వరి పంటకు అపార నష్టం వాటిల్లింది. చేర్యాల మండలంలో.. భారీగా వరద నీరు చేరడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు ముస్త్యాల వద్ద రాగికుంట పొంగిపొర్లడంతో చేర్యాల – హుస్నాబాద్‌కు రాకపోకలు నిలిచిపోయాయి. వర్షం కారణంగా.. భారీగా ధాన్యం తడిసినట్లు రైతులు తెలిపారు. తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. మద్దూర్‌లో 22 సెం.మీ, దూల్మిట్ట 19 సెం.మీ, చేర్యాల 17సెం.మీ, కొమురవెల్లి 12సెం.మీల వర్షపాతం నమోదు అయినట్లు అధికారులు వెల్లడించారు. ఈ మేరకు జిల్లాల్లో ఆకస్మిక వరదలు వచ్చే ప్రమాదం ఉందని, ప్రజలు బయటకు రావొద్దని అధికారులు హెచ్చరిస్తున్నారు. అయితే చాలా జిల్లాల్లో వరి ధాన్యం, మొక్క జొన్న పంటలు, చేతి కొచ్చిన పత్తి పంట తడిసి పోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.





# వరదప్రభావిత ప్రాంతాల్లో మంత్రి కందుల పర్యటన

### నష్టం వివరాలు తెలుసుకున్న మంత్రి



భీమవరం,


రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్ పలుమార్లు పర్యటనలు చేసి, దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. పంట నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం తరఫునుండి ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ చైర్మన్ బూరుగుపల్లి శేషారావు సైతం అధికారులతో సమన్వయం చేసుకొని, తుఫాను ప్రభావాన్ని ఎదుర్కోవాలని పార్టీ కార్యకర్తలకు దిశా నిర్దేశర చేశారు. ప్రాథమిక అంచనాలో సుమారు 98 హెక్టార్ల అరటి తోటలు, 1800 హెక్టార్ల వరి పంట నేలకొరిగినట్లుఉద్యాన అధికారులు తెలిపారు. ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదని తెలిపారు. ఉండ్రాజవరం, దమ్మెన్ను, పసలపూడి, కే సావరం, మోర్త, కాల్దారి తదితర గ్రామాలలో నివాసయోగ్యం కాని గృహాలలో నివసిస్తున్న 50 కుటుంబాలు, 170 మందికి, పునరావాసం కల్పించామన్నారు. వారికి ఉదయం టిఫిన్, మధ్యాహ్నం, రాత్రి భోజనం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సత్యవాడ, తదితర గ్రామాలలో మూడు రోజులపాటు మాంసం విక్రయాలు నిలిపి వేయాలని గ్రామంలో అవగాహన కల్పించినట్లు కార్యదర్శి ప్రసాద్ తెలిపారు. తుఫాను ప్రభావాన్ని తట్టుకొని,ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా నిరంతర విద్యుత్ సరఫరా అందించేలా, మండల విద్యుత్ శాఖ, కరెంటు తీగలపై చెట్టుకొమ్మలు పడకుండా నరికివేత, విద్యుత్ స్తంభాల మార్పిడి వంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నట్లు ఎలక్ట్రికల్ అధికారులు చెప్పారు. అప్పటివరకు వస్తూ, పోతూ ఉన్న విద్యుత్ సరఫరా భారీ గాలులతో సరఫరా నిలిచిపోయింది. ప్రజలకు నెట్ సంబంధం తెగిపోయింది, ఇన్వెర్టర్లు మూగబోయాయి, అంధకారంలో, దోమల తో ప్రజలు ఇక్కట్లు పడాల్సి వచ్చింది. ఏది ఏమైనా మండలంలో తుఫాను ప్రభావం విద్యుత్ సరఫరా పై అధికంగా పడిందని చెప్పుకోవాలి. కార్తీకమాసంలో నిర్వహించుకునే పిక్ నిక్ లు, వన సమారాధనలు తుఫాను ప్రభావంతో ఆ ఊసు లేకుండా పోయింది. సెలవులు రద్దుచేసి, పాఠశాలలో యధావిధిగా గురువారం కొనసాగాయి. అధికారులు, కూటమి పార్టీల నాయకులు నిర్వహించిన సేవా కార్యక్రమాలు అభినందనీయమని, ముఖ్యంగా ఉండ్రాజవరం మండలంలో అధికారులు, నాయకులు చేపట్టిన ముందస్తు చర్యలు తనకు సంతృప్తినిచ్చాయన్నారు.

# పులిచింతలకు భారీగా వరదనీరు

### ప్రకాశం బ్యారేజి వద్ద పెరుగుతున్న వరద

అమరావతి,

రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలకు పులిచింతల ప్రాజెక్ట్‌కు వరద పోటెత్తింది. ప్రాజెక్ట్‌కు 5 లక్షల క్యూసెక్కుల వరద వచ్చి చేరడంతో.. అధికారులు 4 లక్షల 90 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఇప్పటికే ప్రకాశం బ్యారేజ్‌కు 2 లక్షల 74 వేల క్యూసెక్కుల వరద



ప్రవాహం చేరింది. దీంతో అధికారులు బ్యారేజ్ అన్ని గేట్లు ఎత్తి నీటిని కిందకు విడుదల చేస్తున్నారు. ప్రకాశం బ్యారేజ్‌కు మున్నేరు, కీసర, వైర, కట్టలేరు నుంచి సుమారు 2 లక్షల క్యూసెక్కుల వరద నీరు చేరింది. సాయంత్రానికి ప్రకాశం బ్యారేజ్‌కు పులిచింతల నుంచి సుమారు 4 లక్షల 80 వేల క్యూసెక్కుల వరద నీరు చేరుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో ప్రకాశం బ్యారేజ్‌కు సాయంత్రానికి సుమారు 5 నుంచి 6 లక్షల క్యూసెక్కుల వరద చేరుకుంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ క్రమంలో బ్యారేజ్ దిగువ భాగాన ఉన్న కృష్ణా, గుంటూరు, బాపట్ల జిల్లాలలోని నదీతీర మండలాలు, గ్రామాల ప్రజలను రెవెన్యూ అధికారులు అప్రమత్తం చేశారు. లంక గ్రామాల ప్రజలు అలర్ట్‌గా ఉండాలని అధికారులు కోరారు. భారీ వర్షాలకు కృష్ణానది వరద ప్రవాహం పెరుగుతోందని ఏపీ రాష్ట్ర విపత్తుల నిర్వాహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. పులిచింతల, ప్రకాశం బ్యారేజ్ వద్ద దిగవకు వరద నీటి విడుదల చేసినట్లు చెప్పారు. ప్రకాశం బ్యారేజ్ వద్ద ప్రస్తుతానికి ఇన్ ఎ÷–లో, ఔట్ ఎ÷–లో 2.74 లక్షల క్యూసెక్కులుగా ఉందన్నారు. బ్యారేజ్ వద్ద సాయంత్రానికి మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం ఉందని.. వరద ఎ÷–లో 5 లక్షల క్యూసెక్కులు వరకు చేరే అవకాశం ఉందని వెల్లడించారు. క్రమక్రమంగా వరద తగ్గే అవకాశం ఉందన్నారు. ఈ క్రమంలో లంక గ్రామ ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని.. లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. నదిలో ప్రయాణం, ఈతకు వెళ్ళడం, చేపలు పట్టడం లాంటివి చేయరాదని ప్రఖర్ జైన్ పేర్కొన్నారు.

# మరో 2వేలు తగ్గిన పసిడి ధరలు

హైదరాబాద్,

బంగారం ధరలు తగ్గుముఖం పడుతున్నాయి. దీపావళి సమయంలో రికార్డు స్థాయికి చేరిన పసిడి ధర, ప్రస్తుతం తగ్గుముఖం పడుతోంది. అంతర్జాతీయంగా చోటుచేసుకుంటున్న పరిణామాలు, పసిడి పెట్టుబడుల్లో లాభాల స్వీకరణ వంటి కారణాల వల్ల పసిడితో పాటు వెండి ధరలు కూడా తగ్గుతున్నాయి. గత రెండు వారాల్లో పసిడి భారీగా తగ్గింది. ఈ క్రమంలో బంగారం ధర గురువారం కూడా భారీగా పడిపోయింది. దాదాపు రూ.2 వేలు తగ్గింది. అంతర్జాతీయంగా బంగారం ఔన్స్ ధర తగ్గడంతో దేశీయంగా బంగారం ధరలు పతనమవుతున్నాయి. భారత్‌లో నిన్న 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం రూ.1,22,400 ఉంది. ఇవాళ రూ.1,910 మేర తగ్గి రూ.1,20,490 చేరింది. దీంతో పసిడి ప్రియులు కొనుగోలుకు మొగ్గుచూపుతున్నారు.



# కరూర్ ఘటన తరవాత మళ్లీ ప్రజల్లోకి విజయ్

### పార్టీ వ్యవహారాల్లో చురుకుగా పాల్గొంటున్న నేత



చెన్నై,

కరూర్ రోడ్‌షోలో 41 మంది దుర్మరణం సంఘటన తర్వాత పార్టీ వ్యవహారాలకు దూరంగా ఉన్న తమిళగ వెట్రి కళగం నేత విజయ్ మళ్ళీ పార్టీ వ్యవహారాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. ఇటీవల కరూర్ మృతుల కుటుంబ సభ్యులను మహాబలిపురం రిసార్ట్‌కు రప్పించి వారికి క్షమాపణ చెప్పి, గాయపడిన వారికి తలా రూ.2లక్షలు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ సంఘటన తర్వాతే ఆయన ధాన్యం కొనుగోలు వ్యవహారంపై డీఎంకే ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ సుదీర్ఘ ప్రకటన చేశారు. బుధవారం సాయంత్రం పార్టీ సీనియర్ నేతలతో సమావేశమై 28 మంది సభ్యులతో కొత్త కమిటీని కూడా ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో మళ్ళీ పార్టీ వ్యవహారాలను చురుకుగా సాగించాలని ఆయన నిర్ణయించారు. ఆ మేరకు పార్టీ ప్రధాన కార్యదర్శి బుస్సీ ఆనంద్ అధ్యక్షతన పనయూరులోని పార్టీ కార్యాలయంలో కొత్త కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశం అనంతరం పార్టీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి నిర్మల్‌కుమార్ మీడియాతో మాట్లాడుతూ పార్టీ నిర్వాహక కమిటీ తొలిసమావేశం సాఫీగా సాగిందని, మళ్ళీ పార్టీ వ్యవహారాలను చురుకుగా కొనసాగించాలని పార్టీ నాయకులంతా సూచించినట్లు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై సమావేశంలో చర్చించినట్లు చెప్పారు. కరూర్ దుర్ఘటన పార్టీ వ్యవహారాలను పూర్తిగా స్తంభింపజేసిందని, ఆ శోకం నుండి పూర్తిగా బయటపడి పార్టీ నాయకుడు విజయ్ మళ్ళీ చురుకుగా పార్టీపై దృష్టిసారిస్తున్నారన్నారు. అన్నాడీఎంకేతో పొత్తు పెట్టుకుంటారా? అని విలేఖరుల ప్రశ్నించగా, నెల రోజులకు ముందు పార్టీ ఏ స్థితిలో ఉండేదో ఆ స్థితిలోనే పార్టీ వ్యవహారాలు కొనసాగుతాయని ఆ పార్టీతో పొత్తు లేనట్లేనని సూచన ప్రాయంగా నిర్మల్‌కుమార్ తెలియజేశారు.

# ప్యారడైజ్ ఎలివేటెడ్ కారిడార్ పనులు

### 9 నెలల పాటు ట్రాఫిక్ మళ్లింపు

హైదరాబాద్,

ప్యారడైజ్ జంక్షన్ నుంచి డెయిరీఫామ్ రోడ్ వరకు జాతీయ రహదారి 44 పై ఎలివేటెడ్ కారిడర్ నిర్మాణం పనులు ప్రారంభం సందర్భంగా ట్రాఫిక్‌ను మళ్లిస్తున్నామని జాయింట్ కమిషనర్ డి. జోయల్ డేవిస్ తెలిపారు. ఈనెల 30 నుంచి 9 నెలలపాటు ట్రాఫిక్ మళ్లింపులు అమలులో ఉంటాయన్నారు. రాజీవ్ గాంధీ విగ్రహం జంక్షన్ నుండి బాలంరాయ్ వరకు రహదారిని మూసివేస్తున్నా మన్నారు. బాలంరాయ్ నుంచి సీటీవో జంక్షన్‌కు వెళ్లే వారు ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లాలని సూచించారు. బాలనగర్ వైపు నుంచి పంజాగుట్ట ట్యాంక్ బండ్ వైపు వెళ్లేవారు తాడ్‌బండ్ మస్తాన్ కేఫ్, డైమండ్ పాయింట్ కుడివైపు మలుపు తిరిగి మడ్‌ఫోర్ట్, ఎన్‌సీసీ, జేబీఎస్, ఎస్‌బీఐ మార్గంలో వెళ్లాలని పేర్కొన్నారు. సుచిత్ర వైపు నుంచి పంజాగుట్ట, ట్యాంక్‌బండ్ వైపు వెళ్లే వారు సేఫ్ ఎక్స్‌ప్రెస్ ఎడమవైపు మలుపు తిరిగి బాపూజీనగర్, సెంటర్ పాయింట్, డైమండ్ పాయింట్, మడ్‌ఫోర్ట్, ఎన్‌సీసీ, జేబీఎస్, ఎస్‌బీఐ మార్గంలో వెళ్లాలని పేర్కొన్నారు. ట్యాంక్‌బండ్ రాణిగంజ్, పంజాగుట్ట, రసూల్‌పురా, ప్లాజా వైపు నుంచి సీటీఓ జంక్షన్ ద్వారా తాడ్‌బండ్ వైపు వెళ్లేవారు రాజీవ్‌గాంధీ విగ్రహం జంక్షన్ నుంచి అన్నానగర్, బాలంరాయ్, తాడ్‌బండ్ ద్వారా పంజాగుట్ట, ట్యాంక్ బండ్ వైపు వెళ్లేవారు మీటింగ్ పాయింట్ బైలేన్, హాకీ గ్రౌండ్ బైలేన్, లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్ మార్గాలను ఉపయోగించాలని జాయింట్ సీపీ సూచించారు. ట్రాఫిక్ సమాచారం కోసం హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ సోషల్ మీడియా ఎ÷–లాట్‌ఫారంలను చూడవచ్చని, ప్రయాణ సమయంలో అత్యవసర సహాయం కోసం ట్రాఫిక్ హెల్ప్‌లైన్ నంబర్ 9010203626కి కాల్ చేయవచ్చున్నారు.

# దక్షిణ కొరియా వేదికగా చైనా, అమెరికా నేతల భేటీ

### జిన్‌పింగ్‌తో భేటీ అద్భుతంగా సాగింది

### 10శాతం టారిఫ్‌లను తగ్గిస్తున్నట్లు ట్రంప్ ప్రకటన

న్యూఢిల్లీ,

అమెరికా–చైనాల మధ్య వాణిజ్య ఉద్రిక్తతలు కొనసాగుతోన్న వేళ ఇరు దేశాల అధినేతలు డొనాల్డ్ ట్రంప్, షీ జిన్‌పింగ్‌ల భేటీ యావత్ ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. దక్షిణ కొరియా వేదికగా వీరిద్దరూ గురువారం భేటీ అయ్యారు. దాదాపు రెండు గంటల పాటు అంతర్గతంగా సమావేశమైన వీరు పలు కీలక అంశాలపై చర్చలు జరిపారు. జిన్‌పింగ్‌తో భేటీ అనంతరం ట్రంప్ కీలక ప్రకటన చేశారు. చైనాపై టారిఫ్‌లను 10శాతం మేర తగ్గిస్తున్నట్లు ప్రకటించారు. జిన్‌పింగ్ తో భేటీ అద్భుతంగా జరిగింది. మా సమావేశంలో పలు అంశాలు చర్చకు వచ్చాయి. జిన్‌పింగ్‌తో ట్రంప్ భేటీకి దక్షిణకొరియాలోని బూసాన్ నగరంలో గల అంతర్జాతీయ ఎయిర్‌పోర్టు వేదికైంది. విమానాశ్రయంలో వీరిద్దరూ సమావేశమవడంపై కొంతమంది ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అయితే, షెడ్యూల్ కారణాల వల్లే మీటింగ్‌ను ఇక్కడ ఏర్పాటు చేయాల్సి వచ్చిందని అధికారిక వర్గాలు వెల్లడించాయి. వాస్తవానికి ట్రంప్ బుధవారమే దక్షిణకొరియా నుంచి వెళ్లిపోవాల్సింది. దానికంటే ముందు నిన్న సాయంత్రం జిన్‌పింగ్‌తో భేటీ అవ్వాలని అమెరికా అధ్యక్షుడు భావించారు. సమయాభావం కారణంగా సమావేశాన్ని గురువారం ఉదయానికి మార్చారు. చివరి నిమిషంలో నిర్ణయం తీసుకోవడంతో.. ఎయిర్‌పోర్టులోనే భేటీకి ఏర్పాట్లు చేసినట్లు తెలుస్తోంది. ఈ సమావేశం అనంతరం దక్షిణ కొరియా నుంచి ట్రంప్ వెళ్లిపోయారు. ఫెంటనిల్ తయారీలో వాడే ముడి ఉత్పత్తుల రవాణాను కట్టడి చేసేందుకు జిన్‌పింగ్ తీవ్రంగా శ్రమిస్తారని నేను విశ్వసిస్తున్నా. అందుకే ఫెంటనిల్ పేరుతో చైనాపై విధించిన 20శాతం సుంకాలను 10శాతానికి తగ్గిస్తున్నా. దీంతో బీజింగ్‌పై మొత్తం టారిఫ్‌లు 57శాతం నుంచి 47శాతానికి దిగి రానున్నాయి. ఇక, అమెరికా సోయాబీన్ ఉత్పత్తుల కొనుగోళ్లను చైనా తక్షణమే పునరుద్ధరించేందుకు అంగీకారం కుదిరిందని ట్రంప్ వెల్లడించారు. అరుదైన ఖనిజాలకు సంబంధించిన సమస్య కూడా పరిష్కారమైందని అమెరికా అధ్యక్షుడు ఈ సందర్భంగా తెలిపారు. ఇకపై చైనా నుంచి అమెరికాకు అరుదైన ఖనిజాల ఎగుమతులకు ఎలాంటి ఇబ్బంది ఉండబోదన్నారు. ఈ ఖనిజాలను ఏడాది పాటు అగ్రరాజ్యానికి ఎగుమతి చేసేలా ఇరుదేశాల మధ్య ఒప్పందం కుదిరింది. ఈ అరుదైన ఖనిజాల కారణంగానే ఇటీవల ట్రంప్ చైనాపై 100శాతం సుంకాల హెచ్చరికలు చేసిన సంగతి తెలిసిందే. తాజా డీల్‌తో బీజింగ్‌కు ఊరట లభించినట్లయ్యింది. ఇక చైనాతో త్వరలోనే వాణిజ్య ఒప్పందం కూడా కుదరనున్నట్లు ట్రంప్ సంకేతాలిచ్చారు. ఈ సందర్భంగా చైనా అధ్యక్షుడిపై ట్రంప్ ప్రశంసలు కురిపించారు. జిన్‌పింగ్ గొప్ప నేత అని, ఆయనకు 10కి 12 మార్కులు ఇస్తానని అన్నారు. ఉక్రెయిన్–రష్యా యుద్ధం నా అమెరికాతో కలిసి పనిచేసేందుకు చైనా అంగీకరించినట్లు తెలిపారు. వచ్చే ఏడాది ఏప్రిల్‌లో తాను చైనాలో పర్యటిస్తానని వెల్లడించారు. ఆ తర్వాత వీలు చూసుకుని జిన్‌పింగ్ కూడా అమెరికాకు వస్తారని అన్నారు.

# భారీ వర్షాలకు నిండుకుండలా ప్రాజెక్టులు

### పులిచింతల రిజర్వాయర్ కు భారీ వరద నీరు

### శ్రీశైలం జలాశయానికి పెరిగిన వరద ఉధృతి

గుంటూరు,

ఆంధ్రప్రదేశ్ లో భారీ వర్షాలకు ప్రాజెక్టులు నిండుకుండలా మారాయి. పల్నాడు జిల్లాలోని పులిచింతల రిజర్వాయర్ కు భారీ వరద నీరు చేరుకుంది. దీంతో ప్రాజెక్ట్ 9 గేట్లు ఎత్తి నీటిని కిందికి విడుదల చేశారు. వరద ఇన్ ఫ్లో 5లక్షల వరుకు చేరే అవకాశం ఉన్నందున ముందుగానే దిగువకు 4.9లక్షల క్యూసెక్కులు నుంచి 5.5 లక్షల క్యూసెక్కుల వరకు నీటిని విడుదల చేసే అవకాశం ఉంది. దీని వలన ప్రకాశం బ్యారేజి నుంచి వరద నీటిని దిగువకు విడుదల చేయనున్నారు. లోతట్టు ప్రాంత లంక గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. శ్రీశైలం జలాశయానికి వరద నీరు కొనసాగుతుంది. దీంతో జలాశయం వద్ద సైరన్ మోగించి మృత్యకారులకు హెచ్చరికలను జారీ చేశారు.అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలంలోని రజాల గ్రామం దగ్గర శారదా నదికి గండి పడింది. దీంతో ఉధృతంగా ప్రవహిస్తున్న శారద నది అక్కడున్న వందల ఎకరాల్లో ఉన్న పంట భూములను నేలమట్టం చేసింది. శారద నది ఉధృతికి శంకరం దగ్గర 100 ఎకరాలు పంట పొలాలు నీట మునిగాయి. దీంతో హరిజాల గ్రామం పూర్తిగా వరద నీటిలో చిక్కుకున్నది. ప్రకాశం బ్యారేజి వద్ద ప్రస్తుతానికి ఇన్ ఎ÷–లో, ఔట్ ఎ÷–లో 2.74 లక్షల క్యూసెక్కులుగా ఉంది. ప్రకాశం బ్యారేజి వద్ద సాయంత్రానికి మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం ఉంది. వరద ఎ÷–లో 5 లక్షల క్యూసెక్కులు వరకు చేరే అవకాశం ఉండగా, క్రమంగా వరద తగ్గే అవకాశం ఉంది. లంక గ్రామ ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని, లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ పేర్కొన్నారు. నదిలో ప్రయాణం, ఈతకు వెళ్ళడం, చేపలు పట్టడం లాంటివి చేయరాదు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# ఓటర్ల జాబితా సవరణలు అవసరమే !

ఓటరు నమోదు ప్రక్రియలో లోపాలను సరిచేయడంలో కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికీ పక్కా ప్రణాళిక లు చేపట్టడం లేదు. ఆధార్ తరహాలో పర్మినెంట్ నంబర్ వచ్చేలా, మార్పులు చేర్పులు చేసుకునేలా వ్యవస్థను పటిష్టం చేయడం లేదు. సాంకేతికంగా ఇంతగా అభివృద్ది చెందిన దశలో ఇసి సాంకేతికతను అందిపుచ్చుకోవడం లేదు. బీహార్ల చేపట్టిన ఓటర్ల సవరణ సర్ తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. అయితే అందులో విపక్ష కాంగ్రెస్ పార్టీ కుట్రకోణం కూడా ఉంది. ఓట్లను తొలగిస్తే ప్రజలు తిరుగుబాటు చేయాలి. తమ ఓట్లు గల్లంతు అయ్యాయని చెప్పాలి. కానీ ఎక్కడా ఇలాంటి ఆరోపణలు రాలేదు. ఒకవేళ ఒకటిరెండుచోట్ల వచ్చినా, స్థానిక అధికారులను కలిసి వారు తమ ఓటును పునరుద్దరించుకున్నారు. పెద్ద మొత్తంలో ఓట్లు గల్లంతు అయినట్లుగా ..ఓట్ చోరీ గురించి ఆరోపణలు చేసి, అభాసుపాలయిన రాహుల్ గాంధీ ఎక్కడా ఓట్ల గల్లంతుపై ఒక్కటంటే ఒక్క అఫిడవిట్ దాఖలు చేయలేకపోయారు. సుప్రీం కూడా ఇదే సూచించింది. ఓట్లు గల్లంతయిన వివరాలను సమర్పించాలని కోరితే రాహుల్ ఇప్పటికీ ముందుకు రాలేకపోయారు. అంటే ఇందులో ప్రచారయావ తప్ప నిజాలు లేవని తెలుస్తోంది. ఈ క్రమంలో దేశంలోని మరికొన్ని రాష్ట్రాల్లో సర్ ప్రక్రియను కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది.

తొమ్మిది రాష్ట్రాలు, మూడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ చేపట్టనున్నట్లు భారత ఎన్నికల సంఘం ప్రకటించింది. దేశంలో చనిపోయిన వారి ఓట్లతో పాటు అక్రమంగా చొరబాటు ద్వారా వచ్చిన వారి ఓట్లను గుర్తించి తొలగిచాల్సిందే. ఇందులో ఎలాంటి రాజీపడాల్సిన అవసరం లేదు. మన ఓటర్ల జాబితాలో దేశ విద్రోహశక్తులు చేరి, మన ప్రజాస్వామ్యాన్ని పరిహాసం చేసే చర్యలు వ్యతిరేకించాల్సిందే. రోహింగ్యాలు. బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా వచ్చి తిష్టవేసిన వారి ఓట్లను నిర్ధాక్షిణ్యంగా తొలగించాల్సిందే. ఎన్నికల పక్రియకు రెండు నెలల ముందు బీహార్లో చేపట్టిన ఎస్ఐఆర్పై విమర్శలు వెల్లువెత్తడంతో అత్యున్నత న్యాయస్థానంలో పలు కేసులు దాఖలయ్యాయి. విచారణ చేపట్టారు. ఓట్ల తొలగింపు ఆధారాలు చూపుతూ అఫిడవిట్ దాఖలు చేయాలని విపక్షనేత రాహుల్కు సుప్రీం సూచించింది. అయితే దీనిపై ఆయన ఒక్క అఫిడవిట్ కూడా దాఖలు చేయలేదు. ప్రస్తుత దశలో వివిధ రాష్ట్రాల్లో 51 కోట్ల మందిపైగా ఓటర్ల వివరాలు నిగ్గుతేల్చే ఎస్ఐఆర్ను చేపట్టడం ప్రజాస్వామ్యం పట్ల నిబద్ధతను చాటుకోవడంగానే చూడాలి. ఈ వ్యవహారంలో రాజకీయ పార్టీలు తప్పుదోవ పట్టించే ప్రకటనలు మానాలి. స్థానిక సంస్థలకు, రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికలు జరుగుతున్న ప్రస్తుత తరుణంలో ఎస్ఐఆర్ చేపట్టవద్దని కేరళ శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించడం రాజకీయ దురుద్దేశంతో కూడుకున్నదే. ఇది ఓ రకంగా ఓఎన్నికల సంఘం విధుల్లో తలదూర్చడమే అవుతుంది. ఎవరు ఓటరో కాదో తేల్చుకునే బాధ్యత ఎన్నికల సంఘానిదే. ప్రసాజ్వామ్య వ్యవస్థలో ఓటర్ల జాబితాను ఎప్పటికప్పుడు సరిచేయడం అత్యవసరం. ప్రజలు తమ ఉపాధి, విద్య, ఉద్యోగం తదితర అవసరాల కోసం అనేక ప్రాంతాలకు వెళుతుంటారు. కొంతమంది చనిపోవడం, 18 ఏళ్లు నిండినవారు కొత్తగా నమోదు కావడం కూడా జరుగుతుంది. ఈ క్రమంలో ఓటర్ల జాబితా ఆధునీకరణ పక్రియ అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంగా, రాజకీయ పక్షపాత రహితంగా, అనుమానాలకు తావివ్వని విధంగా చేపట్టాల్సిందే. స్వేచ్ఛాయుత, నిష్పక్షపాతమైన ఎన్నికలు భారత రాజ్యాంగ మౌలిక వ్యవస్థకు మూలస్తంభం లాంటిది. వాటిని నిర్వహించే ఎన్నికల కమిషన్ ఈ వ్యవస్థను బలోపేతం చేస్తూ పోవాల్సిందే. అయితే శేషన్ లాంటి వారు ఎన్నికల కమిషనర్గా ఉన్న సమయంలో పారదర్శక ఎన్నికలకు అవకాశం ఏర్పడింది. ఆ తరవాత ఎన్నికల కమిషనర్లుగా వచ్చిన వారెవ్వరూ శేషన్ అడుగుజాడల్లో నడవలేదు. ప్రధాని, ప్రతిపక్ష నేత, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తితో కూడిన కమిటీ ఎన్నికల కమిషనర్ల నియామకాలను చేపట్టే విధానాన్ని మోడీ ప్రభుత్వం మార్పు చేసింది. సిజెఐని తొలగించి, ఆ స్థానంలో సీనియర్ కేబినెట్ మంత్రిని సభ్యుడిగా చేర్చింది. ఈ విధానం సరికాదని, ఎన్నికల కమిషనర్ల నియామకంలో అధికార పార్టీకి అనుచితమైన అధికారం ఉండకూడదని ఇచ్చిన సుప్రీంకోర్టు తీర్పును పక్కనపెడుతూ పార్లమెంటులో చట్టం చేసింది. బీహార్ ఎస్ఐఆర్ పక్రియపై సుప్రీంకోర్టు తుది తీర్పు ఇవ్వనే లేదు. ప్రస్తుత పరిస్థితుల్లో తాజాగా దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్ చేపట్టడం వల్ల కొందరికి అనుమానాలు రావచ్చు. కానీ ఓటర్ల జాబితాలను



నవీకరించుకోవాలన్న సంకల్పాన్ని నిలదీయలేం. కేరళ, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ తదితర రాష్ట్రాల్లో ఏవైనా అభ్యంతరాలను పక్కన పెడితే నిలదీయాలి. అర్హులైన వారి ఓట్లు గల్లంతయితే అడగాలి. అంతేగానీ ప్రక్రియను చేపట్టడాన్ని నిలదీయడం లేదా బహిష్కరించడం ఫెడరలిజానికి గొడ్డలిపెట్టు. ప్రజాస్వామ్యానికి ఏమాత్రం శ్రేయస్కరం కాదు. సర్ ప్రక్రియ సక్రమంగా సాగడానికి, పారదర్శకంగా జరగడానికి ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు తోడ్పాటును అందించాలి.

## వేతనాల చెల్లింపుపై ఆర్థికశాఖ కీలక నిర్ణయం

### పోర్టల్లో వివరాలు నమోదు చేస్తేనే జీతాల చెల్లింపు

**హైదరాబాద్,**

తెలంగాణలో ఉద్యోగుల వేతనాల చెల్లింపుపై ఆర్థికశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. మంత్రివర్గ నిర్ణయానికి అనుగుణంగా ఉద్యోగులు, సిబ్బంది కచ్చితంగా ఆర్థికశాఖ నిర్వహణ పోర్టల్ (ఐఎఫ్ఎంఐఎస్)కు ఆధార్ లింక్ చేయాల్సిందేనని ఆదేశించింది. ఈ అర్ధరాత్రి వరకు అందరూ ఆధార్ లింక్ చేయాలని స్పష్టం చేసింది. లేదంటే వేతనాలు నిలిచిపోతాయని స్పష్టం చేసింది. అన్ని శాఖల్లో కలిపి శాశ్వత, తాత్కాలిక ఉద్యోగులు మొత్తం 10.14 లక్షల మంది ఉన్నారు. వీరందరి పేర్లు, హోదా, ఆధార్, ఫోన్ నంబర్లు తదితర వివరాలన్నీ ప్రతి నెల 10 వరకు ఆర్థికశాఖ నిర్వహణ పోర్టల్ లో నమోదు చేయాలని గత నెలలో ఉత్తర్వులు జారీ చేసింది. కానీ ఈ నెల 16 వరకు సగం మంది వివరాలు కూడా నమోదు చేయలేదు. ఈ క్రమంలో వివరాలివ్వనివారి జీతాల బిల్లులు ఈ నెలలో ఆమోదించేది లేదని ఆర్థికశాఖ హెచ్చరించింది. ఉద్యోగుల సమగ్ర వివరాలన్నీ లేకపోవడంతో కొన్నిచోట్ల అక్రమాలు జరుగుతున్నాయని ప్రభుత్వానికి ఫిర్యాదులందుతున్నాయి. కొన్ని కార్యాలయాల్లో తాత్కాలిక ఉద్యోగులు మానేసినా, అనధికారికంగా సుదీర్ఘ సెలవులో వెళ్లినా వారి పేర్లతో వేతనాలు డ్రా చేస్తున్నారని విమర్శలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో పేరు, ఆధార్, సెల్ నంబర్లతో పోల్చిచూస్తే ఎంత మంది ఉద్యోగులు ఉన్నారనే స్పష్టమైన వివరాలు అందుతాయని భావించి వివరాలు పంపాలని కోరగా పలు కార్యాలయాలు స్పందించడం లేదు. ఈ క్రమంలో మరోమారు ఆర్థిక శాఖ గట్టి హెచ్చరికలు జారీ చేసింది.

## రక్తదానం అలవర్చుకోవాలి: ఎస్పీ

**రాయచోటి,**

:రక్తదానం అందరూ అలవాటు చేసుకోవాలని, ప్రమాద సమయంలో ఇది ఎందరికో ప్రాణాధారంగా నిలుస్తుందని జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి అన్నారు. ప్రతి ఒక్కరూ రక్తదానం అలవర్చుకోవాలన్నారు. అన్నమయ్య జిల్లా పోలీసు కార్యాలయం ప్రాంగణంలో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమాల్లో భాగంగా శనివారం మెగా వైద్య శిబిరం నిర్వహించారు. జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి వైద్యాధికారులతో కలిసి శిబిరాన్ని ప్రారంభించారు. జిల్లాలోని పోలీసులు, అధికారులు వైద్య పరీక్షలు చేయించుకుని అవసరమైన మందులను ఉచితంగా పొందారు. రక్తదాన శిబిరంలో జిల్లా ఎస్పీ ధీరజ్, రాజంపేట ఎస్పీ మనోజ్ రామ్నాథ్ హెగ్డే, మదనపల్లి డీఎస్పీ మహేంద్ర, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసులు రక్తదానం చేశారు. ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని ఎస్పీ తెలిపారు. ఇది నిరంతర ప్రక్రియ అన్నారు. ప్రతి ఒక్కరూ ఏదో ఒకరోజు రక్తం దానం చేయాలన్నారు.

## లారీని వెనకనుంచి ఢీకొన్న ఆర్టీసీ బస్సు

**పల్నాడు,**

రాష్ట్రంలో మరో బస్సు ప్రమాదం చోటుచేసుకుంది. పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం శ్రీనగర్ వద్ద బస్సు ప్రమాదం జరిగింది. ముందు వెళ్తున్న లారీని ఆర్టీసీ బస్సు వెనుక నుంచి ఢీకొట్టింది. ప్రమాదంలో బస్సు డ్రైవర్ సహా ఐదుగురు ప్రయాణికులు గాయపడ్డారు. క్షతగాత్రులను దాచేపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మిర్యాలగూడ డిపోకు చెందిన పల్లె వెలుగు బస్సు దాచేపల్లికి వెళ్తుండగా ప్రమాదం జరిగింది.

## అంబులెన్సుల నిర్వహణ కూడా సొంతవారికేనా

**అమరావతి,**

108, 104ల నిర్వహణ కాంట్రాక్టును టీడీపీ నేతకు కట్టబెట్టటంపై కూటమి ప్రభుత్వంపై మాజీ మంత్రి విడదల రజని మండిపడ్డారు. ఎలాంటి అనుభవం లేని సంస్థకు ప్రజల ప్రాణాలు కాపాడే అంబులెన్స్ల బాధ్యత అప్పగిస్తారా అంటూ ఎక్స్ వేదికగా విడుదల రజిని నిలదీశారు. 108, 104లను కూడా టీడీపీ నేతలు ఆదాయ వనరుగా మార్చుకోవటం దారుణమన్నారు. తమ సంపదను పెంచుకోవటానికి ఆంధ్రుల లైఫ్ లైన్ లాంటి 108, 104లను వాడుకుంటున్నారంటూ విడుదల రజిని దుయ్యబట్టారు. 'వైఎస్సార్సీపీ హయాంలో ఆ అంబులెన్సుల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాం. కానీ టీడీపీ ప్రభుత్వం వాటిని తమ సంపాదన కోసం వాడుకుంటోంది. వైఎస్సార్సీపీ ప్రభుత్వ కాలంలో అనేక కొత్త అంబులెన్సులను తెచ్చాం. సాంకేతికంగా కూడా వాటిని మరింత అభివృద్ధి చేసి 24ॉ7 అందుబాటులో ఉంచాం. ప్రజల ఆరోగ్యం కోసం ఎన్నో మేళ్లు చేశాం. ఆ అంబులెన్సుల ద్వారా పల్లెలు, పట్టణాల్లోని ప్రజలకు అత్యసవర పరిస్థితుల సమయంలో ప్రాణాలు కాపాడటానికి వీలయింది. ఇప్పుడు టీడీపీ కూటమి ప్రభుత్వం ఆ అంబులెన్సుల కాంట్రాక్టును భవ్య హెల్త్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్కు అప్పగించారు

## ప్రజాసమస్యలను గాలికి వదిలేసిన కూటమి

**అమరావతి,**

సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికి వదిలేసిందని, రాష్ట్రంలో పాలన పూర్తిగా గాడి తప్పిందని వైఎస్సార్సీపీ ప్రధాన కార్యదర్శి, అధికార ప్రతినిధి జూపూడి ప్రభాకరరావు మండిపడ్డారు. తాడేపల్లిలోని ఆ పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు బాటలోనే మంత్రులు పయనిస్తున్నారని, ప్రజల గురించి ఆలోచించడం మానేసి తమ జేబులు నింపుకునే కార్యక్రమంలో వారు బిజీగా ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకవైపు శాంతిభద్రతలు నిర్వీర్యమయ్యాయి.. మరో వైపు ప్రజారోగ్యం పడకేసింది, ఇంకోవైపు ప్రకృతి వైఫరీత్యాలతో రైతులు కుదేలవుతున్నారని, అయినా కూడా ఈ ప్రభుత్వానికి చీమకుట్టినట్లుగా కూడా అనిపించడం లేదని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ప్రభుత్వం అనేది కుప్పకూలి పోయింది. మోస్ట్ సీనియర్ అంటూ డబ్బాలు కొట్టుకునే చంద్రబాబు అత్యంత దారుణమైన, దుర్మార్గ పాలన సాగిస్తున్నాడు. సమకాలీన రాజకీయాల్లో ఇంతటి దరిద్రమైన పరిపాలనను ప్రజలెవ్వరూ చూసి ఉండరు. ఈ ప్రభుత్వంలో జనానికి జ్వరాలు వస్తే నేనేం చేయాలని ఒక మంత్రి అంటారు, లా అండర్ ఆర్డర్ లేదంటే.. మరొక మంత్రి నేనేమైనా లాఠీ పట్టుకోవాలా? తుపాకీ పట్టుకోవాలా? అని మండిపడతారు. అన్ని సమస్యలూ మా శాఖలోనే వచ్చేశాయి, మేమే చేయలేకపోతున్నామని మరొక మంత్రి అంటాడు. డబ్బుల్లేవు... మేం మెడికల్ కాలేజీలు ఎలా కట్టాలి? అని మరొక మంత్రి మాట్లాడతాడు. మంత్రులే ఇలా మాట్లాడితే ఇక ప్రజల సమస్యలను కింది స్థాయిలో పట్టించుకునే వారు ఎవరూ? ఎవరికైనా బాధ్యత అనేది ఉందా? మంత్రులు ఇలా మాట్లాడుతున్నారంటే.. ఇవి వారి మాటలుగా మనం చూడాల్సిన అవసరంలేదు. ఆయా సందర్భాల్లో ముఖ్యమంత్రి ఇంటర్నెల్గా ఏం మాట్లాడుతున్నాడో? ఆ మాటలే వీరి నోటినుంచి కూడా వస్తున్నాయి. ఇలా వ్యవస్థలను చంద్రబాబు పూర్తిగా గాలికి వదిలేశారని అన్నారు. ఒక వైపు పీహెచ్సీ డాక్టర్ల ఆందోళనతో గ్రామస్థాయిలో వైద్య సేవలు కుటుంపడ్డాయి. మరోవైపు ఆరోగ్య శ్రీ బకాయిలతో, నెట్వర్క్ ఆసుపత్రులు వైద్యసేవలు నిలిపివేయడంతో పేదరోగుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. లక్షల మంది ప్రాణాలతో ఈ ప్రభుత్వం చెలగాటం ఆడుతోంది. ఇంకోవైపు ఆస్పత్రుల్లో దూదికి కూడా దిక్కు లేకుండా పోయింది. మరోవైపు విలేజ్ క్లినిక్స్ను నిర్వీర్యం చేశారు. ప్రజలకు అత్యంత అవసరమైన ఒక్క ఆరోగ్య రంగంలోనే ప్రస్తుతం ఇన్నిరకాల సమస్యలు ఉన్నాయి. వీటిని సత్వరం పరిష్కరించాల్సిన మంత్రి ఎదురుదాడి చేస్తున్నాడు. హేళనగా మాట్లాడుతున్నాడు. రాజకీయం చేస్తున్నాడు. కాని ప్రజలకు వైద్య సేవలను అందించడంలో మాత్రం శ్రద్ధచూడంలేదు. పౌరుల ప్రాణాలు రక్షించలేని ఈ ప్రభుత్వాన్ని ఏమంటారు? అలాంటి పనికిమాలిన ప్రభుత్వంగా మార్చిన ముఖ్యమంత్రిని, ఆయన మంత్రులను ఏమంటారని ప్రశ్నించారు. రెడ్ బుక్ రాజ్యాంగం పేరు చెప్పి? పొలిటికల్ గవర్నెన్స్ పేరు చెప్పి, వీధికో రౌడీని, అరాచకవాదిని తయారు చేశారు. మొన్న తునిలో ఘటన చూసినా.. మరో చోట చూసినా.. దీనికి కారణం ఈ రెడ్ బుక్ రాజ్యాంగం, పొలిటికల్ గవర్నెన్సే. ఇందులో ఎవరో ఒకర్ని పట్టుకుని, లేపేసి, ఖబడ్దార్ అంటూ ప్రచారంచేసుకుని, చేతులు దులుపుకుంటున్నారు. మరి మిగతా వారి సంగతి ఏంటి? లా అండ్ ఆర్డర్ సక్రమంగా నిర్వహించలేని ఈ ప్రభుత్వాన్ని ఏమంటారు? ఈ రాష్ట్రంలో విచ్చలవిడిగా నడుస్తున్న పేకాట శిబిరాలు, సివిల్ పంచాయతీలపై డిప్యూటీ సీఎం నేరుగా డీజీపీకి కంప్లైంట్ చేశాడు. అంటే ఈ రాష్ట్రంలో పరిస్థితి ఎలా ఉందో దీనికి నిదర్శనం. పైగా ఈ రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ తమ ప్రాంతంలో పేకాట సర్వసాధారణమే అంటూ సమర్థించుకోవడాన్ని ఏమనుకోవాలి? ఈ రాష్ట్రంలో పేకాట క్లబ్బులు, లిక్కర్ షాపుల అభివృద్ధి తప్ప మరేమీ జరగలేదు. నేరుగా మీ ప్రభుత్వంలో ఉన్న ఒక డిప్యూటీ సీఎం పేకాట క్లబ్బులు నడుస్తున్నాయి, వాటిని అడ్డుకోలేకపోతున్నారని ఏకంగా డీజీపీకి ఫిర్యాదు చేస్తే.. సీఎంగా చంద్రబాబు తల ఎక్కడపెట్టుకోవాలన్నారు. మరోవైపు తిరువూరులో తెలుగుదేశం పార్టీకి చెందిన ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ఏకంగా ఎంపీ కేశినేని చిన్ని అక్రమంగా మైనింగ్ చేస్తున్నాడని, ఇసుక ఎత్తుకు పోతున్నారని, డబ్బులు పంచి కౌన్సిలర్లను కొనుగోలు చేశారని ఏకంగా పెద్ద అవినీతి బాగోతం బయటపెట్టారు. తన అసెంబ్లీ సీటు కోసం కోట్ల రూపాయలు ఇచ్చానంటూ సాక్ష్యాలు చూపించాడు. ఇంత బాగోతం బయటపెట్టినా? ప్రభుత్వం ఏమీ జరగనట్టు ఉందన్నారు. ాష్ట్ర ముఖ్యమంత్రి విమాన మెక్కి దుబాయ్ పోతారు. మరొక షాడో సీఎం నారా లోకేష్ విమానమెక్కి సూటు, బూటు వేసుకుని ఆస్ట్రేలియాలో తిరుగుతాడు. ఇంకొకరు డిప్యూటీ సీఎంగా ఉండి కూడా ఎక్కడున్నాడో తెలియదు. భారీ వర్షాల వల్ల పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఖరీఫ్ సీజన్ చివరది దశకు వచ్చిన వరి దెబ్బతింది. పత్తిరైతులు నిండా మునిగారు. ఉల్లిరైతులు ఏడుస్తున్నారు. ఇలా ప్రతి చోటా ఇవే ఇబ్బందులు. రబీ సీజన్కు విత్తన సరఫరాపై ఇప్పటివరకూ ఉలుకూ పలుకూ లేదు. మరోవైపు ప్రతివారం అల్పపీడనమో, వాయుగుండమో వస్తోంది, ఇంకోవైపు తుపాను రాబోతోంది. ఇలాంటి అత్యంత ముఖ్యమైన అంశాల్లో ప్రభుత్వం ఏంచేస్తోంది? అసలు వ్యవసాయశాఖ మంత్రి పనిచేస్తున్నారా? అని నిలదీసారు. చంద్రబాబు తానేదో పెద్ద విజనరీనంటూ, రాష్ట్రాన్ని పరుగులు పెట్టిస్తానని చెప్పుకుంటూ గతంలో మేం అమలు చేసిన అన్ని విధానాలన్నింటినీ ఆపేశారు. ఉచిత పంటల బీమా రద్దుచేశారు. ఆర్బీకేలు నిర్వీర్యం చేశారు. సున్నా వడ్డీ పంటరుణాలు నిలిపేశారు. ఆయన కొత్తగా ఏమీ చేయడం లేదు సరికదా? సరైన గిట్టుబాటు ధరలు ఇవ్వకుండా రైతుల గొంతు కోశారు. వందలమంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. కర్నూలు బస్సు దగ్ధం ఘటనకు కారణమైన బైక్ ను నడిపిన యువకుడు ప్రమాదానికి ముందు ఆ ప్రాంతంలోని బెల్ట్ షాప్లో అర్ధరాత్రి మద్యం సేవించి, బైక్ నడపడం వల్లే ఈ దుర్ఘటన జరిగినట్లు వార్తలు వస్తున్నాయి. అర్ధరాత్రి వరకు బెల్ట్షాప్ల్లో మద్యం విక్రయాలు జరుపుతుండటం వల్ల నేడు ఒక భయంకరమైన ప్రమాదానికి కారణమైందనే ప్రశ్నలకు ఈ ప్రభుత్వం సమాధానం చెప్పాలని జూపూడి అన్నారు.

## తిరుమలలో ఎడతెరిపిలేకుండా వర్షం

**తిరుపతి,**

అల్పపీడన ప్రభావంతో రాష్ట్రంలో ఇప్పటికే విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. తిరుమలలో వారం రోజులుగా ఎడతెరిపి ఇవ్వకుండా కురుస్తున్న వర్షాలతో భక్తులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. మరోవైపు.. జలాశయాలలో భారీగా నీరు వచ్చి చేరుతోంది. ఇప్పటికే గోగర్భం డ్యామ్ నిండిపోవడంతో అధికారులు గేట్లు ఎత్తేశారు. ముంపు ముప్పు దృష్ట్యా.. లోతట్టు ప్రాంతాల గ్రామాలను అప్రమత్తం చేశారు. ఇదిలావుంటే తిరుమలలో భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. శ్రీవారి దర్శనానికి 20 కంపార్టుమెంట్లో భక్తులు వేచి ఉన్నారు. సర్వదర్శనానికి 12 గంటలు, ప్రత్యేక దర్శనానికి 5 గంటల సమయం పడుతోంది. నిన్న(శుక్రవారం) శ్రీవారిని దర్శించుకున్న భక్తుల సంఖ్య 71,110గా ఉంది. తలనీలాలు సమర్పించిన భక్తులు 25,695 మంది. శ్రీవారి హుండీ ఆదాయం రూ.4.89 కోట్లు. ఆగ్నేయ బంగాళాఖాతంలో రేపు తీవ్ర వాయుగుండంగా బలపడనుంది. జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. అలాగే.. ప్రకాశం, నెల్లూరు,తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు, మిగతా జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురవొచ్చని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు.

## తణుకు జైలును పరిశీలించిన న్యాయమూర్తి

**ఏలూరు,**

చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని తణుకు నాలుగో అదనపు జిల్లా న్యాయమూర్తి డి. సత్యవతి పేర్కొన్నారు. అప్పుడే నేరాలు చేసే వారు భయపడతారని అన్నారు. శనివారం ఆమె తణుకు సబ్ జైలును ఆకస్మికంగా సందర్శించారు. రిమాండ్ ఖైదీలకు అందుతున్న ఆహార, వసతి, వైద్య సదుపాయాలతో పాటు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. చట్టం ఎవరికి చుట్టం కాదని, తప్పు చేసిన ప్రతి ఒక్కరూ శిక్షకు అర్హులన్నారు. ప్రతి ఒక్కరు సత్ప్రవర్తన కలిగి సమాజంలో గౌరవంగా జీవించాలన్నారు. ఎవరికైనా న్యాయవాది పెట్టుకునే స్తోమత లేకపోతే మండల న్యాయ సేవల కమిటీ ద్వారా ఉచిత న్యాయ సేవలు అందిస్తారని పేర్కొన్నారు. ఆమె వెంట తణుకు రెండో అదనపు జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ కె. కృష్ణవేణి ఉన్నారు.

## గంజాయి రవాణా చేస్తున్న తమిళవాసుల అరెస్ట్

**అనకాపల్లి,**

గంజాయి అరికట్టేందుకు ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నా.కొత్త మార్గాల్లో రవాణా చేస్తూనే ఉన్నారు. కొత్త ఎత్తులు వేస్తూనే ఉన్నారు. తాజాగా ప్యాకెట్ల రూపంలో గంజాయి రవాణా చేస్తున్న తమిళనాడుకు చెందిన ఇద్దరు వ్యక్తులను అనకాపల్లి పట్టణ పోలీసులు శనివారం అరెస్టు చేశారు. అనకాపల్లిలోని ఓ గుర్తు తెలియని వ్యక్తి నుంచి 10 కేజీల గంజాయిని కొనుగోలు చేసిన నిందితులు.. బ్యాగులో పెట్టుకొని రవాణా చేస్తుండగా పోలీసులు తనిఖీల్లో పట్టుబడ్డారు. ఇద్దరు నిందితులు శంకర్, అరవింద్ను అదుపులోకి తీసుకున్న పోలీసులు.. వారి వద్ద నుంచి పది కేజీల గంజాయి ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు పట్టణ పోలీసులు తెలిపారు. గంజాయి రవాణా చేసినా, అమ్మిన ఆకఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు.

## ఛత్తీస్ఘడ్లో మావోయిస్టుల దుశ్చర్య

### ఇన్ఫార్మర్ల నెపంతో ఇద్దరు యువకుల హత్య

**రాయ్పూర్,**

ఓవైపు లొంగుబాట్లు మరోవైపు, మావోల ఏరివేత జరగుతున్నా వారు తమ ఉనికి చాటుకునే ప్రయత్నాల్లో ఉన్నారు. స్థానికుల్లో భయాందోళన సృష్టిస్తున్నారు. తాజాగా ఛత్తీస్గఢ్లోని బీజాపూర్లో ఇన్ఫార్మర్ నెపంతో ఇద్దరి వ్యక్తులను మావోయిస్టులు దారుణంగా హత్య చేశారు. శుక్రవారం రాత్రి ఉసూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని నేల కాంకేర్ గ్రామానికి చెందిన రవి కట్టం (25), తిరుపతి సోడి (38) లను ఎత్తుకెళ్లిన మావోయిస్టులు..ప్రజాకోర్టు నిర్వహించి హత్య చేశారు. వీరు పోలీస్ ఇన్ఫార్మర్లుగా పనిచేస్తున్నారని, అందుకే హతమార్చామని చెప్పారు. దీనిపై సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాలను పరిశీలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. మావోలు లొంగిపోవాలని, హింసకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు.

## డ్రగ్స్పై యువతలో పోలీసుల చైతన్యం

**భద్రాచలం,**

అశ్వారావుపేట పట్టణంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్బంధ తనిఖీలు చేపట్టారు. 'చైతన్యం- డ్రగ్స్ పై యుద్ధం' అనే కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం నిర్బంధ తనిఖీలు నిర్వహించారు. సోదాల్లో దస్త్రాలు లేని 70 ద్విచక్ర వాహనాలు, 4 ఆటోలు, 4 కార్లు, 6 ట్రాక్టర్లు, రెండు లారీలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వాహనాలకు సంబంధించిన అన్ని దస్త్రాలతోపాటు వాహనాలను నడిపే వారికి డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలని సీఐ సూచించారు. మైనర్లకు వాహనాలు ఇస్తే పోలీస్ శాఖ తీసుకునే చర్యలకు తల్లిదండ్రులే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు. అనంతరం స్థానిక ప్రజలకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. అమ్మకం, వాడకం రెండూ నిషేధమని హెచ్చరించారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# స్పోర్ట్స్



## టీ20లో ఆసక్తికర ఘటన

బంగ్లాదేశ్ వర్సెస్ వెస్టిండీస్ మధ్య జరిగిన తొలి టీ20లో ఆసక్తికర ఘటన చోటు చేసుకుంది. బంగ్లాదేశ్ బ్యాటర్ టస్కిన్ అహ్మద్ భారీ సిక్సర్ బాదాగా అంపైర్ ఔటిచ్చాడు. దాంతో అంతా అవాక్కయ్యారు. కానీ బ్యాటర్ హిట్ వికెట్ అయ్యాడని తెలిసి నోరెళ్లబెట్టారు. సోమవారం జరిగిన తొలి టీ20లో ఈ ఘటన చోటు చేసుకుంది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. షై హోప్ హిట్‌వికెట్‌తో బంగ్లాదేశ్ ఇన్నింగ్స్ ముగియగా.. వెస్టిండీస్ 16 పరుగుల తేడాతో గెలుపొందింది. రొమారియో షెఫర్డ్ వేసిన ఆఖరి ఓవర్ నాలుగో బంతిని టస్కిన్ అహ్మద్ భారీ సిక్సర్ బాదాడు. కానీ ఈ షాట్ ఆడే క్రమంలో స్టంప్స్‌ను తొక్కేసాడు. దాంతో అంపైర్ ఔటవ్వగా.. టస్కిన్ అహ్మద్ నవ్వుకుంటూ వెళ్లిపోయాడు.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్లకు 165 పరుగులు చేసింది. అలిక్ అథనాజే(34), బ్రాండన్ కింగ్(33), షైహోప్(46 నాటౌట్), రోవ్‌మన్ పోవెల్(44 నాటౌట్) రాణించారు. బంగ్లాదేశ్ బౌలర్లలో టస్కిన్ అహ్మద్(2/36) రెండు వికెట్లు తీయగా.. రిషద్ హొస్సేన్ ఒక వికెట్ పడగొట్టాడు. అనంతరం బంగ్లాదేశ్ 19.4 ఓవర్లలో 149 పరుగులకు ఆలౌటైంది. తంజిమ్ హసన్ సకీబ్(27 బంతుల్లో 3 ఫోర్లతో 33), టౌహిద్ హృదయ్(28) రాణించినా ఫలితం లేకపోయింది. బంగ్లాదేశ్ బౌలర్లలో జైడన్ సీల్స్, జాసన్ హోల్డర్ మూడేసి వికెట్లు తీయగా.. అకీల్ హొస్సేన్ రెండు వికెట్లు పడగొట్టాడు. ఖారీ పిర్రే, రొమారియో షెఫర్డ్ తలో వికెట్ తీసారు.

## టీ20 సిరీస్ ఫ్రీగా చూడండిలా..

ఆస్ట్రేలియాతో మూడు వన్డేల సిరీస్‌ను 2-1తో కోల్పోయిన టీమిండియా ఐదు టీ20ల సిరీస్ కోసం సిద్దమైంది. బుధవారం కాన్‌బెర్రా వేదికగా జరగనున్న తొలి టీ20తో ఈ సిరీస్‌కు తెరలేవనుంది. సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలోనే టీమిండియా తమ అదృష్టాన్ని పరీక్షించుకోనుంది. గతేడాదిగా టీ20ల్లో అద్భుత ప్రదర్శన కనబరుస్తున్న టీమిండియా.. ఆసీస్ గడ్డపై అదే జోరును కొనసాగించాలనుకుంటుంది. మరోవైపు వరల్డ్ ఛాంపియన్ ఇండియాను టీ20 సిరీస్‌లో కూడా ఓడించి సత్తా చాటాలని ఆసీస్ భావిస్తోంది. దాంతో ఈ సిరీస్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది.ఈ ఐదు టీ20ల సిరీస్‌కు స్టార్ స్పోర్ట్స్ నెట్ వర్క్, ఓటీటీ ఫ్లాట్ ఫామ్ జియో హాట్ స్టార్ అధికారిక బ్రాడ్‌కాస్టర్స్ వ్యవహరిస్తున్నాయి. అయితే ఈ రెండు వేదికల్లో మ్యాచ్‌లు చూడాలంటే డబ్బులు చెల్లించి సబ్‌స్క్రిప్షన్ తీసుకోవాలి. జియో మొబైల్ యూజర్లు మాత్రం ప్రత్యేక రిఛార్జి ప్లాన్స్‌తో జియో హాట్ స్టార్ సబ్‌స్క్రిప్షన్‌ను ఉచితంగా పొందవచ్చు. ఈ మ్యాచ్‌లు దూరదర్శన్(డీడీ) స్పోర్ట్స్ ఛానెల్‌లో ఉచితంగా ప్రసారం కానున్నాయి. కానీ కేబుల్, డీటీహెచ్ సర్వీసుల్లో మాత్రం ఫ్రీగా రాదు. భూ ఆదారిత నెట్ వర్క్ కనెక్షన్లలో మాత్రమే డీడీ స్పోర్ట్స్ ఫ్రీగా రానుంది.

ఆస్ట్రేలియా పర్యటనకు ఎంపికైన భారత టీ20 జట్టు:
సూర్యకుమార్ యాదవ్(కెప్టెన్), అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్(వైస్ కెప్టెన్), తిలక్ వర్మ, నితీష్ కుమార్ రెడ్డి, శివమ్ దూబే, అక్షర్ పటేల్, జితేష్ శర్మ(కీపర్), వరుణ్ చక్రవర్తి, జస్‌ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రాణా, సంజూ శాంసన్(కీపర్), రింకూ సింగ్, వాషింగ్టన్ సుందర్.

## సూర్య పేలవ ఫామ్‌పై ఆందోళన అవసరం లేదు

### సూర్యకుమార్ యాదవ్‌కు అండగా గౌతమ్ గంభీర్

టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌కు హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ అండగా నిలిచాడు. సూర్య పేలవ ఫామ్‌పై ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నాడు. దూకుడుగా ఆడాలనేది జట్టు నిర్ణయమని, ఆ ప్రయత్నంలోనే సూర్య విఫలమవుతున్నాడని వివరణ ఇచ్చాడు. ఈ ఏడాది 11 టీ20లు ఆడిన సూర్యకుమార్ యాదవ్ 11.11 సగటుతో 100 పరుగులు మాత్రమే చేశాడు. గత 7 మ్యాచ్‌ల్లో సూర్య 72 పరుగులు మాత్రమే చేయగలిగాడు. దుబాయ్ వేదికగా జరిగిన ఆసియా కప్ 2025లో టీమిండియా విజేతగా నిలిచినా.. బ్యాటర్‌గా సూర్య నిరాశపర్చాడు. ఈ క్రమంలోనే అతనిపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.సూర్యకుమార్ యాదవ్ మునపటిలా ఆడలేకపోతున్నాడని, జట్టుకు భారంగా మారాడనే కామెంట్లు వినిపిస్తున్నాయి. కెప్టెన్సీ లేకుంటే సూర్యకు తుది జట్టులో చోటు దక్కేది కాదనే అభిప్రాయం కూడా వ్యక్తమైంది. ఆస్ట్రేలియాతో ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా బుధవారం కాన్‌బెర్రా వేదికగా తొలి మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్ నేపథ్యంలో సూర్య ఫామ్‌పై హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ స్పందించాడు. ఈ సిరీస్‌లో తప్పకుండా సూర్య రాణిస్తాడని ధీమా వ్యక్తం చేశాడు.'నిజాయితీగా చెప్పాలంటే సూర్య బ్యాటింగ్ ఫామ్‌పై నాకు ఎలాంటి ఆందోళన లేదు. ఎందుకంటే దూకుడైన బ్యాటింగ్ అప్రోచ్‌ను కొనసాగించాలని మేం జట్టుగా నిర్ణయించుకున్నాం. ఈ అప్రోచ్‌ను అనుసరించినప్పుడు వైఫల్యాలు కూడా ఎదురవుతాయి. 30 బంతుల్లో 40 పరుగులు చేయడం సూర్యకు పెద్ద కష్టం. అలా చేసి విమర్శల నుంచి తప్పించుకోవచ్చు. కానీ మేం అలా చేయలనుకోవడం లేదు. వ్యక్తిగత ప్రదర్శనల కన్నా జట్టు విజయానికే ప్రాధాన్యత ఇస్తున్నాం.దూకుడుగా ఆడి వైఫల్యం ఎదురైనా అంగీకరించాలని కలిసికట్టుగా నిర్ణయించాం. ఆసియా కప్‌లో అభిషేక్ అద్భుతంగా ఆడాడు. అతను ఇదే జోరును ఆస్ట్రేలియాతో సిరీస్‌లోనూ కొనసాగించాలని ఆశిస్తున్నాం. సూర్య కూడా టచ్‌లోకి వస్తే అతను మరింత బాధ్యత తీసుకుంటాడు. సూర్య గొప్ప వ్యక్తి. మంచి మనుషులే మెరుగైన నాయకులవుతారు. ఈ జట్టు తనది. ఆటను గమనించి అతనికి సరైన సలహాలు ఇవ్వడమే కోచ్‌గా నా పని.'అని గంభీర్ చెప్పుకొచ్చాడు. ఆస్ట్రేలియాతో టీ20 సిరీస్ తనకు మరో పెద్ద సవాల్ అని గంభీర్ ఇన్‌స్టాలో పేర్కొన్నాడు.

## భారత్ - ఆసీస్ టీ20 సిరీస్

### ప్రధాన ఆకర్షణగా నిలవనున్న అభిషేక్, హెడ్

భారత్ - ఆస్ట్రేలియా మధ్య ఐదు మ్యాచ్‌ల టీ 20 సిరీస్ అక్టోబర్ 29 నుంచి ప్రారంభం కానుంది. కాన్‌బెర్రా వేదికగా తొలి మ్యాచ్ జరగనుంది. యువ సంచలనం అభిషేక్ శర్మ, ఆసీస్ ఓపెనర్ ట్రావిస్ హెడ్ ఈ సిరీస్‌లో ప్రధాన ఆకర్షణగా నిలవనున్నారు. వీరిద్దరూ ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తరపున అద్భుత ప్రదర్శన చేశారు. మిచెల్ మార్ష్, టిమ్ డేవిడ్ వంటి ఆటగాళ్ల ప్రదర్శన కూడా ఆసక్తికరంగా ఉంటుంది.ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ఆడేందుకు భారత్ - ఆస్ట్రేలియా జట్లు సిద్ధమయ్యాయి. వన్డే సిరీస్‌తో ఆస్ట్రేలియా ఫ్యాన్స్‌తో పాటు భారత అభిమానులకు కూడా ఓ మంచి బ్రేక్‌ఫాస్ట్ అందించిన ఆసీస్ - ఇండియా జట్లు.. టీ20లతో ఫుల్ మీల్స్ అందించేందుకు సిద్ధమయ్యాయి. అక్టోబర్ 29 నుంచి ప్రారంభమయ్యే ఈ సిరీస్ నవంబర్ 8తో ముగియనుంది. ఈ టీ20 సిరీస్‌లో టీమిండియా నుంచి అభిషేక్ శర్మ, ఆస్ట్రేలియా నుంచి ట్రావిస్ హెడ్ ఫేవరెట్‌గా బరిలోకి దిగనున్నారు. అక్టోబర్ 29న భారత్ - ఆస్ట్రేలియా మధ్య తొలి టీ20 మ్యాచ్ జరగనుంది. కాన్‌బెర్రా వేదికగా మొదటి మ్యాచ్ ప్రారంభం కానుంది. ఇక రెండో మ్యాచ్ అక్టోబర్ 31న మెల్‌బోర్న్ వేదికగా సాగనుంది. మూడో మ్యాచ్‌లో హోబర్ట్‌లోని బిలీవర్ ఒవల్ మైదానం వేదికగా నవంబర్ 2న, నాలుగో మ్యాచ్ గోల్డ్ కోస్ట్‌లోని బెల్ పిప్పెన్ ఒవెల్ వేదికగా నవంబర్ 6న.. ఇక చివరి మ్యాచ్ బ్రిస్బేన్‌లోని గబ్బా స్టేడియం వేదికగా నవంబర్ 8న జరగనుంది. ఈ మ్యాచ్‌లన్నీ భారత కాలమాన ప్రకారం మధ్యాహ్నం 1:45 నిమిషాలకు ప్రారంభం అవుతాయి. మ్యాచ్ లైవ్‌లను జియో హాట్ స్టార్, స్టార్ స్పోర్ట్స్ వేదికగా వీక్షించొచ్చు. ఆస్ట్రేలియా, భారత జట్లలోని ఓపెనర్ల వీరంగం కోసం ఇరు జట్ల అభిమానులు ఎదురుచూస్తున్నారు. టీమిండియా యువ ఓపెనర్ అభిషేక్ శర్మ ఇటీవల సృష్టించిన సంచలనాలు అన్నీ ఇన్నీ కావు. ఆసియా కప్‌లోనూ తన బ్యాటింగ్‌తో టీమిండియాను ఒంటిచేత్తో గెలిపించాడు. మరి ఆసీస్ పిచ్‌లపై ఎలాంటి ప్రభావం చూపుతాడోనని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇక ఆసీస్ ఓపెనర్ ట్రావిస్ హెడ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. టీమిండియా అంటేనే విరుచుకుపడే హెడ్, ఈ సిరీస్‌లో ఏ రేంజ్‌లో ఆడతాడో చూడాలి. ట్రావిస్ హెడ్ - అభిషేక్ శర్మ ఇద్దరూ ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుకు ప్రాతినిథ్యం వహిస్తున్నారు. ఈ ఇద్దరూ కలిసి ఓపెనింగ్ పార్టనర్‌షిప్‌తో ఐపీఎల్‌లో రికార్డులు బద్దలుకొట్టారు. వీళ్లిద్దరితో పాటు టీమిండియా నుంచి తిలక్ శర్మ, ఆసీస్ కెప్టెన్ మిచెల్ మార్ష్, టిమ్ డేవిడ్ ఇన్నింగ్స్‌లు కూడా ప్రత్యేకం కానున్నాయి.

టీమిండియా స్క్వాడ్ సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, శుభమన్ గిల్, తిలక్ వర్మ, నితీష్ కుమార్ రెడ్డి, శివమ్ దుబే, అక్షర్ పటేల్, జితేశ్ శర్మ, వరుణ్ చక్రవర్తి, జస్ప్రీత్ బుమ్రా, అర్షదీప్ సింగ్, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రాణా సుందర్.

## ఫామ్ కంటే జట్టు గెలుపే నాకు ముఖ్యం

తన పేలవ ఫామ్‌పై టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ కీలక వ్యాఖ్యలు చేశాడు. తన వ్యక్తిగత ఫామ్ కంటే జట్టు గెలుపే తనకు ముఖ్యమని తెలిపాడు. అయితే ఈ ఏడాది తాను ఆశించిన రీతిలో రాణించలేకపోయానని అంగీకరించాడు. ఆస్ట్రేలియాతో టీ20 సిరీస్ కోసం బాగా కష్టపడ్డానని, నెట్స్‌లో బాగా సన్నదమయ్యానని తెలిపాడు. ఈ ఏడాది 11 టీ20లు ఆడిన సూర్యకుమార్ యాదవ్ 11.11 సగటుతో 100 పరుగులు మాత్రమే చేశాడు. ఇందులో ఒక ఇన్నింగ్స్‌లో 75 పరుగులు చేయడం గమనార్హం. ఆస్ట్రేలియాతో ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా బుధవారం కాన్‌బెర్రా వేదికగా తొలి మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్ నేపథ్యంలో మంగళవారం సూర్యకుమార్ యాదవ్ మీడియాతో మాట్లాడాడు. ఈ సందర్భంగా తన పేలవ ఫామ్‌పై స్పందించాడు.'ఫామ్‌లోకి రావడానికి నేను చాలా కష్టపడుతున్నాను. గతంలో కూడా బాగానే హార్డ్ వర్క్ చేశాను. ఈ సిరీస్ కోసం ఇక్కడికివచ్చే ముందు భారత్‌లో బాగా ప్రాక్టీస్ చేశాను. ఇక్కడ కూడా నెట్స్‌లో తీవ్రంగా కష్టపడ్డాను. ఈ సిరీస్‌లో మెరుగ్గా రాణిస్తానని ఆశిస్తున్నా. పరుగులది ఏం ఉంది. ఈ రోజు కాకపోతే రేపు వస్తాయి. కానీ జట్టు విజయం కోసం కష్టపడటం ముఖ్యం. విభిన్నమైన పరిస్థితుల నుంచి జట్టు మీ నుంచి ఏం కోరుకుంటుందనేది కీలకం. నేను ఒక్కో మ్యాచ్‌ను లక్ష్యంగా తీసుకుంటాను. శుభారంభం దక్కితే మంచి విషయం అవుతుంది.'అని సూర్యకుమార్ యాదవ్ చెప్పుకొచ్చాడు.ఆస్ట్రేలియాతో తీవ్రంగా గాయపడిన శ్రేయస్ అయ్యర్ గురించి సూర్యకుమార్ యాదవ్ కీలక అప్‌డేట్ ఇచ్చాడు. శ్రేయస్ అయ్యర్ క్షేమంగానే ఉన్నాడని, ఫోన్‌లో మాట్లాడటంతో పాటు మెసేజ్‌లకు రిప్లే ఇస్తున్నాడని తెలిపాడు. ఐసీయూ నుంచి జనరల్ వార్డ్‌కు కూడా షిఫ్ట్ చేశారని చెప్పాడు. అంతర్జాతీయ టీ20ల్లో ఇప్పటి వరకు 85 టీ20లు ఆడిన సూర్య 37.08 సగటుతో 2670 పరుగులు చేశాడు. ఇందులో 21 హాఫ్ సెంచరీలతో పాటు 4 శతకాలు ఉన్నాయి. అయితే 2021-2023 మధ్యలోనే అతను మెజార్టీ పరుగులు చేయడం గమనార్హం. ఈ మధ్య కాలంలో 57 ఇన్నింగ్స్‌లు ఆడిన సూర్యకుమార్ యాదవ్ 45.55 సగటుతో 2141 పరుగులు చేశాడు. ఇందులో 4 శతకాలతో పాటు 17 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. సూర్యకుమార్ యాదవ్ పేలవ ఫామ్‌పై హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ ఎలాంటి ఆందోళన చెందడం లేదు. టీమిండియా స్టార్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ ప్రాణాంతక గాయంపై టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ కీలక అప్‌డేట్ ఇచ్చాడు. శ్రేయస్ అయ్యర్ క్షేమంగానే ఉన్నాడని, ఫోన్‌లో మాట్లాడటంతో పాటు మెసేజ్‌లకు రిప్లే ఇస్తున్నాడని తెలిపాడు. ఐసీయూ నుంచి జనరల్ వార్డ్‌కు కూడా షిఫ్ట్ చేశారని చెప్పాడు. ఆస్ట్రేలియాతో మూడో వన్డేలో ఫీల్డింగ్ చేస్తూ శ్రేయస్ అయ్యర్ తీవ్రంగా గాయపడిన సంగతి తెలిసిందే. అలెక్స్ క్యారీ ఇచ్చిన క్యాచ్‌ను వెనక్కి పరుగెత్తుతూ అందుకునే క్రమంలో కిందపడిపోయాడు. దాంతో అతని పక్కటెముకలు నేలను బలంగా తాకడంతో అతని ప్లీహానికి గాయమైంది.ప్లీహంలో చీలిక ఏర్పడి అంతర్గత రక్త స్రావం జరిగింది. దాంతో అతన్ని ఐసీయూలో చేర్చి చికిత్స అందించారు. రక్త స్రావం ఆగిపోవడంతో జనరల్ వార్డ్‌కు షిఫ్ట్ చేశారని సూర్య తెలిపాడు. ఆస్ట్రేలియాతో బుధవారం జరగనున్న తొలి టీ20 నేపథ్యం మంగళవారం మీడియాతో మాట్లాడిన సూర్యకుమార్ యాదవ్.. శ్రేయస్ అయ్యర్ గాయానికి సంబంధించి కీలక విషయాలు వెల్లడించాడు.'శ్రేయస్ గాయపడ్డాడని తెలిసిన వెంటనే నేను అతనికి ఫోన్ చేశాను. కానీ మొబైల్ అతని దగ్గరలేదని తెలిసింది. దాంతో ఫిజియో కమలేష్ జైన్‌కు ఫోన్ చేసి మాట్లాడాను. కానీ గత రెండు రోజులుగా శ్రేయస్ అయ్యర్‌తో నేను మాట్లాడుతున్నాను. ఫోన్‌తో మాట్లాడుతున్నాడంటే అతని ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లే కదా..? ప్రస్తుతం అతను బాగానే ఉన్నాడు. డాక్టర్లు అతనితో ఉన్నారు. కొన్ని రోజులు పర్యవేక్షణలో ఉంచుకోనున్నారు. ప్రస్తుతం శ్రేయస్ అయ్యర్ అందరికి స్పందిస్తున్నాడు. మాట్లాడుతున్నాడు. ఇది మంచి విషయం.'అని సూర్యకుమార్ యాదవ్ చెప్పుకొచ్చాడు. టీమిండియా ఫిజియోలను బీసీసీఐ చీఫ్ డాక్టర్ దిన్షా పార్థివాలా ప్రత్యేకంగా అభినందించారు. వారి వేగవంతమైన స్పందన కారణంగానే శ్రేయస్ అయ్యర్‌కు ప్రాణాపాయం తప్పిందని బీసీసీఐకి తెలియజేశారు.అదృష్టవశాత్తు శ్రేయస్ అయ్యర్‌కు ప్రాణాపాయం తప్పినా.. మైదానంలోకి రీఎంట్రీ ఇచ్చేందుకు సుదీర్ఘ సమయం పట్టనుంది. ప్లీహం గాయం నుంచి పూర్తి కోలుకునేందుకు అయ్యర్‌కు కనీసం 3 నెలల సమయం పట్టనుంది. ఈ లెక్కన అతను ఐపీఎల్ 2026 సీజన్‌తోనే మైదానంలోకి రీఎంట్రీ ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. వచ్చే ఏడాది మార్చిలో ఐపీఎల్ జరగనున్న సంగతి తెలిసిందే.

## 8 డిగ్రీల ఉష్ణోగ్రతలో ప్రాక్టీస్..

భారత్ - ఆస్ట్రేలియా టీ20 సిరీస్ మొదలవబోతోంది. అక్టోబర్ 29 న ఇరు జట్ల మధ్య తొలి టీ20 మ్యాచ్ జరగనుంది. కానీ కాన్‌బెర్రాలో విపరీతమైన చలితో టీమిండియా ఆటగాళ్లు తెగ ఇబ్బంది పడుతున్నారు. 8 డిగ్రీల ఉష్ణోగ్రతలో డబుల్ జాకెట్లు వేసుకున్నా వణికిపోతూనే ప్రాక్టీస్ చేస్తున్నారు. వన్డే సిరీస్ ఓటమి తర్వాత టీ20 సిరీస్‌ను ఎలాగైనా గెలవాలని టీమిండియా చూస్తోంది. ఈ సిరీస్ టీ20 వరల్డ్ కప్ 2026కి కీలకం కానుంది. భారత్ - ఆస్ట్రేలియా వన్డే సిరీస్ ఇలా ముగిసిందో లేదో అలా టీ20 సిరీస్ ఆరంభానికి సిద్ధమైంది. టీ20 సిరీస్‌తో పాటు చలికాలం కూడా ఎంటర్ అవడంతో పాపం టీమిండియా ప్లేయర్లు తెగ అవస్థలు పడుతున్నారు. భారత్ - ఆస్ట్రేలియా మధ్య తొలి టీ20 మ్యాచ్, అక్టోబర్ 29న కాన్‌బెర్రా వేదికగా జరగనుంది. దాంతో టీమిండియా ప్లేయర్లు రెండ్రోజుల ముందు నుంచే ప్రాక్టీస్ సెషన్ ప్రారంభించారు. అయితే కాన్‌బెర్రాలో విపరీతమైన చలి వాతావరణం ఉండటంతో అలానే ప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొన్నారు. టీమిండియా టీ20 స్క్వాడ్ ప్రాక్టీస్ సెషన్ వీడియోను బీసీసీఐ విడుదల చేసింది. కాన్‌బెర్రా వేదికగా మొదటి టీ20 జరగనుండటంతో.. సోమవారం భారత జట్టు క్రీడాకారులు ప్రాక్టీస్ మొదలుపెట్టారు. అయితే, కాన్‌బెర్రాలో కేవలం 8 డిగ్రీల ఉష్ణోగ్రతే ఉండటంతో, పాపం ప్లేయర్లు చలికి అల్లాడిపోయారు. అంత చలిలో కూడా క్యాచ్‌లు ప్రాక్టీస్ చేశారు. ప్రాక్టీస్ సెషన్‌లో ప్రతీ ప్లేయర్ డబుల్ జాకెట్ వేసుకున్నప్పటికీ చలికి తట్టుకోలేక పోయారు.

భారత జట్టు ఆటగాళ్ల హావభావాలు, ఫన్నీ ఎక్స్‌ప్రషన్‌ను క్యాపచ్యూర్ చేసిన బీసీసీఐ వాటన్నింటినీ ఓ వీడియోగా చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌తో పాటు జస్ప్రీత్ బుమ్రా, వరుణ్ చక్రవర్తి, జితేశ్ శర్మ చలికి వణికిపోయారు. అయినా కూడా ప్రాక్టీస్ సెషన్ స్కిప్ చేయకుండా అలానే కొనసాగించారు. ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్‌ను 1 -2 తేడాతో ఓడిపోవడంతో.. టీ20 సిరీస్‌ను ఎలాగైనా కైవసం చేసుకోవాలని భారత్ చూస్తోంది. యువ ఆటగాళ్లతో కూడిన భారత జట్టు ఇటీవల ఆసియా కప్ 2025లో ఓటమి ఎరుగకుండా వరుస విజయాలతో టైటిల్ సొంతం చేసుకుంది. ఐసీసీ టీ20 వరల్డ్ కప్‌లో భారత్ ఛాంపియన్‌గా నిలిచిన తర్వాత నుంచి టీ20ల్లో టీమిండియా దూసుకుపోతోంది. ఆల్‌రౌండర్లతో సత్తా చాటుతూ ప్రతీ సిరీస్‌లోనూ విజయం సాధిస్తూ వస్తోంది. మరి ఆస్ట్రేలియాపై కూడా విజయం సాధిస్తుందా? లేదా? అనేది వేచి చూడాలి.భారత్ - ఆస్ట్రేలియా మధ్య ఐదు టీ20 మ్యాచ్‌లు జరగనున్నాయి. ఐసీసీ టీ20 వరల్డ్ కప్ 2026 మరి కొద్ది నెలల్లోనే ఉండటంతో ఈ సిరీస్ ఇరు జట్లకి చాలా కీలకంగా మారనుంది. దాంతో ఐసీసీ ఐదు టీ20ల సిరీస్‌కు మొగ్గు చూపింది. కాన్‌బెర్రా, మెల్‌బోర్న్, హోబర్ట్, గోల్డ్ కోస్ట్, బ్రిస్బేన్ వేదికగా ఈ ఐదు మ్యాచ్‌లు జరగనున్నాయి. టీమిండియా నుంచి అభిషేక్ శర్మ, తిలక్ వర్మ ఫేవరెట్‌గా బరిలోకి దిగనున్నారు.

## తొలి 3 మ్యాచ్ లకు నితీష్ దూరం


ఇండియాకు పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. ఆసియా కప్ 2025 ఫైనల్స్‌కు ముందు గాయపడిన హార్దిక్ పాండ్యా ఇప్పటికీ ఆసీస్ పర్యటనలకు అందుబాటులో లేడు. అతని స్థానంలో తెలుగు తేజం, యువ ఆల్ రౌండర్ నితీష్ కుమార్ రెడ్డిని జట్టులోకి తీసుకున్నారు. కానీ గాయం కారణంగా నితీష్ రెడ్డి తొలి మూడు టీ20 మ్యాచ్‌లకు దూరం కానున్నాడు. సిరీస్ ప్రారంభానికి ముందు భారత్‌కు ఇది మైనస్ పాయింట్ కానుంది. నితీష్ అందుబాటులో ఉంటే అటు బ్యాట్, ఇటు బంతితో జట్టుకు సేవలు అందించేవాడు. బీసీసీఐ ఒక ట్వీట్ చేసింది. "ఆల్ రౌండర్ నితీష్ కుమార్ రెడ్డి మొదటి 3 టీ20లకు దూరం కానున్నాడు. అడిలైడ్‌లో జరిగిన రెండో వన్డేలో ఎడమ క్వాడ్రిస్ప్ గాయం నుంచి కోలుకుంటున్న నితీష్ రెడ్డి మెడకు సంబంధించిన సమస్యతో బాధపడుతున్నాడు. వైద్య బృందం నితీష్ ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షిస్తోంది. నితీష్ త్వరలోనే మ్యాచ్ లకు అందుబాటులోకి వస్తాడని" పేర్కొంది. భారత్ తప్పక గెలవాల్సిన రెండో వన్డేలో రెడ్డి 10 బంతుల్లో 8 పరుగులు మాత్రమే చేసి, 3 ఓవర్ల పాటు బౌలింగ్ చేసి 24 పరుగులు ఇచ్చాడు, అతని ఎకానమీ రేట్ 8.00గా ఉంది. అర్ష్‌దీప్ సింగ్ విషయానికొస్తే, అతని గురించి %దీజజ×% ఎలాంటి అధికారిక అప్‌డేట్ ఇవ్వలేదు. ఎడమచేతి వాటం పేసర్ స్వల్ప ఫిట్‌నెస్ సమస్యతో బాధపడుతున్నట్లు సమాచారం. అడిలైడ్‌లో జరిగిన మ్యాచ్‌లో అతను కొంచెం ఇబ్బంది పడ్డాడు. మెడికల్ స్టాఫ్ వచ్చి గ్రౌండ్ లోకి వచ్చి చెక్ చేసి వెళ్లడం తెలిసిందే.. టీ20 వరల్డ్ కప్ కోసం ఆస్ట్రేలియా జట్టు సన్నద్ధమవుతోంది. టీ20 ఫార్మాట్లో నెంబర్ 1 జట్టు అయిన ఇండియాతో తలపడుతున్నాం. అందుకే ఈ సిరీస్ లో గట్టి పోటీ తప్పదు. టాస్ గెలిస్తే కచ్చితంగా ఫస్ట్ బౌలింగ్ చేయాలనుకున్నాం అని ఆసీస్ తాత్కాలిక కెప్టెన్ మిచెల్ మార్ష్ తెలిపాడు.

## 38ఏళ్ల వయసులో వరల్డ్ రికార్డ్

### వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో అగ్ర స్థానానికి రోహిత్

### ఐసీసీ వన్డే క్రికెట్ ర్యాంకింగ్స్ విడుదల

ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ తాజాగా వన్డే క్రికెట్ ర్యాంకింగ్స్‌ను విడుదల చేసింది. ఇందులో భారత మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ సంచలనం సృష్టించాడు. ఆస్ట్రేలియాలో వన్డే సిరీస్‌లో అద్భుతమైన ప్రదర్శన తర్వాత అతను వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో అగ్ర స్థానానికి చేరుకున్నాడు. ఈ క్రమంలో అతడు టీమ్‌ఇండియా టెస్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌ను వెనక్కి నెట్టి



ఆ స్థానానికి చేరుకున్నాడు. ఇటీవలే ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే సిరీస్‌లోని మొదటి మ్యాచ్‌లో కేవలం 8 పరుగులతో బ్యాట్స్‌మెన్‌గా వెనుదిరిగాడు రోహిత్ శర్మ. అయితే రెండో, మూడో మ్యాచ్‌ల్లో అద్భుతంగా రాణించాడు. 2వ వన్డేలో రోహిత్ శర్మ 73 పరుగులు చేయగా.. ముచ్చటగా మూడో వన్డేలో సెంచరీ చేయడమే కాకుండా 121 రన్స్‌తో నాటౌట్‌గా నిలిచాడు.



మొత్తం సిరీస్‌లో రోహిత్ శర్మ అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు. అతను 3 మ్యాచ్‌ల్లో 202 పరుగులు చేశాడు. శుభ్‌మాన్ గిల్ గతంలో ఐసీసీ వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో ఉన్నాడు. అయితే, ఇప్పుడు అతను మూడో స్థానానికి పడిపోయాడు. గిల్ 745 రేటింగ్ పాయింట్లతో ఉన్నాడు. ఆఫ్ఘనిస్తాన్‌కు చెందిన ఇబ్రహీం జద్రాన్ 764 రేటింగ్ పాయింట్లతో రెండవ స్థానంలో ఉన్నాడు. ఆస్ట్రేలియా సిరీస్ తర్వాత, రోహిత్ శర్మ రెండు స్థానాలు ఎగబాకి 781 రేటింగ్ పాయింట్లతో అగ్రస్థానానికి చేరుకున్నాడు. ఆస్ట్రేలియాతో జరిగిన మూడు వన్డేల సిరీస్ మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీకి అంతగా గుర్తుండిపోయేది కాదు. మూడో వన్డేలో అతను 74 పరుగులు చేసినప్పటికీ.. కోహ్లీ గతంలో వరుసగా రెండు వన్డేల్లో డకౌట్ అయ్యాడు. ఇది అతని ఐసీసీ ర్యాంకింగ్స్‌పై ప్రభావం చూపింది. కోహ్లీ ఒక స్థానం దిగజారి టాప్-5 కంటే ఇంక దిగిపోయాడు. కోహ్లీ ప్రస్తుతం 745 రేటింగ్ పాయింట్లతో ఆరో స్థానంలో ఉన్నాడు. రోహిత్, విరాట్ సుదీర్ఘ విరామం తర్వాత భారతదేశం తరపున ఆడుతున్నారు. ఇద్దరు అనుభవజ్ఞులు ఇప్పుడు దక్షిణాఫ్రికాతో జరిగే వన్డే సిరీస్‌లో ఆడుతున్నారు.



# నిధుల్లేక నీరసం

## ముందుకు సాగని సాగునీటి ప్రాజెక్టుల పనులు ఐదేళ్లలో కేటాయింపులు ఘనం..ఖర్చు స్వల్పమే

: రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం కోసం నిర్దేశించుకున్న లక్ష్యాన్ని ప్రభుత్వం విస్మరించింది. తమ పార్టీ అధికారంలోకి రాగానే ప్రాధాన్యతా క్రమంలో సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామని చెప్పిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి.. వైసిపి ప్రభుత్వం ఏర్పడ్డాక సాగునీటి ప్రాజెక్టులన్నిటినీ అటకెక్కించారు. రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం నుండి కరువు ప్రాంతాలకు జలకళను పంచే హంద్రీనీవా సుజల స్రవంతి, గాలేరు నగరి స్రవంతి, రాయలసీమ ఎత్తిపోతల పథకం, వెలిగొండ ప్రాజెక్టు, పల్నాడు కరువు నివారణ ప్రాజెక్టు, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ఇలా ప్రతి ప్రాజెక్టు నిర్మాణం ఈ ఐదేళ్లకాలంలో నిధుల్లేక నీరసించిపోయాయి. బడ్జెట్ కేటాయింపుల్లో రూ.61,573 కోట్లు చూపినా.. రూ.33 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసినట్లు లెక్కలు తెలుపుతున్నాయి. తాము అధికారంలోకి రాగానే పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు మెరుగైన ప్యాకేజీ ఇచ్చి ప్రాజెక్టును సత్వరం పూర్తి చేస్తామని చెప్పినప్పటికీ చేసింది లేదు. పునరావాసానికి నిధులివ్వని కేంద్రాన్ని నిలదీసిందీ లేదు. రెండు దశలుగా నిర్మాణాన్ని పూర్తి చేస్తామని చెప్పిన ప్రభుత్వం మొదటి దశకు సంబంధించి 41.15 మీటర్ల వరకూ వుండే పునరావాసానికి కూడా నిధులివ్వలేదు. 2019 నాటికి పూర్తి చేస్తామని టిడిపి ప్రభుత్వం చెబితే, 2021 నాటికి పూర్తి చేస్తామని వైసిపి ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటనలు చేసినా.. 2026 నాటికి గానీ మొదటి దశ పనులు పూర్తికావని కేంద్ర ప్రభుత్వం ఏకంగా పార్లమెంటులో ప్రకటన చేసింది.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పోలవరం ప్రాజెక్టును అటకెక్కించి నట్లే రాష్ట్ర ప్రభుత్వం చేపట్టాల్సిన ప్రాజెక్టులన్నింటినీ నిలిపేసింది. అలాగే వెలిగొండ ప్రాజెక్టుకు సంబంధించి రెండు టన్నెల్ నిర్మాణాలు పూర్తయినా పునరావాసానికి సంబంధించి భూసేకరణ కోసం రూ.1,100 కోట్లు చెల్లించక పోవడంతో నీరు ఎప్పుడు వస్తుందనేది ప్రశ్నార్థకంగా మారింది. ఉత్తరాంధ్ర ప్రాంతానికి చెందిన ప్రాజెక్టు పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైంది. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజె క్టును అటకెక్కించేశారు. హంద్రీనీవా ప్రాజెక్టుకు సంబంధించి రెండో దశ విస్తరణ పనులను ప్రారంభించ కుండా కాంట్రాక్టరు మొండికేశారు. పనులు చేస్తే బిల్లులు రావనే కారణంతో చాలా పనులకు టెండర్లు పిలిచినా కాంట్రాక్టర్లు పనులు చేయని



పరిస్థితి వుంది. కొత్త ప్రాజెక్టులను అటకెక్కిం చడమే కాదు.. వున్న ప్రాజెక్టుల నిర్వహణకు నిధులివ్వలేదు. అలాగే పులిచింతల ప్రాజెక్టు, పించా డ్యామ్, అన్నమయ్య, గుండ్లకమ్మ తదితర ప్రాజెక్టులు ధ్వంసమయ్యాయి. సాగునీటి ప్రాజెక్టులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరించాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# చంద్రబాబు కోరుకునే రాష్ట్ర ప్రయోజనాల్లో స్టీల్‌ప్లాంట్ స్థానం ఎక్కడ ?

### ఉక్కు ఫ్యాక్టరీ వైపు కన్నెత్తి చూడలేదెందుకు !

### నామమాత్రంగానే రాష్ట్ర ప్రభుత్వ స్పందన

### విశాఖ కార్మికులు, ప్రజల్లో నడుస్తోన్న చర్చ

రాష్ట్ర విస్తృత ప్రయోజనాలు, ప్రజల భవిష్యత్తు కోసమే బిజెపితో తెలుగుదేశం పార్టీ పొత్తు పెట్టుకుందని ప్రకటించిన చంద్రబాబుకు మూడేళ్లుగా స్టీల్‌ప్లాంట్ గుర్తుకు రాకపోవడం చర్చనీయాంశంగా మారింది. రాష్ట్ర విభజన తర్వాత రాష్ట్రానికి ప్రత్యేక హెూదా, పోలవరం ప్రాజెక్టు తర్వాత వెంటనే వినపడేది వైజాగ్ స్టీల్‌ప్లాంట్ రక్షణ అన్నది ఆ పార్టీ నాయకులు సైతం చటుక్కున చెబుతారు. కేంద్రంలోని మోడీ సర్కారు మూడేళ్ల క్రితం విశాఖ స్టీల్‌ప్లాంట్ వంద శాతం వ్యూహాత్మక అమ్మకం చేస్తున్నట్లు తీసుకున్న నిర్ణయాన్ని రాష్ట్రంలోని ప్రధాన ప్రతిపక్ష అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యతిరేకించలేదు. ఇటీవల కేంద్రంలోని బిజెపితో పొత్తు పెట్టుకున్నప్పుడు సైతం టిడిపి, జనసేన అధినేతలు స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను ఆపుతామని చెప్పకపోవడం ఏ ప్రయోజనాల కోసం వీరు బిజెపితో కలిశారు? అన్న ప్రశ్న రాష్ట్రంలోని కార్మికులే కాదు అన్ని తరగతుల నుంచీ వినిపిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం, అధికార వైసిపి నామ్‌కేవాస్తేగా ఒక తీర్మానం చేసిందే తప్ప, ప్రయివే టీకరణకు వ్యతిరేకంగా కేంద్రాన్ని నిలేసింది లేదు. వారి తీరు అలా ఉంటే, వీరి తీరు ఇలా ఉంది.

## కనీసం ఆ సభలోనైనా ప్రకటన వస్తుందని

చిలకలూరిపేటలో ఇటీవల జరిగిన బిజెపి, టిడిపి, జనసేన (కూటమి) సభకు దేశ ప్రధానమంత్రి మోడీ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఆయన ద్వారా చంద్రబాబు, పవన్ కల్యాణ్ 'స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ జరగదు' అన్న ప్రకటన చేయిస్తారన్న ఆశతో కార్మికులు చూశారు. కానీ, సభ అంతా పూర్తయినా స్టీల్‌ప్లాంట్ ఊసే లేకపోవడం ప్రజలను తీవ్ర మనస్తాపానికి గురిచేసింది. మోడీ ప్రభుత్వం విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు కుట్రలు కొనసాగిస్తుండడంతో పాటు సొంత గనులు ఇవ్వకుండా ప్లాంట్‌ను ఎండగట్టేసింది. బ్లాస్ట్ ఫర్నేస్-3లోకి జిందాల్‌ను




తీసుకొచ్చేసింది. పలు విభాగాలను ముక్కలు ముక్కలు చేసి ప్రయివేట్ వారికి ఇచ్చేయాలన్న కుట్రలు బిజెపి చేస్తూనే ఉంది.

## ఎందుకు పర్యటించడం లేదు ?

వైజాగ్ స్టీల్‌ను రక్షించుకోవడానికి 1144 రోజులు పోరాటం కొనసాగుతున్నా ఏనాడూ ప్లాంట్ పర్యటనకు చంద్రబాబు రాలేదు. కార్మికులను కలవడంగానీ, వారి పోరాటానికి మద్దతు ప్రకటించడంగానీ చేయలేదు. ఇది స్టీల్‌ప్లాంట్ కార్మికుల్లో తీవ్ర అసంతృప్తిని కలిగించింది. కేంద్రం స్టీల్ ప్లాంట్‌ను ప్రయివేటీకరించాలని నిర్ణయిస్తే ఆ పార్టీతో మీరెలా పొత్తుపెట్టుకున్నారంటూ ఉక్కులో టిఎన్‌టియుసి నేతలను మిగతా కార్మికులు ప్రశ్నిస్తుండడంతో వారి నోట సమాధానం రావడం లేదు. విశాఖ స్టీల్‌ప్లాంట్ వద్ద లేదా రాష్ట్రంలో ఎక్కడ సభ నిర్వహించినా వైసిపి కబంధ హస్తాల్లో రాష్ట్రం చిక్కుకుందంటూ చంద్రబాబు, పవన్ కల్యాణ్ అన్నారే తప్ప, స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ సరైంది కాదని ప్రకటించలేదు. టిడిపి నాయకుడు పల్లా శ్రీనివాసరావు (గాజువాక టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి) దీక్ష చేసినప్పుడు సైతం ఆయనను పరామర్శించడానికి రాలేదంటే బిజెపి నిర్ణయాన్ని వ్యతిరేకించే ఉద్దేశం చంద్రబాబుకు లేదని స్పష్టమవుతోంది.

## నాగర్‌నార్ ఉక్కు ఫ్యాక్టరీ ప్రతిపక్షాల ఆందోళనతో నిలవలేదా ?

కేంద్ర ప్రభుత్వ నిరంకుశ విధానాలపై ప్రజలు, కార్మికులు చేస్తోన్న పోరాటాలు ఆయా రాష్ట్రాల్లోని అధికార పక్షం లేదా ప్రతిపక్షం కలిసి వస్తే విజయం అవుతాయి. దీనికి ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని నాగర్‌నార్ ఉక్కు ఫ్యాక్టరీ పరిరక్షణ పోరాటం తాజా ఉదాహరణ. ఈ ఫ్యాక్టరీని బిజెపి ప్రయివేటీకరణకు పెట్టిన సందర్భంగా అక్కడి ప్రతిపక్షాలు పోరాడి నిలుపుదల చేశాయి. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ విషయంలో మన రాష్ట్రంలో అధికార, ప్రతిపక్షాలు రెండూ బిజెపి నిర్ణయాన్ని గట్టిగా వ్యతిరేకించడం లేదు. 2024 ఎన్నికల్లో అధికారం కోసం ఆశిస్తోన్న టిడిపి, ఈ రాష్ట్ర జనహితం, భవిష్యత్తు కోసం దేనికైనా సిద్ధం అని చెప్పుకుంటున్న జనసేన కూడా బిజెపికి వంతపాడుతూ వస్తున్నాయి. బిజెపితో పొత్తు జనహితమేనని జనసేన అధినేత పవన్ కల్యాణ్ చెబుతున్నప్పుడు వైజాగ్ స్టీల్‌ప్లాంట్ జనహితం కాదా? అనేది చెప్పాలి.

# 'కొల్లేరు'పై కల్లబొల్లి మాటలు !

## ప్రజలను మోసగిస్తున్న అధికార, ప్రతిపక్ష పార్టీలు

: కొల్లేరు ప్రజలను మరోసారి మోసగించేందుకు అధికార, ప్రతిపక్ష పార్టీలు సిద్ధమయ్యాయి. ఓట్ల కోసం నిస్సిగ్గుగా మాయమాటలు చెబుతున్నాయి. కొల్లేరును మూడో కాంటూరుకు కుదిస్తామని, అక్కడి ప్రజలను ఆదుకుంటామని చెప్పి మళ్లీ హామీలు గుప్పిస్తున్నాయి. కొల్లేరు ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపకుండా వంచించడంలో ప్రధాన ముద్దాయి బిజెపినే. పదేళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్న ఆ పార్టీకి కాంటూరు కుదింపు ఏమంత కష్టం కాదు. మాతోనే కొల్లేరు సమస్య పరిష్కారమంటూ కైకలూరు బిజెపి అభ్యర్థి మళ్లీ చెప్తుండడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కొల్లేరు ప్రాంతం 77 వేల ఎకరాల్లో విస్తరించి ఉంది. కొల్లేరులో బెడ్, బెల్ట్ గ్రామాలు 120కుపైగా ఉన్నాయి. ఈ గ్రామాల్లోని లక్షలాది మంది ప్రజలు కొల్లేరుపై ఆధారపడి జీవిస్తున్నారు. కొల్లేరులో సంప్రదాయ పద్ధతిలో రైతులు వరి సాగు చేసేవారు. జలగం వెంగళరావు ప్రభుత్వ హయాంలో కొల్లేరు గ్రామాల్లో సొసైటీలు ఏర్పాటు చేసి భూములను పంపిణీ చేశారు. భూములు చేపల చెరువులకు అనుకూలంగా ఉంటాయంటూ ప్రభుత్వమే బలవంతంగా చేపల చెరువులు తవ్వించింది. అయితే, 2005లో ఆపరేషన్ కొల్లేరు పేరుతో వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వ హయాంలో కొల్లేరులోని చేపల చెరువులన్నింటినీ బాంబులు పెట్టి ధ్వంసం చేశారు. కొల్లేరు భూములనే కాకుండా దాదాపు పది వేల ఎకరాల్లోని పట్టా భూముల్లోని చెరువులను ధ్వంసం చేయడంతో అప్పటి నుంచి కొల్లేరు ప్రజల బతుకులు దుర్భరంగా మారాయి. ఉపాధి లేక కర్ణాటక, కేరళ, తమిళనాడు వంటి రాష్ట్రాలకు వలస వెళ్లి బతుకులు నెట్టుకొస్తున్నారు. రాష్ట్ర విభజన తర్వాత 2014లో టిడిపి, బిజెపి కలిసి ఎన్నికల్లో పోటీ చేశాయి. భీమవరంలో జరిగిన బహిరంగ సభలో ప్రధాని అభ్యర్థిగా ఉన్న మోడీ మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే కొల్లేరును మూడో కాంటూరుకు కుదిస్తామని హామీ ఇచ్చారు. దీంతో, కైకలూరు ఎమ్మెల్యేగా బిజెపి అభ్యర్థి కామినేని శ్రీనివాస్‌ను ప్రజలు గెలిపించారు. సర్వేల పేరుతో హడావుడి చేయడం తప్ప, కొల్లేరు ప్రజలకిచ్చిన మాటను నిలుపుకోలేదు. కొల్లేరును మూడో కాంటూరుకు కుదించాలంటూ అసెంబ్లీలో తీర్మానం చేసి రాష్ట్రంలోని టిడిపి, బిజెపి ప్రభుత్వం అప్పట్లో చేతులు దులుపుకుంది. ధ్వంసం చేసిన పట్టా భూములను రైతులకు అప్పగించలేదు. అధికారులు, రాజకీయ నాయకుల చుట్టూ తిరుగుతున్నా బాధిత ప్రజలకు నేటికీ న్యాయం జరగలేదు.

### ఎకో సెన్సిటివ్ జోన్ పేరుతో వైసిపి వెన్నుపోటు !

2019 ఎన్నికల్లో తాము అధికారంలోకి వస్తే కొల్లేరు ప్రజలకు న్యాయం చేస్తామంటూ వైసిపి హామీ ఇచ్చింది. అయితే, అధికారంలోకి వచ్చాక మూడో కాంటూరు కుదింపుపై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేలేకపోయింది. కొల్లేరును పర్యాటకంగా అభివృద్ధి చేస్తామని ఇచ్చిన హామీనీ గాలికొదిలేసింది. మూడో కాంటూరుకు కుదింపును పక్కనపెట్టి ఎకో సెన్సిటివ్ జోన్ పేరుతో కొల్లేరు ప్రజలకు వెన్నుపోటు పొడించేందుకు సిద్ధమైంది. కొల్లేరును పదో కాంటూరు వరకూ విస్తరించేందుకు ఏరియల్ సర్వే నిర్వహించడంతోపాటు మండల కేంద్రాల్లో ప్రజలతో సమావేశాలు ఏర్పాటు చేసింది. దాదాపు మరో 80కుపైగా గ్రామాలను ఎకోసెన్సిటివ్ జోన్‌లోకి చేర్చేందుకు ప్రణాళికలు రూపొందించింది. ప్రజలు వ్యతిరేకిస్తున్నా పట్టించుకోలేదు.

### మళ్లీ ఓట్ల కోసం మోసపూరిత మాటలు

ప్రస్తుత ఎన్నికల్లో టిడిపి, బిజెపి, జనసేన కూటమిగా ఏర్పడి పోటీ చేస్తున్నాయి. పొత్తులో భాగంగా కైకలూరులో బిజెపి పోటీ చేస్తోంది. 2014లో గెలుపొందిన కామినేని శ్రీనివాస్‌కే మరోసారి టికెట్ దక్కింది. అప్పుడు ఐదేళ్లపాటు కొల్లేరు ప్రజలను మోసగించిన బిజెపి అభ్యర్థి%ొా% కొల్లేరు సమస్య మాతోనే పరిష్కారమంటూ ఇప్పుడు మళ్లీ కల్లబొల్లి కబుర్లు చెబుతున్నారు. వైసిపి, టిడిపి కూడా కొల్లేరు ప్రజలను మరోసారి మాటమాటలతో మభ్యపెట్టాలని చూస్తున్నాయి. ఈ పార్టీల తీరును నిశితంగా గమనిస్తున్న కొల్లేరు ప్రజలు ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్తామని అంటున్నారు.





# త్యాగానికి వెనుకాడని ప్రేమ

యువ నటుడు దేవన్ స్వీయ దర్శకత్వంలో రూపొందిస్తున్న సూపర్ నాచురల్ లవ్‌స్టోరీ 'కృష్ణలీల'. 'తిరిగొచ్చిన కాలం' అనేది ఉపశీర్షిక. ధన్య బాలకృష్ణన్ కథానాయిక. జ్యోత్స్న.జి నిర్మాత. త్వరలో సినిమా విడుదలకానున్నది. ఈ సందర్భంగా సోమవారం హైదరాబాద్‌లో ఈ సినిమా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నిర్మాత డి.సురేశ్‌బాబు, మాజీ సిబీఐ జేడీ లక్ష్మీనారాయణ అతిథులుగా విచ్చేసి చిత్ర బృందానికి శుభాకాంక్షలు అందించారు. 'సినిమాను హానెస్ట్‌గా తీస్తే అంతా సపోర్ట్ చేస్తారని 'కృష్ణలీల' సినిమా నిరూపించింది. ఇది బ్యూటిఫుల్ లవ్‌స్టోరీ. ప్రేమంటే ఒక త్యాగం, ప్రేమంటే ఒక యుద్ధం. ఎంతటి త్యాగానికైనా వెనుకాడనిదే నిజమైన ప్రేమ. ఈ అంశాన్నే 'కృష్ణ లీల' చిత్రంలో థ్రిల్లింగ్‌గా చూపించాం. వండర్ఫుల్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చే సినిమా ఇది.' అని హీరో, దర్శకుడు దేవన్ చెప్పారు. నిజాయితీగా తీసిన సినిమా ఇదని కథానాయిక ధన్య బాలకృష్ణ అన్నారు. ఈ సినిమాను దేవన్ అద్భుతంగా మలిచాడని నిర్మాత జోత్స్న తెలిపారు. ఇంకా రైటర్ అనిల్ కిరణ్ కూడా మాట్లాడారు.





# ఆంబులెన్స్ డ్రైవర్‌కి యాక్సిడెంట్ అయితే?

రాజ్‌తరుణ్ కథానాయకుడిగా నటించిన 'ఆహా' ఒరిజినల్ ఫిల్మ్ 'చిరంజీవ'. కుషిత కల్లపు కథానాయిక. అభినయ కృష్ణ దర్శకుడు. రాహుల్ అవుదొడ్డి, సుహాసినీ రాహుల్ నిర్మాతలు. నవంబర్ 7న ఈ సినిమా 'ఆహా' ఓటీటీలో స్ట్రీమింగ్ కానుంది. ఈ సందర్భంగా ఈ సినిమా ట్రైలర్‌ని మేకర్స్ విడుదల చేశారు. ఈ ట్రైలర్ ఆద్యంతం వినోదం, యాక్షన్‌తో కూడుకొని ఉంది. ఇందులో రాజ్‌తరుణ్ పోషించిన పాత్ర పేరు శివ. తను పుట్టగానే మహర్జాతకుడు అవుతాడని పండితులు చెబుతారు. చిన్నప్పట్నుంచీ తనకు స్పీడెక్కువ. అందుకు తగ్గట్టు ఆంబులెన్స్ డ్రైవర్ అవుతాడు. అనుకోకుండా రోడ్ ప్రమాదానికి గురైన శివకు తనకు తెలీకుండానే అతీంద్రీయ శక్తులు వచ్చేస్తాయి. ఎవరెవరు ఎంతకాలం జీవిస్తారో తనకు తెలిసిపోతుంటుంది. ఆ తర్వాత ఏం జరిగింది? అనే ప్రశ్నతో ట్రైలర్ ముగించారు. ఈ చిత్రానికి కెమెరా: రాకేష్ ఎస్.నారాయణ్, సంగీతం: అచ్చుమణి.



# సామాజిక సమస్యను చర్చించాం!

విక్రాంత్, చాందినీ చౌదరి జంటగా నటిస్తున్న చిత్రం 'సంతాన ప్రాప్తిరస్తు'. సంజీవ్ రెడ్డి దర్శకుడు. మధుర ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై మధుర శ్రీధర్ రెడ్డి, నిర్వి ప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్నారు. వచ్చే నెల 14న విడుదలకానుంది. సోమవారం ఈ సినిమా నుంచి 'తెలుసా నీ కోసమే..' అనే పాటను అగ్ర నిర్మాత డి.సురేష్‌బాబు విడుదల చేశారు. కొన్నేళ్లుగా సంతానలేమితో బాధపడుతున్న వారు ఎక్కువవుతున్నారని, అందుకే దేశంలో పెద్ద ఎత్తుల ఫర్టిలిటీ సెంటర్స్ వెలుస్తున్నాయని, ఈ పాయింట్‌ను తీసుకొని వినోదాత్మకంగా సినిమా తీశామని నిర్మాత మధుర శ్రీధర్ రెడ్డి తెలిపారు. సమాజంలో కొందరు దంపతులు ఎదుర్కొంటున్న సమస్య నేపథ్యంలో చక్కటి కామెడీ కలబోతగా ఈ చిత్రాన్ని తీశామని, కథానుగుణంగా సంగీతానికి ప్రాధాన్యత ఉంటుందని దర్శకుడు సంజీవ్ రెడ్డి తెలిపారు. ఎక్కడా అసభ్యతకు తావులేకుండా కుటుంబ విలువలతో ఈ సినిమాను తెరకెక్కించామని హీరో విక్రాంత్ తెలిపారు. ఈ చిత్రానికి కెమెరా: మహిరెడ్డి పండుగుల, సంగీతం: దర్శకత్వం: సంజీవ్ రెడ్డి.



# అందమైన ఫిగరు నువ్వా..

నాగశౌర్య కథానాయకుడిగా నటిస్తున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ 'బ్యాడ్‌బాయ్ కార్తీక్'. రామ్ దేశిన దర్శకుడిగా పరిచయమవుతున్న ఈ చిత్రాన్ని శ్రీవైష్ణవి ఫిల్మ్స్ పతాకంపై శ్రీనివాసరావు చింతలపూడి నిర్మిస్తున్నారు. సోమవారం ఈ చిత్రం నుంచి 'అందమైన ఫిగరు నువ్వా' అనే పాటను విడుదల చేశారు. హారిస్ జైరాజ్ స్వరపరచిన ఈ పాటను కృష్ణకాంత్ రచించారు. శ్రీధర్ సేన, ప్రియా జెర్సన్ ఆలపించారు. ఈ పాటలో నాయకానాయికలు నాగశౌర్య, విధి మధ్య కెమిస్ట్రీ ఆకట్టుకునేలా ఉంది. త్వరలో ఈ చిత్రాన్ని విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. సముద్రఖని, నరేష్ వీకే, సాయికుమార్, మైమ్ గోపి తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: హారిస్ జైరాజ్, రచన–దర్శకత్వం: రామ్ దేశిన (రమేష్).



# మోహన్‌లాల్ తనయుడి డియాస్ ఇరాయ్

మలయాళ అగ్ర నటుడు మోహన్‌లాల్ తనయుడు ప్రణవ్ 'హృదయం' చిత్రంతో దక్షిణాది ప్రేక్షకులకు చేరువయ్యారు. ఆయన కథానాయకుడిగా నటించిన తాజా సినిమా 'డియాస్ ఇరాయ్'. మిస్టరీ హారర్ థ్రిల్లర్‌గా రూపొందిన ఈ చిత్రాన్ని తెలుగు రాష్ట్రాల్లో శ్రీస్రవంతి మూవీస్ విడుదల చేస్తున్నది. ఈ చిత్రానికి రాహుల్ సదాశివన్ దర్శకత్వం వహించారు. ఈ నెల 31న ప్రేక్షకుల ముందుకురానుంది. విభిన్న కథాంశంతో రూపొందిన ఈ మిస్టరీ థ్రిల్లర్ ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని పంచుతుందని శ్రీస్రవంతి మూవీస్ అధినేత రవికిషోర్ తెలిపారు. సుస్మితాభట్, జిబిన్ గోపీనాథ్, జయ కురుప్, మనోహరి జాయ్ ఈ చిత్ర తారాగణం. క్రిస్టో జేవియర్ సంగీతాన్నందించారు.

# వివాహ వేడుకకు హాజరైన మాజీ డిసిసి అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి



అక్షర కలం/నారాయణపేట జిల్లా ప్రతినిధి,అక్టోబర్- 30.



నారాయణపేట మండలం కోటకొండ గ్రామానికి చెందిన ఎలక్ట్రికల్ సివిల్ కాంట్రాక్టర్ పీర్ మైనుద్దీన్ కూతురి వివాహ వేడుకకు హాజరైన మాజీ డిసిసి అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి హాజరై వధూవరులను దీవించారు, ఈ వివాహ వేడుకలో ప్రముఖ రాజకీయ పార్టీ నాయకులు ,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివరెడ్డి మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండి వేణుగోపాల్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి బి రాము, డివిజన్ పార్టీ కార్యదర్శి కాశీనాథ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సలీం , కాంగ్రెస్ పార్టీ నాయకులు కొల్లంపల్లి గౌస్, సెంట్రల్ యూనివర్సిటీ, ప్రొఫెసర్, మొయినుద్దీన్, హాజరై వధూవరులను అస్మరిదించారు.

# శాంతి భద్రతల పరిరక్షణలో నల్లగొండ పోలీసుల నిరంతరం కృషి.. ఎస్పీ శరత్ చంద్ర పవార్





## పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా సైకిల్ ర్యాలీ

అక్షరకలం నల్గొండ

నల్లగొండ జిల్లా పోలీసులు ప్రజా రక్షణే ద్వేయంగా రాత్రనక, పగలనక అనుక్షణం శాంతి భద్రతల పరిరక్షణలో నిరంతరం కృషి చేస్తున్నారని నల్లగొండ ఎస్పీ శర త్ చంద్ర పవార్ స్పష్టం చేశారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా నల్లగొండ జిల్లా కేంద్రంలో గురువారం నిర్వహించిన సైకిల్ ర్యాలీనీ ప్రారంభించి మాట్లాడారు. అంతకు ముందు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా పట్టణ కేంద్రంలోని యన్జి కళాశాల నుండి జిల్లా ఎస్పీ సైకిల్ ర్యాలీ ప్రారంభించి ర్యాలీలో పాల్గొని రామగిరి మీదుగా క్లాక్ టవర్ వరకు పోలీసు సిబ్బంది, పట్టణ యువకులు, విద్యార్థులతో కలిసి అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ విధి నిర్వహణలో అమరు లైన అమరవీరుల త్యాగాలు గుర్తు చేసుకుంటూ ప్రతి సంవత్సరం అక్టో బర్ 21ఫ్లాగ్ డే నిర్వహిస్తున్నామనీ, వారి త్యాగాల గుర్తుగా అమరవీ రుల వారోత్సవాలు జరుపుకుంటు న్నామని అన్నారు. దీనిలో భాగంగా గురువారం పట్టణ కేంద్రంలో పోలీస్ అమరుల త్యాగాలను గుర్తుచే సుకుంటూ సైకిల్ ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో విధి నిర్వహణలో ప్రాణాలను సైతం లెక్క చేయకుండా అమరులైన వారి ఆత్మశాంతి కలగాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్, నల్లగొండ డిఎస్పి శివరాం రెడ్డి, ఏఆర్ డిఎస్పి శ్రీనివాసులు, సిఐలు రాఘవరావు, రాజశేఖర్ రెడ్డి, మహాలక్ష్మయ్య, శ్రీను నాయక్, ఆర్ ఐలు సంతోష్, శ్రీను, సూరప్ప నాయుడు, హరిబాబు ఎస్సైలు సైదులు, శంకర్, గోపాల్ రావు, వీరబాబు, శ్రావణి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేని: మరికల్ సీఐ రాజేందర్ రెడ్డి

...క్యాండిల్ ర్యాలీతో పోలీస్ అమరవీరులకు నివాళులు.

- జిల్లా ఎస్పి డాక్టర్ వినీత్ ఉత్తర్వుల మేరకు





అక్షర కలం/ నారాయణపేట జిల్లా ప్రతినిధి, అక్టోబర్ -30.

పోలీస్ అమరవీరుల సంస్మరణ (పోలీస్ ఫ్లగ్ డే) వారోత్సవాల్లో భాగంగా మరికల్ పోలీస్ స్టేషన్ నుండి మరికల్ చౌరస్తా వరకు పోలీసులు, యువత అందరూ కలిసి క్యాండిల్ ర్యాలీ నిర్వహించి పోలీస్ అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సీఐ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజాల రక్షణలో శాంతిభద్రతల పరిరక్షణలో నిబద్ధతతో బాధ్యతలు నిర్వర్తిస్తూ విధి నిర్వహణలో భాగంగా పోలీసులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా సంఘవిద్రోహశక్తులచే పోరాడి వీర మరణం పొందిన పోలీస్ అమరవీరులను స్మరించుకుంటూ జోహార్ పోలీస్ అమరవీరులకు జోహార్ జోహార్ అంటూ క్యాండిల్ ర్యాలీ నిర్వహించి పోలీస్ అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రాము, మరికల్ పోలీసులు, యువత, ప్రజలు, పాల్గొన్నారు.

# ఏసీబీకి చిక్కిన మెదక్ ట్రాన్స్కో డీఈ....

మెదక్, అక్టోబర్ 30 ( అక్షరకలం):-



పౌల్ట్రీ ఫామ్ లో ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటుకు డబ్బులు డిమాండ్ చేసిన మెదక్ ట్రాన్స్కో డీఈ షేక్ షరీఫ్ చాంద్ బాషా గురువారం ఏసీబీ అధికారులకు చిక్కాడు. పాపన్నపేట మండలం సీతానగరం కు చెందిన పాప గారి భాస్కర్ ఫౌల్ట్రీ ఫామ్ లో ట్రాన్స్ ఫార్మర్ కోసం దరఖాస్తు చేసుకోగా అందుకు రూ. 40 వేలు డిమాండ్ చేశాడు. ఇందుకుగాను రైతు నాలుగు రోజుల క్రితం డిజిటల్ పేమెంట్ ద్వారా రూ. 9 వేలు చెల్లించి రూ. 21 వేలు గురువారం ఇస్తానని చెప్పాడు. ఒప్పందం ప్రకారం డీఈ డబ్బులు ఇవ్వాలని అడగగా బాధిత రైతు ఏసీబీ నీ ఆశ్రయించాడు. అధికారులు పక్కాగా వల వేసి రూ. 21 వేలు ఇస్తుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఈ దాడిలో ఏసీబీ డీఎస్పీ సుదర్శన్ రెడ్డి తో పాటు సిబ్బంది ఉన్నారు. సదరు ట్రాన్స్కో అధికారి పై కొంత కాలంగా భారీగా అవినీతి ఆరోపణలు సంబంధిత శాఖ చర్యలు తీసుకోలేదు.



# కార్తీక్ కుటుంబ సభ్యులను పరామర్శించిన గుంట శ్రీశైలం



అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 30:

జిల్లాలోని భీమిని మండల కేంద్రంలో ఇటీవల ప్రమాదవశాత్తు వాగులో పడి మృతిచెందిన చిర్రం కార్తీక్ కుటుంబ సభ్యులను భీమిని గ్రామంలోని కార్తీక్ నివాసంలో కురుమ సంఘం జిల్లా అధ్యక్షుడు గుంట శ్రీశైలం పరామర్శించారు. మృతుడు కార్తీక్ భీమిని మండల కురుమ సంఘం నాయకుడు చిర్రం తిరుపతి కుమారుడు కార్తీక్ కుటుంబ సభ్యులను గురువారం కలిసి, సంఘటన వివరాలను అడిగి తెలుసుకుని, కార్తీక్ మృతికి అతని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. బాధిత కుటుంబ సభ్యులకు కుల సంఘం తరపునా ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీశైలం మాట్లాడుతూ, జిల్లా కురుమ సంఘం తరపున తిరుపతి కుటుంబాన్ని ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన కురుమ సంఘం నాయకులు కత్తి రమేష్, కొమ్ము మల్లయ్య, చిర్రం పోషం, నారా తిరుపతి, ముదిగిరి రాజయ్య, చిర్రం పర్వతాలు పాల్గొన్నారు.

# రైతులు పండించిన చివరి గింజా వరకు కొనుగోలు చేస్తాం

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

## రామకృష్ణ రైస్ మిల్ తనిఖీ

అక్షరకలం నల్గొండ



ఈ ఖరీఫ్ లో రైతులు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. రైస్ మిల్లర్లు ఎలాంటి జాప్యం లేకుండా మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే దించుకోవాలని కోరారు. గురువారం ఆమె మిర్యాలగూడ మండలంలోని రామకృష్ణ రైస్ మిల్ ను తనిఖీ చేసి మిల్లింగ్ కెపాసిటీ, బ్యాంకు గ్యారంటీ, బాయిల్డ్ రైస్ ప్రక్రియ తదితర అంశాలపై రైస్ మిల్లు యజమానితో మాట్లాడారు. అనంతరం జిల్లా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఈ ఖరీఫ్ ధాన్యం కొనుగోలు లో భాగంగా ఇప్పటివరకు నల్గొండ జిల్లాలో లక్ష 75 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం 290 కొనుగోలు కేంద్రాలకు వచ్చిందని, దేవరకొండ ప్రాంతంలో మరికొన్ని కేంద్రాలను ప్రారంభించాల్సి ఉందని, అయితే అక్కడ పంట కొంత ఆలస్యంగా వస్తుందని, సాధ్యమైనంత త్వరగా అక్కడ కూడా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రైస్ మిల్లర్లు జిల్లాలో ధాన్యాన్ని వీలైనంత త్వరగా దించుకుంటున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ఇలాగే మిల్లర్లు అందరూ ధాన్యాన్ని దించుకోవాలని, ఎలాంటి జాప్యం చేయవద్దు అని చెప్పారు. ధాన్యం సేకరణలో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటామని, ధాన్యం సేకరణ పై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గురువారం జారీచేసిన సూచనలను తూ.చా తప్పకుండా పాటించి రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను కొంటామని ఆమె వెల్లడించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేష్, పౌర సరఫరాల డిఎం గోపికృష్ణ, ఇతర అధికారులు ఉన్నారు.



# గేరే విగ్నేష్ కు ఆర్థిక సహాయాన్ని అందజేసిన బి ఎన్ ఆర్ ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి

అక్షరకలం

రంగారెడ్డి జిల్లా అక్టోబర్ 30 : మేడిపల్లి నకర్త గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం అయినటువంటి "గేరే గండయ్య కుమారుడు గేరే విగ్నేష్" గత మూడు రోజుల క్రింద హైదరాబాదులో సెంట్రింగ్ పని చేస్తుండగా మూడో అంతస్తు నుండి అకస్మాత్తుగా కిందికి పడిపోవడంతో అతని కాళ్లు విరగడం జరిగింది. ఇట్టి విషయం తెలుసుకున్న బి ఎన్ ఆర్ ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి, హైదరాబాద్ కొత్తపేట ఒజోన్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న "గేరే విగ్నేష్" ని వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని, పరామర్శించి వారి కుటుంబానికి ధైర్యం చెప్పడంతో పాటు అతని చికిత్స నిమిత్తం వారి నిరుపేద కుటుంబ పరిస్థితులను తెలుసుకొని "15 వేల రూపాయలు" ఆర్థిక సహాయం చేయడం జరిగింది. కష్టాలలో ఉన్న నిరుపేద కుటుంబాలకు ఎప్పుడూ అండగా ఉంటానని,వారు త్వరగా కోలుకుంటారని తల్లిదండ్రులకు ధైర్యం చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ముచ్చర్ల సంపత్ కుమార్, మన్యం అజయ్, గేరే విజయ్ వారి కుటుంబ సభ్యులు ఉన్నారు.

# ఫీజు బకాయిలు చెల్లించాలని 4న జిల్లా కలెక్టరేట్ల ముట్టడి బీసీ విద్యార్థి సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృష్ణ

అక్షరకలం

విద్యార్థుల ఫీజు బకాయిలు, స్కాలర్ షిప్ లు చెల్లించాలని డిమాండ్ చేస్తూ నవంబర్ 4వ తేదీన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టరేట్ల ముట్టడి కార్యాక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు బీసీ విద్యార్థి సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృష్ణ తెలిపారు. జిల్లా కలెక్టరేట్ల ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ గురువారం బర్కత్ పుర లో కళాశాలల విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫీజు రియంబర్స్మెంట్ పై ఆంక్షలు కోతలు విధించడం సరికాదని, ఎమ్మెల్యేలు, మంత్రులు, ప్రజా ప్రతినిధుల జితాలలో, అధికారుల జీతాలలో కోతలు, ఆంక్షలు విధించాలని ఆయన డిమాండ్ చేశారు. గత రెండు సంవత్సరాలుగా తెలంగాణ ప్రభుత్వం రూ. 1.40లక్షల కోట్లు అప్పు తెచ్చిందని, రూ. 3లక్షల కోట్లు పన్నుల రూపేనా ఆదాయం వచ్చిందని, దాదాపు రూ. 6లక్షల కోట్లు ఆదాయం వచ్చినా అన్నింటికి ప్రభుత్వం నిధులు కేటాయిస్తూ.. ఫీజుల బకాయిలు విడుదలను నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. ప్రభుత్వ భూములను వేలం వెయ్యద్దని, ఆ భూముల్లో సంక్షేమ హాస్టల్స్, గురుకుల భవనాలను, ప్రభుత్వ కార్యాలయాలను నిర్మించి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చూడాలని ఆయన డిమాండ్ చేశారు. మూసీ సుందరీకరణ పట్ల చూపిస్తున్న శ్రద్ధను విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తై ప్రభుత్వం చూపడం లేదని ఆయన విమర్శించారు. విద్యార్థులే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పే రోజులు వచ్చాయని ఆయన అన్నారు. కార్యక్రమంలో విద్యార్థి నేతలు రాహుల్, నవీన్, విజయ్, అజయ్, అర్జున్, పాల్గొన్నారు.

# ప్రియురాలి ఆత్మహత్యను తట్టుకోలేక ప్రియుడి ఆత్మహత్య

## రెండు రోజుల వ్యవధిలో ప్రేమ

## జంట ఆత్మహత్య

అక్షరకలం

రంగారెడ్డి జిల్లా ఆరుట్ల గ్రామంలో గత రెండేళ్లుగా ప్రేమించుకుంటున్న పంబాల నందిని(18), మంకు నాగరాజు(25)తమ ప్రేమ విషయం ఇంట్లో చెప్పడంతో, తమ కంటే ముందు పెళ్లి కావలసిన వారు ఉన్నారని, కొంత కాలం ఆగాలని సూచించిన తల్లిదండ్రులుదీంతో మనస్తాపానికి గురై, సోమవారం రోజు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన నందినితమ కూతురి చావుకు కారణం నాగరాజు అంటూ పోలీస్ స్టేషన్ ముందు ధర్నాకు దిగిన నందిని కుటుంబ సభ్యులు ఈ విషయం తెలుసుకుని, తీవ్ర ఆవేదనతో బుధవారం రోజు ఆత్మహత్యకు పాల్పడిన నాగరాజునందిని ఆత్మహత్యను తట్టుకోలేకనే, నాగరాజు ఆత్మహత్య చేసుకున్నాడని పోలీసులకు తెలిపిన కుటుంబ సభ్యులు...

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్, ఎస్పీ

## •కేంద్రం నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన సెంటర్ ఇంఛార్జీకి షోకాజు నోటీసు




**అక్షరకలం నల్గొండ**

తిప్పర్తి మార్కెట్ యార్డులోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో టార్పాలిన్లు,లారీల ఏర్పాటులో నిర్లక్ష్యం వహించినందుకు గాను ధాన్యం కొనుగోలు కేంద్రం ఇన్చార్జికి షోకాజ్ నోటీస్ జారీ చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. గురువారం ఆమె జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తో కలిసి తిప్పర్తి మార్కెట్ యార్డులోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనకి చేశారు. తుఫాను కారణంగా గత రెండు, మూడు రోజులు గా వర్షం వల్ల కొనుగోలు కేంద్రం లోని ధాన్యం తడిసిపోయింది. కొంత మంది రైతులనుండి ధాన్యం కొన్నప్పటికి సకాలంలో లారీ రాకపోవటం, టార్పాలిన్లు లేకపోవడంతో ధాన్యం తడిసి పోయింది.సెంటర్ ఇన్చార్జి తమకు టార్పాలిన్లు ఇవ్వలేదని, కొన్న ధాన్యాన్ని తరలించేందుకు లారీలు ఏర్పాటు చేయలేదని రైతులు జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేసారు. ఈ విషయంపై ఆగ్రహించిన కలెక్టర్ కొనుగోలు కేంద్రం నిర్వహణలో నిర్లక్ష్యం వహించినందుకుగాను కేంద్రం ఇంచార్జ్ కి షో కాజ్ నోటీస్ జారీ చేయాలని ఆదేశించారు.ధాన్యంకొనుగోలు కేంద్రాల పట్ల నిర్లక్ష్యంగా ఉండవద్దని, దీనివల్ల ధాన్యం తడిసిపోయి రైతులు ఇబ్బందులు పడతారని, కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యం నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉంటే వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, డి ఎస్ ఓ వెంకటేష్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ గోపికృష్ణ, మార్కెటింగ్ ఏడి ఛాయాదేవి, డిసిసిబి డైరెక్టర్ సంపత్ రెడ్డి ఉన్నారు.

# "ధరావత్ అనుసూర్యకు" నివాళులర్పించిన గ్రామ పెద్దలు..




**అక్షర కలం/ కారేపల్లి:**

కారేపల్లి మండలం మాణిక్యారం గ్రామం గుడి తండా గ్రామానికి చెందిన ధరావత్ అనుసూర్య గత కొన్ని రోజులుగా.అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందినారు ఆమె పవిత్ర ఆత్మకు శాంతి జరగాలని పూలతో మాలలతో ఘనంగా నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు కార్యక్రమంలో ఆదివాసి జిల్లా నేత కుర్సం సత్యనారాయణ, ఆదివాసి సీనియర్ నాయకులు కరపటి సీతారామయ్య, మాజీ.డిసిసిబి డైరెక్టర్ ధారావత్ బద్దులాలు, నాయక్ మాజీ.సర్పంచులు ధరావత్ కిషన్ నాయక్, భూక్యా .సైదా నాయక్, శ్రీను డీలర్, శ్రీను, వీరన్న ,వికాస్, సంజయ్, వారి కుటుంబానికి మనోధైర్యాన్ని ఇచ్చి ఎల్లప్పుడూ అండగా ఉంటామని పేర్కొన్నారు.

# పీఎం ధన్ ధాన్య కృషి యోజన పథకం వార్షిక ప్రణాళిక పై కలెక్టర్ సమీక్ష.

అక్షర కలం/నారాయణపేట జిల్లా ప్రతినిధి, అక్టోబర్– 30.

పీఎం ధన్ ధాన్య కృషి యోజన పథకం అమలుకు వార్షిక ప్రణాళిక తయారీ పై గురువారం కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్ తో కలిసి లైన్ డిపార్ట్ మెంట్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ముందుగా అనుకున్నట్లు సహజ మరియు సేంద్రీయ వ్యవసాయాన్ని విస్తరించడం, రైతుల ఆదాయం, గ్రామీణ జీవనోపాధికి మద్దతు ఇస్తూ స్థిరమైన వాతావరణ స్థితిస్థాపక వ్యవసాయాన్ని స్వీకరించడమే లక్ష్యంగా ప్రణాళికను రూపొందించాలన్నారు. అయితే జిల్లాలో ఆ పథకం అమలుకు సంబంధిత శాఖల అధికారులు తమ తమ శాఖలకు సంబంధించిన అన్ని పారామీటర్లు ఉండేలా చూసుకోవాలన్నారు. బేస్ లైన్ సర్వే లో పూర్తి వివరాలు నమోదు చేసి, వార్షిక ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు. ఆయా శాఖల పురోగతికి సంబంధించి వార్షిక ప్రణాళికతో పాటు ఐదేళ్ల కోసం ముందస్తు సమగ్ర ప్రణాళికను కూడా తయారు చేయాలని ఆమె తెలిపారు. వ్యవసాయ శాఖ, పశు సంవర్ధక, , పాడి పరిశ్రమ, మత్స్య, హార్టికల్చర్ శాఖల అధికారులు తమ తమ శాఖల పూర్తి వివరాలతో సమగ్ర ప్రణాళిక తో పాటు డాక్యుమెంటరీ, అలాగే పీ పీ టీ ని తయారు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆ పథకం నోడల్ అధికారి సాయి బాబా, డిఆర్డిఓ మొగులప్ప, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, జిల్లా మత్స్యశాఖ అధికారి రహమాన్, నాబార్డ్ జిల్లా మేనేజర్ షణ్ముఖ చారి, ఎల్ డి ఎం విజయ్ కుమార్, నీటిపారుదల శాఖ ఈ. ఈ. బ్రహ్మానందరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రెడ్డి,పశుసంవర్ధక శాఖ అధికారి ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# ఉమ్మడి నల్గొండ జిల్లాను అన్ని విధాల ఆదుకోవాలి

**మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**
**ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన**
**వరి, పత్తి పంటలు పెద్ద ఎత్తున దెబ్బతిన్నాయి**
**2లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఐకెపి సెంటర్లో ఉంది**
**ప్రాణనష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాం**
**దెబ్బతిన్న రోడ్ల తాత్కాలిక పునరుద్ధరణకు సుమారు 7కోట్లు,**
**శాశ్వత పునరుద్ధరణకు 225 కోట్ల వరకు ఖర్చు అవుతుందనీ అధికారుల అంచనాలు**
**సహకరించాలని ముఖ్యమంత్రిని రిక్వెస్ట్ చేసిన ఆర్ అండ్ బి మంత్రి కోమటిరెడ్డి**





**అక్షరకలం నల్గొండ**

మొంథా తుఫాను కారణంగా భారీ వర్షాల నేపథ్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రైతులు తీవ్రంగా నష్టపోయారు. వరి, పత్తి పంటలు పెద్ద ఎత్తున దెబ్బతి న్నాయి. 2లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఐకెపి సెంటర్లో ఉంది. దెబ్బతిన్న రోడ్ల తాత్కాలిక పునరుద్ధరణకు సుమారు 7కోట్లు, శాశ్వత పునరుద్ధరణకు 225 కోట్ల వరకు ఖర్చు అవుతుందనీ అధికారుల అంచనాలు వేశారని అన్ని విధాల ఆదుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రిని రాష్ట్ర రోడ్లు, భవనాల మంత్రి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి విజ్ఞప్తి చేశారు. గురువారం సిఎం రేవంత్ రెడ్డి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న మంత్రి తుఫాన్ వల్ల ఉమ్మడి నల్గొండ జిల్లా లో జరిగిన నష్టాన్ని వివరించారు. రోడ్లు భవనాలు శాఖ పూర్తి అప్రమత్తంగా ఉన్నదని తెలిపారు. మొంథా తుఫాను ఎఫెక్ట్ తో ఆర్ అండ్ బి రోడ్లు 334 లోకేషన్స్ లో 230 కి.మీ దెబ్బతిన్నాయి. ఆర్ అండ్ బి ఈఎన్సి, సిఈలు, ఫీల్డ్ ఇంజనీర్లను అప్రమత్తం చేశాను. ప్రాణనష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాం. దెబ్బతిన్న,కోతకు గురైన రోడ్లు,బ్రిడ్జిలు, కాజ్ వే ల తాత్కాలిక పునరుద్ధరణకు, శాశ్వత పునరుద్ధరణకు సహకరించాలని కోరారు. తుపాన్ వల్ల అకాల వర్షాలతో ఉమ్మడి నల్గొండ వ్యాప్తంగా రైతులు తీవ్రంగా నష్టపోయారని సిఎం దృష్టికి తీసుకువెళ్లారు. వరి,పత్తి పంటలు పెద్ద ఎత్తున దెబ్బతిన్నాయి. వరి ధాన్యం సుమారు 2లక్షల మెట్రిక్ టన్నులు ఐకెపి సెంటర్లో ఉంది. మన ప్రజా ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వం అని గుర్తు చేస్తూ తడిసిన ధాన్యాన్ని కూడా కొని వెంటనే మిల్లులకు తరలించేలా ముఖ్యమంత్రి, సివిల్ సప్లై మినిస్టర్ చొరవ చూపాలని పేర్కొన్నారు. సేకరించిన ధాన్యం వెంటనే మిల్లులకు తరలించేలా మిల్లర్లు వెంటనే ఆ ధాన్యాన్ని తీసుకునేలా చూడండని కోరారు. పత్తి తేమ శాతానికి సంబంధించి ఇప్పటికే సీసీఐ చైర్మన్ లలిత్ కుమార్ గుప్తా ను ముంబై వెళ్లి మరి కలసి రైతుల పక్షాన ప్రత్యేక విజ్ఞప్తి చేశాను. తేమ శాతంలో సడలింపులు ఇచ్చి తెలంగాణ పత్తి రైతులను ఆదుకోవాలని కోరాను. అకాల వర్షాలతో తీవ్రంగా నష్టపోయిన ఉమ్మడి నల్గొండ జిల్లా రైతాంగం పై ప్రత్యేక దృష్టి సారించి వారిని ఆదుకోవాలని ముఖ్యమంత్రి ని రిక్వెస్ట్ చేశారు. మంత్రి క్వార్టర్స్ నుండి పాల్గొన్న వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి తో పాటు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కూడా ఉన్నారు.

# 2కే రన్ ను విజయవంతం చేయాలి

## పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్

**అక్షర కలం, మందమర్రి అక్టోబర్ 30:**



సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో శుక్రవారం రన్ ఫర్ యూనిటీ పేరుతో నిర్వహించూ 2కే రన్ లో ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని, విజయవంతం చేయాలని పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ కోరారు. గురువారం పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, దేశ ఐక్యతకు ప్రతీక అయిన ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని జాతీయ ఏక్తా దివస్" వేడుకలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా, జాతీయ సమైక్యతను చాటిచెప్పేలా రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని పట్టణ పోలీస్ విభాగం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. ఈ 2కే రన్ శుక్రవారం ఉదయం 7 గంటలకు పట్టణంలోని సింగరేణి మైదానం నుండి ప్రారంభమై పట్టణంలోని పాత బస్టాండ్ వరకు సుమారు రెండు కిలోమీటర్ల దూరం కొనసాగుతుందని తెలిపారు. పట్టణ ప్రజలందరూ, యువతీ యువకులు, పెద్దలు అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరు అధిక సంఖ్యలో ఈ 2కే రన్లో పాల్గొని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

**జాతీయ సమగ్రతకు నిలువెత్తు రూపం సర్దార్ వల్లభాయ్ పటేల్**

సర్దార్ వల్లభాయ్ పటేల్ స్వాతంత్ర్య భారతదేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. వందలాది స్వదేశీ సంస్థానాలను దేశంలో విలీనం చేసి, దేశాన్ని ఒకే తాటిపైకి తీసుకురావడంలో ఆయన అచంచలమైన కృషి, అకుంఠిత దీక్ష ఎప్పటికీ మరువలేమని తెలిపారు. ఆయన దార్శనికత, రాజనీతిజ్ఞత కారణంగానే నేడు మనం చూస్తున్న సమగ్ర భారతదేశం సాధ్యమైందన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ కేవలం ఒక రాజకీయ నాయకుడు మాత్రమే కాదని, దేశభక్తికి, త్యాగానికి, అంకితభావానికి నిలువెత్తు నిదర్శనమని కొనియాడారు. ప్రజలందరినీ ఐక్యంగా ఉంచాలనే ఆయన ఆశయం నేటికీ మనందరికీ స్ఫూర్తినిస్తోందని తెలిపారు. రన్ ఫర్ యూనిటీ తో సర్దార్ పటేల్ ఆశయాలను స్మరించుకుంటూ, మన దేశ సమగ్రతను, ఐక్యతను పెంపొందిం చాల్సిన అవసరాన్ని గుర్తు చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ రన్లో పాల్గొనడంతో మనం సర్దార్ పటేల్ వారసత్వాన్ని గౌరవించడమే కాకుండా, భవిష్యత్ తరాలకు ఐక్యతా సందేశాన్ని అందిద్దామని తెలిపారు. అందరూ ఈ మహత్తర కార్యక్రమంలో భాగస్వాములై, విజయవంతం చేయాలని కోరారు.

# ఎలాంటి షరతులు లేకుండా తడిసిన ధాన్యం కొనుగోలు చేయాలి.ఎసిపిఎం

**అక్షరకలం నల్గొండ**

తుఫాన్ కారణంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తడిసిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి. సలీం పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో 9వ వార్డు నరసప్ప గూడెంలో ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులతో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు రోజులుగా వరుసగా కురుస్తున్న వర్షాల కారణంగా ధాన్యం తడిసి మొలకలు వచ్చాయని రంగు మారిందని అన్నారు రైతు కష్టపడి పండించి తీసుకొచ్చిన ధాన్యాన్ని సకాలంలో ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడంతో రైతులు తీవ్ర నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలం రీత్యా తేమశాతాన్ని 20 వరకు ఉన్న తీసుకునే విధంగా జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు ధాన్యం కొనుగోలు కేంద్రంలో భద్రపరచుకోవడానికి పట్టాలు కూడా అందుబాటులో లేవని తేమశాతం వచ్చిన తర్వాత బస్తాలు ఇవ్వకపోవడంతో వర్షాలకు తడిసి మళ్ళీ తేమశాతం పెరుగుతుందని అన్నారు తక్షణమే ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఉన్న రైతులు ధాన్యాన్ని కొనుగోలు చేసి తరలించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ, కుంభం కృష్ణారెడ్డి, అవుట రవీందర్, సర్దార్ అలీ ,అక్కలాయిగూడెం శాఖ కార్యదర్శి బచ్చుగొని మల్లేష్, సభ్యులు బొమ్మ నాగరాజు, రైతులు పిల్లి మల్లేష్, తోకల వెంకన్న, చిన్నాల యాదయ్య, బచ్చుగోని వెంకన్న, పిల్లి వెంకటమ్మ, నాగమణి, రేణుక, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# బకాయిలు చెల్లించకుంటే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించుతాం

**రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలి**
**ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యులు ఖమ్మంపాటి శంకర్**
**ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కాలేజీల బంద్ ప్రశాంతం**




**అక్షరకలం నల్గొండ**

పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజ్ రీయింబర్స్మెంట్ విడుదల చేయకుంటే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దెదించుతామని ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యులు ఖమ్మంపాటి శంకర్, జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ లు హెచ్చరించారు.భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపు లో బాగం గా గురువారం జిల్లా కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, బిటెక్, డీగ్రీ కళాశాలలు మెడికల్ కాలేజీ లు బంద్ నిర్వహించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు తాము అధికారంలోకి వస్తే స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్ మెంట్ సకాలంలో విడుదల చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి మాటలు కోటలు దాడుతున్నాయన్నారు. రాష్ట్రంలో స్కాలర్షిప్ ఫీజు నెంబర్స్ విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతూ విద్యార్థులను అనేక ఇబ్బందులకు గురి చేస్తుంటే స్వయంగా ప్రైవేట్ కళాశాల యజమాన్యాలు కళాశాలలో నడపలేమంటూ తెలంగాణ రాష్ట్రంలో సమ్మెబాట పడుతుంటే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిద్రపోతుందా అని ప్రశ్నించారు. ప్రజాధనాన్ని లూటీ చేస్తూ విద్యార్థుల ఇవ్వవలసిన స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్ మెంట్ ఇవ్వకుండా స్కాలర్షిప్ ఫీజ్ నెంబర్స్ మెంటల్ అడుగుతున్న కళాశాలలపై విజిలెన్స్ దాడులు చేపట్టడం కాంగ్రెస్ ప్రభుత్వానికి సిగ్గుచేటు అన్నారు. విద్యార్థుల పక్షాన గత బిఆర్ ఎస్ ప్రభుత్వం ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరించడం దుర్మార్గమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పేద మధ్యతరగతి విద్యార్థులు చదువులు ముందుకు పోవాలంటే స్కాలర్షిప్ ఫీజు నెంబర్స్ తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వేల కోట్ల రూపాయలు స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు ఉన్నాయి తప్ప తెలంగాణ రాష్ట్రంలో ఏ ఒక్క ఎమ్మెల్యే జీతమైనా పెండింగ్ లో ఉందా ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. తక్షణమే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, ఫీజ్ రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులతో కలిసి కాంగ్రెస్ ప్రభుత్వం పై చావు రేవో తేల్చుకుంటామని, విద్యార్థులతో పెట్టుకుంటే ప్రభుత్వం పునాదులు కదులుతాయి అన్న సత్యాన్ని మర్చిపోవద్దు అని హెచ్చరించారు. పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయకుంటే రాష్ట్ర ముఖ్యమంత్రి వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర విద్యా సంస్థల బంద్ కు బిసి రాజ్యాధికారం విద్యార్థి సంఘ నాయకులు మారం సతీష్, గడగోజు విజయ్ మద్దతు తెలిపారు. బిసి రిజర్వేషన్ ల పేరుతో కాలయాపన చేస్తూ ఇటు విద్యార్థుల ను, బిసిలను రేవంత్ రెడ్డి సర్కార్ మోసం చేస్తుందని ఆరోపించారు. స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయకుంటే అన్ని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రంలో సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు గుండాల నరేష్, బండి మహేష్, నల్లగొండ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ఎం.ఏ.సైఫ్, మారుపాక కిరణ్, నవదీప్ రియాజ్, సాయి, సాయి వేంకటట్, ఆడిల్, చైతు, వేణు, వరుణ్, కార్తీక్, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

# మొంథా తుఫాను పట్ల అప్రమత్తంగా ఉండాలి

## ఏ. రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్లు ,ఎస్పీలు,అధికారులను ఆదేశించారు.

సూర్యాపేట అక్షర కలం



గురువారం ఆయన హైదరాబాద్ నుండి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు , ఇతర ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్రంలోని మంత్రులు ,జిల్లా కలెక్టర్లు ,ఎస్పీలు,జిల్లా అధికారులతో తుఫాను ప్రభావం పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. 16 జిల్లాలపై తుఫాను ప్రభావం ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరించింది, దీనిపై ముందస్తు చర్యలు తీసుకున్నా ఇది వరి కోతల కాలం అయినందున అనుకోని ఉపద్రవం రైతులకు ఆవేదన మిగులుస్తోంది, అధికారులు అప్రమత్తంగా ఉండాలి.అందరి సెలవులు రద్దు చేసి క్షేత్రస్థాయిలో పర్యటించేలా చూడాలని కలెక్టర్లకు ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. ఈదురు గాలులతో విద్యుత్ అంతరాయం కలగుండా విద్యుత్ శాఖ అప్రమత్తంగా ఉండాలి .రోడ్లపై బ్రిడ్జిలు, లో లెవల్ కాజ్ వే ల వద్ద, దెబ్బతిన్న రోడ్ల వద్ద ట్రాఫిక్ ను డైవర్ట్ చేయాలి. ప్రజలు అవసరమైతే తప్ప రోడ్లపైకి రాకుండా అవగాహన కల్పించాలి. అవసరమైనచోట అత్యవసర వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలి.24 గంటలు ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షించాలి.అధికారులతో సమన్వయం చేసుకుని ఉమ్మడి జిల్లాల మంత్రులు కలెక్టర్లను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలి .జిల్లా కలెక్టర్లు ఎప్పటికప్పుడు సమాచారాన్ని సంబంధింత జిల్లా ఇంచార్జ్ మంత్రికి తెలపాలి. వాగులు పొంగిపొర్లుతున్న నేపథ్యంలో స్థానిక ప్రజలను అప్రమత్తం చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలి.ప్రాజెక్టుల ఇన్ ఫ్లో, అవుట్ ఫ్లో ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి.ముందు జాగ్రత్త చర్యగా అన్ని ప్రాజెక్టుల ఇంజనీరింగ్ అధికారులు ప్రాజెక్టుల వద్ద అందుబాటులో ఉంటూ ప్రాజెక్టుల్లో కొద్ది మొత్తంలో ఖాళీగా ఉంచుకోవాలి. పరివాహక ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలి. ప్రాణనష్టం, పశు నష్టం, పంట నష్టం జరగకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలి. ఏ ఒక్కరి ప్రాణాలకు నష్టం జరగడానికి వీల్లేదు. తుఫాను ప్రభావిత జిల్లా ఇంచార్జ్ మంత్రులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలి.క్షేత్ర స్థాయిలో పర్యటించి ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలి. వారిని ఆదుకునే ప్రయత్నం చేయాలి .ప్రజలను ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ఇన్చార్జిలను నియమించాలి. ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవాలి. వర్షాల దృష్ట్యా పంచాయతీరాజ్, మున్సిపల్, వైద్య ఆరోగ్య శాఖలు అప్రమత్తంగా ఉండాలి. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తంకుమార్ రెడ్డి, రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రెవెన్యూ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, తదితరులు మాట్లాడారు. జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ , జిల్లా ఎస్పీ కే నరసింహ , రెవెన్యూ అదనపు కలెక్టర్ కేసీతా రామారావు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

# ఉద్యమాల పురిటిగడ్డ "ఉసిరికాయలపల్లి"

## జమిలి చిత్రపటానికి నివాళ్లు అర్పిస్తున్న సీపీఐ(ఎం) నేతలు తమ్మినేని- జాన్ వెస్లీ..





అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

కారేపల్లి : ఉద్యమ నాయకులను అందించిన పురిగడ్డ, భూపోరాటాల ఉద్యమగడ్డ ఉసిరికాయలపల్లిఅని సీపీఐ(ఎం)కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం అన్నారు. ఇటీవల మృతి చెందిన తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ మాతృమూర్తి జమిలి సంస్మరణ సభ గురువారం సింగరేణి మండలం ఉసిరికాయలపల్లిలో మాజీ సర్పంచ్ బానోత్ బన్సీలాల్ అధ్యక్షత జరిగింది. జరిగింది. ఈసభలో తమ్మినేని వీరభద్రం, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీలు పాల్గని జమిలి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా తమ్మినేని మాట్లాడుతూ ఉసిరికాయలపల్లి ప్రాంతంలో సీపీఐ(ఎం) నెరిపిన భూ పోరాటం ద్వారా భూస్వామి పర్సా కృష్ణారావు కు చెందిన 6 వేల ఎకరాల భూమిని పంచిన చరిత్ర ఉందన్నారు. తర్వాత పోరాటాల పరిణామంలో భూస్వాములే దిగివచ్చి ఉదార స్వభావం చూపారన్నారు. ఎంతో చరిత్ర ఉన్న ఉసిరికాయలపల్లి నుండి మూడ్ శోభన్ లాంటి నాయకత్వం వచ్చిందన్నారు. నిరుపేద కుటుంబమైనా తమ కుమారులు ఉన్నతంగా ఎదగాలని సమాజానికి సేవ చేయాలని జమిలి తపించడం గొప్ప విషయమన్నారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ మాట్లాడుతూ మూడు శోభన్ లాంటి పోరాట వీరుడికి జన్మనిచ్చిన తల్లి మూడు జమ్లి అని, ఆమె స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలలోకి తమ వారసులను పంపించాలని కోరారు. అంతకుముందు జమిలి కుటుంబ సభ్యులు మూడ్ శోభన్, మోహన్, రవి, కుమార్తె లలిత, అల్లు బాలును సానుభూతిని తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, ఎండి అబ్బాస్, ఖమ్మం, భద్రాద్రికొత్తగూడెం జిల్లాల కార్యదర్శులు నున్నా నాగేశ్వరావు, మచ్చ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు బుర్రి ప్రసాద్, స్కైలాబ్ బాబు, శ్రీరాం నాయక్, అన్నవరపు కనకయ్య, మాచర్ల భారతి, బండి రమేష్, ఎస్టీఎఫ్ జాతీయ కన్వీనర్ చావా రవి, పిట్టల రవి, డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి కోట రమేష్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్య వీరభద్రం ,బంతు రాంబాబు, మాదినేని రమేష్, ఎర్రా శ్రీనివాసరావు, రేపాకుల శ్రీనివాస్, కొలగాని బ్రహ్మచారి, అన్నవరపు సత్యనారాయణ, లిక్కి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరావు, మెరుగు రమణ, ఎస్ఏ నబి, నవీన్ రెడ్డి, బషీర్, భూక్య రమేష్, మండల కార్యదర్శి కె.నరేంద్ర, వజ్జా రామారావు, కొండబోయిన ఉమావతి, ఇల్లందు మున్సిపల్ మాజీ చైర్మన్ డి. వెంకటేశ్వర్లు, కోటమైసమ్మ దేవస్థానం చైర్మన్ పర్సా పట్టాబి రామారావు, సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ నాయకులు తేజ్యానాయక్, కాంగ్రెస్ మహిళా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, నాయకులు దేవ్లా నాయక్, టీటీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్, టీడీపీ మండల అధ్యక్షులు పోలూరి రామారావు, నాయకులు కేసగాని రామ్మూర్తి, కేలోత్ రవి, ఆర్.మంగయ్య, కేసగాని ఉపేందర్, చందర్, సైదులు, కరపల్లి రాయమల్లు, ముక్కా సీతారాములు, కిరణ్, క్రిష్ణ, రమేష్, సురేష్, గోపాల్, అబ్బాస పాల్గని నివాళులు అర్పించారు.

# రేషన్ కార్డుదారులకు నాన్ ఓవెన్ సంచి పంపిణీ

## జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 30:






నిరుపేద, అర్హులైన రేషన్ కార్డుదారులకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రభుత్వం సన్న బియ్యం అందిస్తుందని, నవంబర్ 1వ తేదీ నుండి చౌక ధరల దుకాణాలలో రేషన్ కార్డుదారులకు నాన్ ఓవెన్ సంచి అందించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా రేషన్ సన్న బియ్యం కొరకు ఒక వేలిముద్ర, నాన్ ఓవెన్ సంచి కొరకు ఒక వేలిముద్ర ఇవ్వవలసి ఉంటుందని తెలిపారు. ఏ చౌక ధరల దుకాణంలో రేషన్ కార్డు కలిగి ఉన్నారో అక్కడ మాత్రమే వేలిముద్రతో నాన్ ఓవెన్ సంచి ఇవ్వబడుతుందని, పోర్టబిలిటీ విదానం ద్వారా ఇతర షాపులలో రేషన్ బియ్యం పొందే వారికి నాన్ ఓవెన్ సంచి ఇవ్వబడదని, రేషన్ కార్డుదారులు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.

# కమ్యూనికేషన్స్, ఐటీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో పాల్గొన్న ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

కమ్యూనికేషన్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ స్టాండింగ్ కమిటీ సమావేశం గురువారం ఢిల్లీలో జరగగా.. ఆ కమిటీ సభ్యులైన ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి హాజరయ్యారు. డిజిటల్ వృద్ధికి చేపట్టాల్సిన ప్రణాళికకు సంబంధించి.. పలు సూచనలు చేశారు. నూతనంగా ఏర్పాటైన ఈ కమిటీలో.. వరుసగా రెండోసారి స్థానం దక్కించుకున్న ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి.. స్పెక్ట్రమ్ నిర్వహణకు సంబంధించి పలు కీలక సూచనలు చేశారు.



# నేటి ఎస్ఎఫ్ఐ బంద్ సక్సెస్...కొప్పుల రవీందర్




అక్షర కలం/భద్రాచలం

నేడు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్ పిలుపులో భాగంగా భద్రాచల పట్టణంలో బంద్ విజయవంతంగా జరిగిందని జిల్లా ఉపాధ్యక్షుడు కొప్పుల రవీంద్ర అన్నారు.ఇంటర్మీడియట్, ఇంజనీరింగ్, ఆల్ ప్రొఫెషనల్ డిగ్రీ,పీజీ విద్యాసంస్థలు యూనివర్సిటీలు బంధు నిర్వహించడం జరిగింది.. ఈ సందర్భంగా రవీంద్ర మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో వున్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్స్ విడుదల చేయాలని, ఫీజు బకాయిలతో సంబంధం లేకుండా విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వాలని, సర్టిఫికెట్ ఇవ్వకుండా ఫీజులను డిమాండ్ చేసి వసూలు చేస్తున్న విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.సీఎం రేవంత్ రెడ్డి ఫీజులు అడిగితే విజిలెన్స్ దాడులు చేస్తామని, బెదిరింపులు చేయటం దుర్మార్గపు చర్య అని ఎస్ఎఫ్ఐ ఈ చర్యలను వ్యతిరేకిస్తుందని అన్నారు. రియంబర్స్మెంట్ అడిగితే విజిలెన్స్ దాడులు చేయడంపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం సిగ్గుమాలిన చర్య భావిస్తున్నాం అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, తక్షణమే బకాయిలు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేసారు. నేడు జరిగిన బంద్ రాష్ట్ర ప్రభుత్వానికి కనువిప్పు కావాలని, విద్యార్థులకు తక్షణమే స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వాలని అన్నారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం రానున్న కాలంలో ఎస్ఎఫ్ఐ ఉద్యమాలకు సిద్ధపడుతుందని హెచ్చరించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం సిగ్గు తెచ్చుకొని విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గడ్డం చందు వర్ధన్, దేవా, సందీప్ ,సురేష్ ,కిషోర్, రామ్ కుమార్, సాయి ,తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి పట్టివేత

అక్షర కలం/ భద్రాచలం



డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొ అండ్ ఎక్స్చేంజ్ ఖమ్మం జనార్దన్ రెడ్డి మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రొ అండ్ ఎక్సైజ్ అధికారి ఎస్ జానయ్య ఆదేశానుసారం నిర్వహించిన వాహన తనిఖీల లో భాగంగా భద్రాచలంలో ఈ రోజుఆర్టీవో చెక్పోస్ట్ ఎదురుగా ఒక కారును అనుమాన స్పదంగాసోదా చేయక అందులో ఎండు గంజాయి లభించినది సుమారుగా ఇరవై ఐదు కేజీలు ఉన్నది వారి నుండి కారును ఒకమొబైల్ ఫోనును స్వాధీన పరచుకోవడం జరిగినది కారులో మహమ్మద్ హుస్సేన్ పై కేసు నమోదు చేసి రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించడం జరిగినది దాడులలో ప్రొ అండ్ ఎక్స్చేంజ్ ఇన్స్పెక్టర్ షేక్ రహీమ్ మున్నా బేగం, ఎస్ డి అలీమ్, కే బాబు, వి వీరబాబు, టి లలిత,ఎం నీలవేణి,ఎం కిరణ్,ఆర్ రాజేష్, ఎం మోహన్, ఆర్ సుజాత,పాల్గొన్నారు.

# అవగాహన సదస్సు

అక్షర కలం/ భద్రాచలం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు భద్రాచల పట్టణ ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, సిఐ నాగరాజు, ట్రాఫిక్ తిరుపతిరావు టౌన్ ఎస్ఐ, సతీష్,ఎస్ఐ రామకృష్ణ ఏఎస్ఐ శంకర్, పోలీస్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో గంజాయి డ్రగ్స్ మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని భద్రాచలంలో ఉన్న అన్ని ఆటో యూనియన్ల ప్రెసిడెంట్లను పిలిపించి వారి యొక్క సభ్యులను పిలిచి అవగాహన సదస్సు పెట్టారు ఈ కార్యక్రమంలో శ్రీ సీతారామ రామాలయం ఆటో యూనియన్ నుంచి నలభై మంది ఆటో డ్రైవర్లు మరియు ప్రజలు తదితరులు యొక్క కార్యక్రమానికి పాల్గొన్నారు




# తుఫాన్ బాధిత రైతులకు భరోసా ఇవ్వాలి

## నష్టంపై స్పందించని కేంద్ర, రాష్ట్రాలు

## రూ.50వేలు పరిహారం అందించాలి - సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ



అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:




కారేపల్లి : మొంథా తుఫాన్ తో చేతికి వచ్చిన పంట తుడిచిపెట్టకపోయిందని, తుఫాన్ బాధిత రైతులకు కేంద్ర, రాష్ట్రాలు భరోసా కల్పించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ డిమాండ్ చేశారు. గురువారం ఖమ్మం జిల్లా సింగరేణి మండలంలో పంటలను జాన్‌వెస్లీ నాయకత్వంలో సీపీఐ(ఎం) బృందం పంటలను పరిశీలించారు. ఈసందర్భంగా జాన్‌వెస్లీ మాట్లాడుతూ తెలంగాణలో 10 జిల్లాలో తుఫాన్‌తో పంటలు తీవ్ర నష్టపోయాయన్నారు. తుఫాన్‌తో వీచిన గాలులు, వర్షానికి పంట పోలాలు నీటిలో మునగటం, నేలవారటం జరిగిందన్నారు. రాష్ట్రంలో తీతకు వచ్చిన పత్తి పంట చేనులోనే వర్షానికి తడిసి ముద్దైందన్నారు. రాష్ట్రంలో 30 వేల ఎకరాలలో వరి పంటకు నష్టం వాటిల్లిందన్నారు. తుఫాన్‌తో రైతులు అతులాకుతలం అవుతున్న కేంద్ర,రాష్ట్ర పాలకులు నేటికి స్పందించక పోవటంతో విచారకరమన్నారు. రాష్ట్రం ప్రభుత్వం పంట నష్టంపై విచారించి కేంద్రానికి నివేధిక పంపాలన్నారు. కేంద్రం ప్రభుత్వం రైతుల విషయంలో తాత్సర్యం చేయకుండా వెంటనే ఎకరాకు రూ.50 వేల పరిహారం ఇచ్చేలా నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వర్షానికి తడిసి పంటలను మార్కెట్ రేటు ప్రకారం కొనుగోలు చేసి రైతు మనోధ్యైర్యం చెడకుండా చూడాలన్నారు. తుఫాన్ నష్టంపై సరిగా స్పందించకుంటే బాధితులతోపాటు , రైతులను సమీకరించి అందోళనకు దిగుతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు అబ్బాస్, రమావత్ శ్రీరాంనాయక్, స్కైలాబ్‌బాబు, ఎర్ర శ్రీనివాసరావు, మెరుగు రమణ, నవీన్‌రెడ్డి, మండల కార్యదర్శి కే.నరేంద్ర, నాయకులు కరకపల్లి రాయమల్లు, రావూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజు బీఆర్ఎస్ నాయకులతో కలిసి క్రిస్టియన్ ప్రముఖులతో సమావేశం

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

క్రిస్టియన్ ప్రముఖులు బీఆర్ఎస్ కు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు.బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, తెలంగాణ ఫుడ్స్ ఛైర్మన్ రాజీవ్ సాగర్,బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్, పార్టీ ములుగు జిల్లా శాఖ అధ్యక్షులు లక్ష్మణ్ రావు, సీనియర్ నాయకుడు గోసుల శ్రీనివాస్ యాదవ్ తదితరులు ఇందిరా నగర్ లో గురువారం పలువురు క్రిస్టియన్ ప్రముఖులతో సమావేశమయ్యారు.సమావేశానికి హాజరైన క్రిస్టియన్ ప్రముఖులు విద్యాసాగర్ రావు,జోసెఫ్ నాగేశ్వర్,విజయ్ కుమార్, రాకేష్,విలియం, ప్రశాంత్,లియో లూయిస్, సల్మాన్ రాజ్,ఉదయ్ బాబు మోహన్,మోజెస్ తదితరులకు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు సుపరిపాలనలో మైనారిటీల సంక్షేమం, సముద్ధరణ, భద్రత కోసం జరిగిన కృషిని,అమలు చేసిన పథకాల గురించి రవిచంద్ర, సుదర్శన్ రెడ్డి,రాజీవ్ సాగర్ లు వివరించారు.ఈ సందర్భంగా క్రిస్టియన్ ప్రముఖులు స్పందిస్తూ, తాము తెలంగాణ ఉద్యమంలో కూడా చురుగ్గా పాల్గొన్నామని, బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతకు సంపూర్ణ మద్దతునిస్తామని తెలిపారు.అందరికి శుభం జరుగాలని ఆకాంక్షిస్తూ వారు ప్రత్యేక ప్రార్థన చేశారు.



# నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలి... డీఎస్పీ నల్లపు లింగయ్య

**అక్షర కలం/నారాయణపేట జిల్లా ప్రతినిధి – అక్టోబర్ – 30.**

వార్షిక తనిఖీల్లో భాగంగా డీఎస్పీ నల్లపు లింగయ్య గురువారం దామరగిద్ద పోలీస్ స్టేషన్ ను తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ గారు స్టేషన్ నిర్వహణ, రికార్డుల నిర్వహణ విధానాలు, పెండింగ్‌లో ఉన్న కేసుల పురోగతిపై సమీక్ష చేపట్టారు. స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, సిబ్బందికి అందుబాటులో ఉన్న సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ గారు మాట్లాడుతూ... మండల పరిధిలో నేరాల నియంత్రణపై పటిష్ట చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదులు, పౌరుల పట్ల మర్యాదగా, స్నేహపూర్వకంగా వ్యవహరించాలి అని తెలిపారు. ఫిర్యాదులు పెండింగ్లో ఉండకుండా త్వరగా పరిష్కారం చూపాలని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల దృష్టిలో ఉంచుకొని ముందస్తు ప్రణాళిక ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. పాత నేరస్తులు రౌడీషీటర్స్, సస్పెక్స్ పర్సన్స్ పై నిఘా ఉంచాలని, వాళ్ల వివరాలు సేకరించి నిరంతరం తనిఖీ చేస్తూ ఉండాలని తెలిపారు. విలేజ్ పోలీస్ ఆఫీసర్స్ తమ కేటాయించిన గ్రామాల్లో విధిగా పర్యటించాలని ప్రజలతో మమేకమవుతూ ప్రజా సమస్యలు తెలుసుకోవాలని సూచించారు. పోలీస్ సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకుని ఎస్పీ దృష్టిలో ఉంచి సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని డిఎస్పీ గారు తెలిపారు. పోలీస్ సిబ్బంది క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని సాంకేతిక వ్యవస్థపై పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. విధుల్లో సమర్థతతో నేరాల నియంత్రణకు కృషి చేయాలి. ముఖ్యంగా మహిళలు, పిల్లలకు సంబంధించిన కేసుల్లో త్వరితగతిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలి అని డీఎస్పీ తెలిపారు. ఈ తనిఖీల్లో సీఐ శివశంకర్, ఎస్సై రాజు, మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





# వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో అవినీతికి పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు

**చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ (సిఎస్) శశిధర్ రాజు**



**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 30:**

ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధరతో రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేస్తుందని, ఈ ప్రక్రియలో అవినీతికి పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ (సిఎస్) శశిధర్ రాజు తెలిపారు. 2024– 25 రబీ సీజన్ వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో జిల్లాలోని జైపూర్ మండలం నర్సింగాపూర్ గ్రామంలో డిసిఎంఎస్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రం నిర్వాహకులతో పాటు అవకతవకలలో భాగస్వామ్యులైన రామారావు పేట గ్రామంలోని సుముఖ ఆగ్రో ఇండస్ట్రీస్ యజమానులు, మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణాధికారి, 8 మంది రైతులు, ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్ లపై రాష్ట్ర పౌరసరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య ఆదేశాల మేరకు పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీకళ జైపూర్ పోలీస్ స్టేషన్ లో 316 క్లాస్ 5, 318 క్లాస్ 4 సెక్షన్ల కింద క్రిమినల్ కేసు నంబర్ 207/25 నమోదు చేశారని తెలిపారు. ఈ కేసులో 1 కోటి 39 లక్షల రూపాయల ప్రజాధనం దుర్వినియోగం చేశారని, జిల్లాలో 740 ఎకరాలలో 6 వేల 322.6 క్వింటాళ్ల ధాన్యమును 8 మంది రైతుల వద్ద నుండి కొనుగోలు చేసి 1 కోటి 39 లక్షల రూపాయలు జమ చేసినట్లుగా ఆన్లైన్ ప్యాడి ప్రొక్యూర్ మెంట్ మేనేజ్మెంట్ సిస్టం లో తప్పుడు సమాచారాన్ని నమోదు చేశారని, వీటితో పాటు రవాణా ఖర్చుల కింద 1.90 లక్షల రూపాయల ట్రక్ చిట్టీలు సృష్టించి నమోదు చేశారని తెలిపారు. జైపూర్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగిందని, పోలీసు శాఖ ఆధ్వర్యంలో దర్యాప్తు కొనసాగుతుందని తెలిపారు. రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమంలో ఎవరైనా అవకతవకలకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓఎస్డి శ్రీధర్ రెడ్డి, ఇన్స్పెక్టర్ అజయ్ బాబు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమం కేవలం కాంగ్రెస్ హయాంలనే జరుగుతుంది.

**పఠాన్ చెరువు నియోజకవర్గ ఇన్చార్జి వి.హనుమంతు రెడ్డి:**

**హైదరాబాద్: అక్టోబర్ 30, ( అక్షర కలం):**

ప్రజా సంక్షేమం కేవలం కాంగ్రెస్ హయంలోనే జరుగుతుందని పఠాన్ చెరువు నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమంతురెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని వెంగళ్రావు నగర్ డివిజన్ లో జరిగిన ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. డివిజన్ లో డోర్ టు డోర్ ప్రచారం చేస్తు కాంగ్రెస్ నవీన్ యాదవ్ ను అధిక మెజారిటీ తో గెలిపించాలని ఓటర్లని అభ్యర్దించారు. ఈ సందర్భంగా హనుమంతు రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ హయంలోనే ప్రజలకు నిరుద్యోగులకు, ఉద్యోగాలు, రెషన్ కార్డులు, ఉచిత బస్సు లాంటి పథకాలు కాంగ్రెస్ హయం లోనే అమలవుతున్నాయని ఆయన పేర్కొన్నారు. నవీన్ యాదవ్ ని 50 వేల మెజారిటీతో గెలుపొందుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి పార్టీ పఠాన్ చెరువు ఇన్చార్జ్ హనుమంతు రెడ్డి, శ్రీనివాస్, మురళీ, సత్యనారాయణ, ఎక్స్ సర్పంచ్ తులసిదాస్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చూడండి

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించేలా చూడండి

## జిల్లా కలెక్టర్ కు ఆదేశం

## సమాచారాన్ని సంబంధింత జిల్లా ఇంచార్జ్ మంత్రికి తెలపాలని సూచనల

**అక్షరకలం నల్గొండ**




మొంథా తుఫాను పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రాణ, పశు, ఆస్తి నష్టం వంటివి జరగకుండా చూడాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన హైదరాబాద్ నుండి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్రంలోని మంత్రులు, జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, జిల్లా అధికారులతో తుఫాను ప్రభావం పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. 16 జిల్లాలపై తుఫాను ప్రభావం ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరించింది, దీనిపై ముందస్తు చర్యలు తీసుకున్నా ఇది వరి కోతల కాలం అయినందున అనుకోని ఉపద్రవం రైతులకు ఆవేదన మిగులుస్తోంది, అధికారులు అప్రమత్తంగా ఉండాలి. అందరి సెలవులు రద్దు చేసి క్షేత్రస్థాయిలో పర్యటించేలా చూడాలని కలెక్టర్లకు ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. ఈదురు గాలులతో విద్యుత్ అంతరాయం కలగుండా విద్యుత్ శాఖ అప్రమత్తంగా ఉండాలి . రోడ్లపై బ్రిడ్జిలు, లో లెవల్ కాజ్ వే ల వద్ద, దెబ్బతిన్న రోడ్ల వద్ద ట్రాఫిక్ ను డైవర్ట్ చేయాలి. ప్రజలు అవసరమైతే తప్ప రోడ్లపైకి రాకుండా అవగాహన కల్పించాలి. అవసరమైనచోట అత్యవసర వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలి. 24 గంటలు ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షించాలి. అధికారులతో సమన్వయం చేసుకుని ఉమ్మడి జిల్లాల మంత్రులు కలెక్టర్లను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలి. జిల్లా కలెక్టర్లు ఎప్పటి కప్పుడు సమాచారాన్ని సంబంధింత జిల్లా ఇంచార్జ్ మంత్రికి తెలపాలి. వాగులు పొంగిపొర్లుతున్న నేపథ్యంలో స్థానిక ప్రజలను అప్రమత్తం చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలి. ప్రాజెక్టుల ఇన్ ఫ్లో, అవుట్ ఫ్లో ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి. ముందు జాగ్రత్త చర్యగా అన్ని ప్రాజెక్టుల ఇంజనీరింగ్ అధికారులు ప్రాజెక్టుల వద్ద అందుబాటులో ఉంటూ ప్రాజెక్టుల్లో కొద్ది మొత్తంలో ఖాళీగా ఉంచుకోవాలి. పరివాహక ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలి. ప్రాణనష్టం, పశు నష్టం, పంట నష్టం జరగకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలి. ఏ ఒక్కరి ప్రాణాలకు నష్టం జరగడానికి వీల్లేదు. తుఫాను ప్రభావిత జిల్లా ఇంచార్జ్ మంత్రులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలి. క్షేత్ర స్థాయిలో పర్యటించి ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలి. వారిని ఆదుకునే ప్రయత్నం చేయాలి. ప్రజలను ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ఇన్చార్జిలను నియమించాలి. ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవాలి. వర్షాల దృష్ట్యా పంచాయతీరాజ్, మున్సిపల్, వైద్య ఆరోగ్య శాఖలు అప్రమత్తంగా ఉండాలి. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తంకుమార్ రెడ్డి, రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రెవెన్యూ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, తదితరులు మాట్లాడారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా తడిసిన

# ధాన్యం ఉంటే వెంటనే నివేదిక ఇవ్వాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ .

**సూర్యాపేట అక్షర కలం**



గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కలెక్టర్ వి సి ఛాంబర్ లో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో ఆయన మాట్లాడుతూ మొంథా తుఫాన్ వల్ల జిల్లాలో అధిక వర్షాలు కురుస్తాయని అధికారులను, రైతులను అప్రమత్తం చేయడం వల్ల కొనుగోలు కేంద్రాల్లో ధాన్యపు రాశులపై టార్పాలిన్ పట్టాలు కప్పటం వల్ల ఎక్కువగా ధాన్యం తడవలేదని అడుగు భాగాన గాని, చివరి అంచుల్లో గాని తడిస్తే వెంటనే మిల్లులకి తరలించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలను మండల ప్రత్యేక అధికారులు, తహసిల్దారులు నిరంతరం పర్యవేక్షించాలని, ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రానికి ఒక ప్రత్యేక అధికారిని ఇంచార్జిగా నియమించాలని అవసరం ఉన్న చోట ధాన్యాన్ని దగ్గరలోని ఫంక్షన్ హాల్ లో నిలువ చేసుకోవాలని,ప్రతి రోజు సాయంత్రం కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యంపై నివేదిక తప్పని సరిగా సమర్పించాలని ఆదేశించారు. తడిసిన ధాన్యం పై అలాగే ఎక్కడైనా ధాన్యం కొట్టుకుపోయిన వెంటనే తమకు తెలియజేయాలని ఆదేశించారు. కలెక్టరేట్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో 24 గంటల పాటు 6281492368 నెంబర్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయనైనదని ఎవరికైనా ధాన్యం కొనుగోలు, వర్షం వల్ల ఏదైనా సమస్య ఉంటే వెంటనే ఫిర్యాదు చేస్తే తక్షణమే పరిష్కరించడం జరుగుతుందని స్పష్టం చేశారు వ్యవసాయ అధికారులు,వ్యవసాయ విస్తరణ అధికారులు మీ ప్రాంతంలోని పంట నష్టం అంచనాలను క్షేత్రస్థాయిలో పర్యటించి రూపొందించాలని,వరి పంట కోతకు రాని పొలాలను పచ్చిగా ఉన్నప్పుడు కోయకుండా రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. రెవిన్యూ అధికారులు, సివిల్ సప్లై అధికారులు మీ పరిధిలో ఉన్న బ్రాయిలర్ మిల్లులను సందర్శించి తడిచిన ధాన్యాన్ని బ్రాయిలర్ మిల్లులకు తరలించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు క్షేత్రస్థాయిలో పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి అధికారులు పర్యటించి ఎక్కడైనా రోడ్లు, బ్రిడ్జిలు, కల్వర్టులు డ్యామేజ్ అయితే రవాణా సౌకర్యానికి భంగం కలగకుండా వెంటనే పునరుద్ధరణ పనులు చేపట్టాలని ఆదేశించారు. ఎలక్ట్రిసిటీ,త్రాగునీరు సరఫరాలకు ఎలాంటి ఆటంకం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఎక్కువ వర్షపాతం నమోదైనా చోట సీజనల్ వ్యాధులు, నీటి సంబంధిత వ్యాధులు వ్యాపించే అవకాశం వుంది కాబట్టి అక్కడ పంచాయతీ అధికారులు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, వచ్చే 21 రోజులు పాటు వైద్య ఆరోగ్య శాఖ వారు పంచాయతీరాజ్ శాఖ వారిని సమన్వయం చేసుకుంటూ ప్రత్యేక హెల్త్ క్యాంపులు నిర్వహించాలని సూచించారు. జిల్లాలో 80 శాతం చెరువులు పూర్తిగా నిండి ఉన్నాయని,మిగిలినవి 75 % వరకు నిండి ఉన్నాయి కాబట్టి ఎక్కడైనా చెరువు కట్టలు బలహీనంగా ఉంటే తక్షణమే మరమ్మత్తులు చేపట్టాలని, చెరువు కింద ప్రాంత ప్రజలను కూడా అప్రమత్తం చేయాలని, మూసి, బికేరువాగు, పాలేరువాగు నిండుగా ప్రవహిస్తున్నందున పరివాహక ప్రాంతాల్లో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఇరిగేషన్,పోలీస్,రెవెన్యూ అధికారులను ఆదేశించారు. అధికారులను ముందుగానే అప్రమత్తం చేయటం ద్వారా ప్రాణ నష్టం, పశు నష్టంలు జరగకుండా చూసామని పంట నష్టం పై రెండు రోజుల్లో పూర్తి నివేదిక ఇవ్వాలని అగ్రికల్చర్ అధికారులను ఆదేశించారు. ఎస్పి కే నర్సింహ మాట్లాడుతూ మూసి పరివాహక ప్రాంతాల్లో ఎవరు ప్రాణాలకు ముప్పు కలవకుండా అన్ని శాఖలు సమన్వయం చేసుకుంటూ తగిన చర్యలు తీసుకోవాలని లోతటు ప్రాంతాల్లో, కాలువలు ,బ్రిడ్జిలు వద్ద పై నుండి నీరు ప్రహహిస్తే రాకపోకలను ఆపేసి మరమ్మత్తులు చేపించిన తర్వాత రవాణాకు అవకాశం కల్పించాలని సూచించారు అదనపు కలెక్టర్ కె సీతారామారావు మాట్లాడుతూ పంచాయతి సెక్రటరీ,గ్రామ పాలనాధికారి అలాగే సీసీలలో ఒక్కరిని ప్రతి కొనుగోలు కేంద్రానికి ఇన్చార్జిగా నియమించి వారిని ఆ కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించేలా చర్యలు చేపట్టే విధంగా చూడాలని తహసిల్దార్లను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జెడ్పి సీఈవో వి వి అప్పారావు, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, డిపిఓ యాదగిరి,ఆర్ అండ్ బి ఈఈ సీతారామయ్య, పంచాయతీ రాజ్ ఈఈ లు వెంకటయ్య, మాధవి, ఇరిగేషన్ ఎస్సీ శివ ధర్మ,డిఎస్ఓ మోహన్ బాబు,డిఎం రాము, డి సి ఓ పద్మ, రవాణా అధికారి జయప్రకాష్ రెడ్డి,అగ్నిమాపక అధికారి కృష్ణారెడ్డి , డి ఎం హెచ్ ఓ చంద్రశేఖర్, సిపిఓ కిషన్, మిషన్ భగీరథ ఈఈ అరుణాకర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ హనుమంత రెడ్డి హాజరయ్యారు.

# నేలకొరిగిన వరి పొలాలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ

**మందమర్రి/ చెన్నూర్ అక్టోబర్ 30 అక్షర కలం ప్రతినిధి:-**

మందమర్రి మండల పరిధిలోని సారంగపల్లి రెవెన్యూ గ్రామ శివారులో గత నాలుగు ఐదు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు నేలకొరిగిన వరి, పత్తి చేలను జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, మండల వ్యవసాయ అధికారి జి. కిరణ్మయి, వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం తిరుపతి లతో కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ మాట్లాడుతూ.. రైతులు నేలకొరిగిన పరిపొలాల నుండి నీటిని పూర్తిగా తొలగించాలని, వరి కొయ్యలను నిటారుగా పైకి లేపి కుచ్చులుగా కట్టుకోవాలని తద్వారా గాలి బాగా ఆడి కోత దశలో ఉన్న వరి పైరుకు ఎటువంటి బ్యాక్టీరియా శిలీంద్రపు జాతి తెగుళ్లు ఆశించకుండా ధాన్యము నాణ్యతను కాపాడుకోవచ్చునని సూచించారు. అదేవిధంగా పంట నష్టము పరిస్థితిని ప్రభుత్వానికి నివేదించి రెండు మూడు రోజులలో పూర్తిస్థాయి సర్వేను మండల వ్యవసాయ అధికారి, విస్తరణ అధికారుల ద్వారా చేపడతామని రైతులు అధైర్యపడవద్దని తెలిపారు. తదనంతరము పత్తి అమ్ముకోవడంలో ప్రతి రైతు మొబైల్ ప్లే స్టోర్ నుండి కపాస్ కిసాన్ అనే ఆప్ ను డౌన్లోడ్ చేసుకుని స్లాట్ బుకింగ్ విధానం ద్వారా సిసిఐ కేంద్రాలకు వెళ్లాలని, కేవలం స్లాట్ బుకింగ్ పొందిన రైతుల వాహనాలను మాత్రమే సిసిఐ లో అనుమతించడం జరుగుతుందని తెలిపారు. స్లాట్ బుకింగ్ సమయంలో ఓటీపీలు రావడంలో ఇబ్బందులు ఉన్నట్లయితే రైతులు వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద మొబైల్ నెంబర్ల మార్పు ప్రక్రియ చేసుకొని ఓటీపీలు పొంది స్లాట్ బుకింగ్ చేసుకుని పత్తిని సిసిఐ కేంద్రాల వద్దకు తీసుకెళ్లాలని రైతులను కోరారు. వరి కోతలు చేపట్టు సమయంలో పూర్తిగా ఆరిన తర్వాత మాత్రమే కోతలు చేయాలని, కోయు సమయంలో దాన్యములో 14 నుంచి 17% తేమశాతం ఉండేలా చూసుకోవాలని, హార్వెస్టర్ పంక ఆర్పిఎం 18 నుంచి 20 మధ్య ఉంచాలని, బ్లోయర్ను ఆన్ చేసి ఉంచాలని, ఇట్టి విషయంలో హార్వెస్టర్ యజమానులు రైతులతో సహకరించాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. రైతులు పెద్దపెల్లి వెంకటేశం, నసీరుద్దీన్, శ్రీనివాస్, మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# డిజిల్ దొంగతనం చేసిన వ్యక్తులు పట్టుకున్న పోలీసులు...



**మెదక్, అక్టోబర్ 30 (అక్షర కలం)**

డీజిల్ దొంగతనం చేస్తున్న దొంగలను శంకరంపేట్ పోలీసులు చాకచక్యంగా చేదించారు.? యువకులు చదువుమని చెడు అలవాట్లకు బానిసాయి దొంగతనం అలవాటు పడిన నేరస్తలను జైలుకు పంపడం అయినది.? తేదీ 29 10 2025 రోజు మధ్యాహ్నం అందాజా 12 గంటల సమయంలో శంకరంపేట్ ఎస్సై మరియు సిబ్బంది వాహన తనిఖీలు చేస్తుండగా చీలపల్లి బ్రిడ్జి వద్ద ఒక బలెనో కార్ నెంబరు %ూ08ఖీఖీ% 3047 గల కారును ఆపి తనిఖీ చేయగా అందులో 30 లీటర్ల ఖాళీ డబ్బాలు 6 ఉన్నాయి కార్లో ముగ్గురు వ్యక్తులు ఉన్నారు వారి పేర్లు సబవత్ రాహుల్ వనపర్తి జిల్లా, రెండో వ్యక్తి పేరు కురుమ గణేష్ కామారెడ్డి జిల్లా, లింగంపేట్ మూడో వ్యక్తి తోకల నాగరాజు మహబూబ్నగర్ జిల్లా అడ్డకల్ మండల్ అని తెలిపినారు. కారులో డబ్బాల గురించి విచారించగా వాళ్లు పొంతనలేని సమాధానాలు చెప్పడంతో వారిని కారుతో సహా పీస్ కు తీసుకొచ్చి విచారించగా వారు తెలిపినది ఏమనగా వారందరూ హైదరాబాదులో కూకట్పల్లి ఏరియాలో నివాసం ఉంటున్నారని తెలిపి ఆటో డ్రైవింగ్ చేస్తూ మరియు కూలి పనులు చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారని తెలిపి వాటి వల్ల వచ్చే డబ్బులు వారికి జల్సాలకు సరిపోవడం లేదని ఈజీగా డబ్బు సంపాదించడం కొరకు ఏదైనా దొంగతనం చేద్దామని ముగ్గురు కలిసి నిర్ణయించుకొని వారికి తెలిసిన బోరబండ కు చెందిన అన్వర్ అనే వ్యక్తి పరిచయంతో డీజిల్ దొంగతనం చేయడం ప్రారంభించినారు వీరు రోడ్డు పక్కన పార్క్ చేసిన లారీలలో డీజిల్ దొంగ దొంగలించి అన్వర్ అనే వ్యక్తికి బోరబండలో అమ్మి ఆ డబ్బులతో జల్సాలు చేయడం ప్రారంభించారు అదేవిధంగా తేదీ 22 10 2025 రోజు నిజాంపేటలో? %ూ 08ఖీఖీ% 3047 నెంబరు గల బలేనో కారు అద్దెకు తీసుకొని ఔటర్ రింగ్ రోడ్ ఏరియాలో మరియు జోగిపేటలో డీజిల్ లారీల నుండి దొంగిలించి అన్వర్ కు అమ్మడం జరిగింది. తర్వాత 25 తేదీ రోజు నడిరాత్రి అదే కారు తీసుకొని శంకరంపేట వచ్చి శంకరంపేట చర్చి కాంపౌండ్ లోని జుగాల్పూర్ నారా గౌడ్ యొక్క టిప్పర్ల నుండి 6 డబ్బాలలో 150 లీటర్ల డీజిల్ మరియు వారి యొక్క గోదాం తాళం పగలగొట్టి లోపల ఉన్న ఒక పాత బ్యాటరీ మరియు లారీ జాక్ దొంగిలించి డీజిల్ను బోరబండలోని అన్వర్ కు అమ్మినాము అని బ్యాటరీ జాక్ తమ వద్ద ఉన్నాయని తెలిపినారు ఈ ముగ్గురు డీజిల్ దొంగలను ? అరెస్ట్ చేసి మ్యాజిస్ట్రేట్ ముందు హాజరుపరిచి రిమాండ్ కు తరలించడం జరుగుతుంది. నాలుగో నిందితుడు అన్వర్ పరారీలో ఉన్నాడు.

# ధన్వాడలో గ్రామపంచాయతీ వర్కర్ మృతి...

## నివాళులర్పించిన గ్రామ పంచాయతీ సిబ్బంది...

**అక్షర కలం/నారాయణపేట జిల్లా ప్రతినిధి - అక్టోబర్ - 30**



మండల కేంద్రమైన ధన్వాడలో గ్రామపంచాయతీ వర్కర్ వాటర్ మెన్ అయిన నర్సింలు అనారోగ్యంతో మృతి చెందారు గత కొన్ని రోజుల నుంచి నర్సింలు అనారోగ్యంతో బాధపడుతూ ఉన్నాడు.. వాటర్ మెన్ గా సేవలందించిన నర్సింలు అకాల మరణం పై పలువురు సంతాపం వ్యక్తం చేశారు.పార్థిహ దేహాన్ని సందర్శించి పూలమాలలతో నివాళులర్పించారు. ఎమ్మెల్యే పిఏ మాధవరెడ్డి గ్రామ మాజీ సర్పంచ్ అమరేందర్ రెడ్డి మరియు గ్రామ కార్యదర్శి శ్రీనివాసరావు బిల్ కలెక్టర్ బాలకృష్ణ కారోబార్ భానుతోపాటు గ్రామపంచాయతీ సిబ్బంది అఖిలపక్ష నాయకులు పలువురు సంతాపం వ్యక్తం చేస్తూ పార్థిహ దేహాన్ని సందర్శించి పూలమాలతో నివాళులర్పించారు.

# నారాయణపేట్ జిల్లాలో విద్యాసంస్థల బంద్ విజయవంతం

## పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలి

## పేద విద్యార్థుల జీవితాలతో చల్లగాటమాడుతున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పవన్ కుమార్

**అక్షర కలం/నారాయణపేట జిల్లా ప్రతినిధి, అక్టోబర్ ,- 30.**

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని నారాయణపేట్ జిల్లాలో విద్యాసంస్థల బంద్ విజయవంతం గా జరిగిందని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ మెంబర్ నరహరి అన్నారు పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యార్థులకు దొంగ హామీలు ఇచ్చి గద్దినెక్కారు అన్నారు కదా ఆరు సంవత్సరాల నుండి తెలంగాణ రాష్ట్రంలో 8150 కోట్ల దాకా స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ పెండింగ్లో ఉందని అన్నారు ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలో చదివి విద్యార్థులకు సర్టిఫికెట్స్ తీసుకుందాము అంటే ప్రభుత్వం నుండి డబ్బులు రాలేదని విద్యా సంస్థల యాజమాన్యాలు సర్టిఫికెట్స్ ఇవ్వడం లేదన్నారు గత నెల రోజుల క్రితం తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రైవేట్ డిగ్రీ కళాశాలలు పీజీ కళాశాలలో ఇంజనీరింగ్ కళాశాలలో రాష్ట్రంలో బందుకు పిలుపునిస్తే రాష్ట్ర ప్రభుత్వం వార్త చర్చలు జరిపి 1200 కోట్ల రూపాయలను రెండు దఫాలుగా విడుదల చేస్తామని చెప్పి ఒక్క రూపాయి కూడా విడుదల చేయకుండా మోసం చేసింది అన్నారు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పేద విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందన్నారు రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న విద్యారంగా సమస్యలపై అలాగే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ,రాష్ట్ర కమిటీ మెంబర్ నరహరి. జిల్లా నరేష్ విష్ణు కనకప్ప మహేష్ తదితరులు పాల్గొన్నారు.




# సమస్యలుంటే.. సమాచారం అందించండి

## మొంథా తుఫాను దృష్ట్యా 27 నుండే కంట్రోల్ రూమ్ ఏర్పాటు

## అధికారులు విధులకు గైర్హాజరు కావద్దు

## నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

## కల్వర్టులు, కాజ్ వే లు వద్ద బారికేడ్లు ఏర్పాటు చేయాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**అక్షరకలం నల్గొండ**



మొంథా తుఫాను దృష్ట్యా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 24 గంటలు పని చేసేలా ఈనెల 27 నుండి కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, జిల్లా అధికారులతో మొంథా తుఫాను ప్రభావం సహాయక చర్యలు, తదితర పై అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లా, డివిజన్, మండల, గ్రామస్థాయి అధికారులు, సిబ్బంది తుఫాను పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ప్రజలకు అందుబాటులో ఉండాలని, అనుమతి లేకుండా ఎవరు సెలవుపై వెళ్లకూడదని, విధులకు గైర్హాజరు కావద్దని, వారి కార్య స్థానాలలోనే ఉండాలని చెప్పారు. వర్షాలు, సంబంధిత సమాచారానికై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ కంట్రోల్ రూమ్ 24 గంటలు పని చేస్తున్నదని, వర్షాలకు సంబంధించి కంట్రోల్ రూమ్ లోని ఫోన్ నెంబర్ 1800 425 1442 నంబర్ కు సమాచారం అందించాలని తెలిపారు. జిల్లా అధికారులతో పాటు, డివిజన్, మండల క్షేత్రస్థాయిలో అందరు అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండాలి. ఎవరికి ఎలాంటి సెలవులు ఇవ్వడం జరగదు, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఆదేశించారు. కంట్రోల్ రూమ్ లో ముఖ్యమైన శాఖల అధికారులు వారి సిబ్బందిని ఏర్పాటు చేయాలి. లోతట్టు ప్రాంతాలు, లో లెవెల్ కాజ్ వే లు, బ్రిడ్జిలు చెరువులు, వాగులు, వంకలు, కల్వర్టులు, నీటి వనరుల వద్ద సిబ్బందిని ఉంచాలి. కల్వర్టులు కాజ్ వే లు పొంగి ప్రవహిస్తున్న చోట ప్రజలు వాటిని దాటి వెళ్లేందుకు అంగీకరించకుండా బారికేడ్లు ఏర్పాటు చేయాలి. ఇతర మార్గాల గుండా వెళ్లేలా డైవర్ట్ చేయాలి. చెరువులు, కుంటలు తెగిపోకుండా, పొలాలు నీట మునిగిపోకుండా ఇంజనీరింగ్ అధికారులు, వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకోవాలి, అత్యవసర పరిస్థితుల్లో స్పందించే విధంగా అవసరమైదా వాహనాలను సిద్ధంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పోలీస్, ఇరిగేషన్, రెవెన్యూ, ఆర్ అండ్ బి, మెడికల్ అండ్ హెల్త్ విద్యుత్తు తదితర శాఖలు ఒకరికొకరుతో సమన్వయంతో పనిచేయాలి. వర్షాలు, నష్టాలకు సంబంధించి తక్షణమే స్పందించే విధంగా బృందాలు ఏర్పాటు చేసుకోవాలి. డివిజన్, మండల స్థాయి అధికారులు తుఫాను నష్టం వివరాలను ఎప్పటికప్పుడు కంట్రోల్ రూమ్ కు తెలియజేయాలి. ఏదైనా పెద్ద సంఘటన సంభవించినప్పుడు తక్షణమే ఫోన్ ద్వారా తెలియజేస్తూ, రాతపూర్వకంగా నివేదికలను పంపించాలి. అనుమతి లేకుండా ఎవరు సెలవుపై వెళ్లవద్దని, విధులకు గైర్హాజరు కావద్దని ఆమె ఆదేశించారు. జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవార్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా అధికారులు ఉన్నారు.

# పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి

## - జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్.

**అక్షర కలం/నారాయణపేట జిల్లా ప్రతినిధి - అక్టోబర్ 30.**





పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. గురువారం మద్దూరు లోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని, జడ్పీ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ప్రభుత్వ ఆసుపత్రిలోని సేవల గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్య సిబ్బంది హాజరు స్టాక్ రిజిస్టర్ మందుల స్టాకు తదితర అంశాల గురించి వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వైద్య సేవలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఓపి ఎన్ని వస్తున్నాయని అడిగారు. ఆస్పత్రిలోని వివిధ విభాగాలను కలెక్టర్ పరిశీలించి పరిశుభ్రత పై మాట్లాడుతూ ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలన్నారు. వైద్యులు వైద్య సిబ్బంది సకాలంలో హాజరై రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. 30 ఏళు పైబడిన వారందరికీ స్క్రీనింగ్ చేయాలని సూచించారు. ఓపీ రిజిస్టర్ ప్రకారం 95 మంది రోగులకు 75 మందికి మాత్రమే మందులను ఇచ్చారని కలెక్టర్ ప్రశ్నించగా 75 మందికి మాత్రమే మందులు అవసరమని, మిగతా వారు కేవలం వైద్య పరీక్షలు మాత్రమే చేసుకున్నారని ఫార్మాసిస్టు తెలిపారు. అనంతరం కలెక్టర్ జడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా బోధనా అంశాల గురించి విద్యార్థులతో మాట్లాడుతూ క్రమశిక్షణతో చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. విద్యార్థుల సమ్మేటివ్ అసిస్మెంట్ పరీక్షలను జరగుతున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులను పరీక్షలు ఏ విధంగా రాస్తున్నారు అని అడిగారు.విద్యార్థులకు అందించే భోజనం సదుపాయల పై ఆరా తీశారు. విద్యార్థులకు ఫుడ్ సేఫ్టీ ముఖ్యమని విద్యార్థులకు భోజనం అందించక ముందు కమిటీ ద్వారా టేస్ట్ చేయాలన్నారు. మెస్ కమిటీ ఫాం చేశారా? మెస్ కమిటీలో ఎంత మంది విద్యార్థులు ఉపాధ్యాయులు ఉన్నారని ప్రతి ఒక్కసారి రిజిస్టరును కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం మెనూ ప్రకారం అందించాలన్నారు. %ూఖూ% (లార్నింగ్ ఇంప్రుమెంట్ ప్రోగ్రాం ) పై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. వెనుక బడిన %జ, ఐ% గ్రూప్ విద్యార్థులకు స్పెషల్ క్లాసులు తీసుకోవాలన్నారు. %ఖీ=ూ% ద్వారా విద్యార్థుల అటెండెన్స్ కు , జనరల్ రిజిస్టర్ కు తేడా ఉండడంపై ఆమె అసహనం వ్యక్తం చేశారు. %ూ+=% రిజిస్టర్, అకాడమిక్ గైడ్లెన్స్ రిజిస్టర్ లో విధిగా అన్ని వివరాలు ఉండాలన్నారు. విద్యార్థులు క్రమం తప్పకుండ పాఠశాలకు వచ్చేటట్లు చూడాలన్నారు. 800 వందల పైచిలుకు విద్యార్థులు ఉన్న పాఠశాలలో ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. %చీవీమీ% కు ఎంతమంది సిద్ధం అవుతున్నారనీ, లైబ్రరీ లో ఎన్నిరకాల పుస్తకాలు ఉన్నాయని పార్ట్ 1 బుక్స్ వచ్చాయా ? పార్ట్ 2 బుక్స్ అందాయా అని కలెక్టర్ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అలాగే ల్యాబ్ లో పరికరాల పై ఆరా తీశారు. విద్యార్థులతో మాట్లాడి ఉపాధ్యాయులు ఎలా బోధిస్తున్నారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. స్పోర్ట్స్ లో ఏయే ఆట వస్తువులు ఉన్నాయని అడగగా వాలి బాల్, ఫుడ్ బాల్ మరియు బ్యాట్, చెస్, ఆటవస్తువులు ఉన్నాయని రోజూ ఆడుతామని కలెక్టర్ కు తెలిపారు. ప్రధానోపాధ్యాయులు పాఠశాలకు మరుగుదొడ్లు అవసరమని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా సానుకూలంగా స్పందించిన ఆమె శాంక్షన్ చేయిస్తా అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డా.ఏం గోవిందా రాజు,జిల్లా విద్యాశాఖ సెక్టోరల్ అధికారి శ్రీనివాస్, సి ఎం ఓ రాజేందర్ కుమార్, మధ్యాహ్న భోజన పథకం ఇంచార్జ్ యాదయ్య మండల విద్యాశాఖ అధికారి బాల కిష్టప్ప,పాఠశాల ప్రధానోపాధ్యాయులు సవిత పాల్గొన్నారు.

# - జోహార్ పోలీస్ అమరవీరులకు జోహార్ జోహార్

## - పోలీస్ అమరవీరుల స్ఫూర్తితో సైకిల్ ర్యాలీ.

## - ఆరోగ్యానికి, సేవకు చిహ్నంగా ముందడుగు.

## - జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్

**అక్షర కలం/నారాయణపేట జిల్లా ప్రతినిధి - అక్టోబర్, 30.**




పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగానారాయణపేట జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీనీ ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపిఎస్ పచ్చజెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.జిల్లా పోలీస్ పరేడ్ మైదానం నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ సావర్కర్ చౌరస్తా, సత్యనారాయణ చౌరస్తా, అంబేద్కర్ చౌరస్తా మీదుగా సాగి, చివరగా ఎస్పీ కార్యాలయం వద్ద ముగిసింది. ఈ సందర్భంగా ఎస్పీ , యువత, విద్యార్థులు, చిన్నారులు, పోలీసులు, ప్రజలతో కలిసి సైక్లింగ్ చేస్తూ, జోహార్ పోలీస్ అమరవీరులకు జోహార్ జోహార్అంటూ నినాదాలు ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి రోజు సైక్లింగ్ చేయడం వల్ల శరీర దృఢత్వం పెరగడమే కాకుండా మనసుకు ఉత్తేజం లభిస్తుంది అని ఆరోగ్యంగా ఉంటే విధుల్లో మరింత సమర్థతతో రాణించవచ్చు అని తెలిపారు. పోలీస్ అమరవీరులను స్మరించుకుంటూ, ఆరోగ్యాన్ని కాపాడుకునే దిశగా ఈ సైకిల్ ర్యాలీ ప్రతి ఒక్కరికీ స్ఫూర్తినివ్వాలి అని ఎస్పీ పేర్కొన్నారు.అమరవీరుల సేవలను స్మరించుకుంటూ నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలకు, విద్యార్థులకు, పోలీస్ సిబ్బందికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.ఈ ర్యాలీలో అదనపు ఎస్పీ మహమ్మద్ రియాజ్ హుల్ హక్, డీఎస్పీలు నల్లపు లింగయ్య, మహేష్, సీఐ శివశంకర్, ఆర్ఐ నరసింహ, ఎస్సైలు వెంకటేశ్వర్లు, నరేష్, శివశంకర్, శ్వేత, శిరీష, కృష్ణ చైతన్య, పీఈటి రమణ, యోగ సభ్యులు, విద్యార్థులు, మరియు ఇతర పోలీస్ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955